సాక్షి
శుక్రవారం 5-1-2018
24|7 హైదరాబాద్



మన దేశంలో దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలంటే కరెన్సీ నోట్ల విలువను గుర్తించేందుకు వాటిపై ముద్రించిన బ్రెయిలీ అంకెలు మాత్రమే తెలుసు. ఇటీవల నగర మెట్రో రైల్వే స్టేషన్లలో వారి కోసం స్పెషల్ పాత్‌వేలను ఏర్పాటు చేశారు. వీటన్నింటికీ మించి.. ప్రత్యేక సదుపాయాల గల పార్కు ఉండాలనే వారి కల ఇప్పటికి సాకారమైంది. దివ్యాంగుల కోసం మలక్‌పేట పరిధిలోని నల్లగొండ చౌరస్తాలో రూ.3 కోట్లతో జాతీయ పార్కును నిర్మించారు. దీనిని శుక్రవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. - చాదర్‌ఘాట్

ఈ పార్కు ఎంతో ప్రత్యేకం

నగరంలో దివ్యాంగుల జాతీయ పార్కు ● నేడు ప్రారంభించనున్న కేటీఆర్

వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో▸

పెగ్గుబాబులు పరార్

డ్రంకెన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కి 'అజ్ఞాతం'లోకి..

- గత నవంబర్ వరకు డ్రైవ్స్‌లో చిక్కింది 17 వేల మంది
- కౌన్సెలింగ్‌కు హాజరు కానివారు 2,500 మంది
- కుటుంబంతో రావాల్సి ఉండడం, కోర్టు భయమే కారణం
- ట్రాఫిక్ పోలీసుల వద్ద పేరుకుపోతున్న వాహనాలు



- వివరాలు 13లో▸

నాలుగు పెగ్గుల మద్యం గొంతులో పడేసరికి మందుబాబులకు ఎక్కడలేని హుషారు వచ్చేస్తుంది. నిషా దిగేవరకు గెంతులేసి.. మత్తులోనే బండి తీసి ఈల వేసుకుంటూ నగర రోడ్లపై దూసుకుపోతున్నవారు ట్రాఫిక్ పోలీసులకు చిక్కి, వాహనం వదిలేసి మొహం చాటేస్తున్నారు. నిషాచరులకు పోలీసులు కఠినంగా 'క్లాస్' తీసుకుంటుండడంతో అడ్రస్ లేకుండాపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంటికీ సుపరిచితుడైన బుల్లితెర యాంకర్ ప్రదీప్ ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం అధికారులకు 'వాంటెడ్'గా మారాడు. డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం తాగి వాహనం నడుపుతూ జూబ్లీహిల్స్‌లో ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. అతడి బీఎండబ్ల్యూ కారు పోలీసుల అధీనంలోనే ఉండగా.. అతడు మాత్రం కౌన్సెలింగ్‌కు హాజరు కావట్లేదు. ప్రదీప్ ఒక్కడే కాదు.. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కి.. తర్వాత 'అజ్ఞాతం'లోకి వెళ్లిపోయిన వాహనచోదకుల సంఖ్య 2,500 వరకు ఉంది. - సాక్షి, సిటీబ్యూరో

సేకరణమే!

18 ఫ్లైఓవర్ల నిర్మాణం.. రెండేళ్ల లక్ష్యం

- నిధుల కొరత లేకున్నా ఆస్తుల సేకరణపై మథనం
- సేకరించాల్సిన మొత్తం ఆస్తులు 2,554
- ఇచ్చేందుకు అంగీకరించిన భవనాలు 1,161
- మార్చి నాటికి నిర్దేశించిన ఆస్తుల లక్ష్యం 752
- భవనాలు, భూములు ఇచ్చేవారికి 400 శాతం లాభం!
- అదనంగా రెండు అంతస్తులు నిర్మించేందుకు అవకాశం
- ప్రాజెక్టుల పూర్తికి జీహెచ్‌ఎంసీ కసరత్తు

నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించాలంటే అందుకు అనుగుణంగా రహదారులు, ఫ్లై ఓవర్లు ఉండాలి. ఇందు కోసం వ్యూహాత్మక రహదారుల పథకం (ఎస్సార్డీపీ)లో భాగంగా వచ్చే రెండేళ్లలో నగరంలో 18 ఫ్లైఓవర్లను అందుబాటులోకి తేనున్నారు. ఇంత తక్కువ వ్యవధిలో భారీ ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు గ్రేటర్ యంత్రాంగం పెద్ద కసరత్తే చేస్తోంది. ఏ పనులు ఎలా చేయాలో సమగ్ర ప్రాజెక్టు నివేదికలూ సిద్ధంగా ఉన్నాయి. అయితే కీలకమైన ఆస్తుల సేకరణ మాత్రం కత్తి మీద సాములా మారింది. రహదారులు, జంక్షన్ల విస్తరణ, ఫ్లైఓవర్లు, స్కైవేలకు ఏకంగా 2,554 ఆస్తుల్ని సేకరించాల్సి ఉందని లెక్క తేల్చారు. - సాక్షి, సిటీబ్యూరో

- వివరాలు 13లో▸



తాజ్‌కృష్ణాలో మిస్ ఆంధ్రా సృష్టి సోయగాలు

క్యాయిష్ జోష్..

- సెంటర్‌స్ప్రెడ్‌లో▸

బా..బ్బా..బ్బాబు బ్యాన్



యాచకులపై మరోసారి పోలీసు నజర్

నగరంలోని బహిరంగ ప్రదేశాల్లో భిక్షాటనపై నిషేధాన్ని పొడిగిస్తూ నగర పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ (జీఈఎస్) నేపథ్యంలో తొలిసారి నవంబర్ 8న భిక్షాటనపై నిషేధం విధించారు. అప్పట్లో నిర్దేశించిన రెండు నెలల గడువు ముగుస్తుండడంతో మరో రెండు నెలలు పొడిగించారు. వాహన చోదకులు, పాదచారులకు యాచకుల వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ నెల 7 నుంచి అమలులో ఉండే ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. - సాక్షి, సిటీబ్యూరో

- వివరాలు 8లో▸

అమృత స్పర్శ



పెద్దూరు వద్ద వికలాంగుడు రమేష్ సమస్యను అడిగి తెలుసుకుంటున్న వైఎస్.జగన్

ఊటుపల్లె వద్ద పాదయాత్రలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న వైఎస్.జగన్

చిత్తూరు జిల్లా ఊటుపల్లి వద్ద చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకున్న వైఎస్.జగన్

మూడు నెలల్లో

టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



ధర్నాలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య తదితరులు

ఖైరతాబాద్: టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ నిరుద్యోగ జాక్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 40వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 8792 పోస్టులకు ఎలా నోటిఫై చేస్తారన్నారు. మొత్తం పోస్టులను నోటిఫై చేయాలని డిమాండ్ చేశారు. హిందీ డిగ్రీలైన విద్వాన్, విశారద, ప్రవీణ, హెచ్‌పీటీ పూర్తిచేసి, టెట్ అర్హత పొందిన అభ్యర్థులకు టీఆర్‌టీలో అవకాశం కల్పించాన్నారు. టీచర్ పోస్టుల విషయంలో ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపుతోందన్నారు. 2014 జూన్‌లో ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అసెంబ్లీలో మాట్లాడుతూ టీచర్ పోస్టులు 25600 ఖాళీలు ఉన్నాయన్నారని, 2015 మంత్రివర్గ సమావేశంలో 15600 టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, 2016లో మరోసారి తగ్గించి 10900 టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పుడు ఇంకా తగ్గించి 8792 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం దారుణమని విమర్శించారు. ప్రతి యేటా పదవీ విరణమణ చేసే వారితో కలుపుకుంటే పోస్టులు పెరగాలే కానీ తగ్గటమేమిటని ప్రశ్నించారు. ఫిబ్రవరిలో పరీక్షలు నిర్వహించి, ఏప్రిల్‌లో ఫలితాలు ప్రకటించి, జూన్‌లో పోస్టింగ్ ఇవ్వడం సరికాదన్నారు. మొత్తం ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముట్టడి కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జాక్ చైర్మన్ నీల వెంకటేశ్, భూపేష్ సాగర్, నందగోపాల్, రామలింగం, పవన్ కుమార్, సాగర్‌తో పాటు నిరుద్యోగులు పాల్గొన్నారు.

పాతబస్తీకి మెట్రో వస్తేనే విశ్వనగరం సాధ్యం



రౌండ్ టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న అఖిల పక్షం నేతలు

పంజగుట్ట: కేసీఆర్ పాతబస్తీతో కూడిన తెలంగాణకు ముఖ్యమంత్రో కాదో చెప్పాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ డిమాండ్ చేశారు. సమైక్య రాష్ట్రం నుంచి తెలంగాణకు విముక్తి లభించింది కాని, ఎంఐఎం నుంచి పాతబస్తీకి విముక్తి లభించలేదని ఆయన అన్నారు. ఓల్డ్ సిటీ మెట్రో రైల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 'మెట్రో రైలు కోసం ఉద్యమిద్దాం, పాతనగరం అభివృద్ధికి బాటలు వేద్దాం' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శి ఈటీ నరసింహ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణ మాట్లాడుతూ తెలంగాణలో పాతబస్తీ మరో రాష్ట్రమైందని దానికి ఒవైసీ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి అంతా ఒవైసీ కుటుంబ సభ్యులే ఉన్నారన్నారు. ఎంఐఎం ప్రజాప్రతినిధులను పిలిచి రెఫరెండం పెడితే చాలామంది మెట్రో అవసరమేనని చెబుతారని, కేవలం ఒవైసీ కుటుంబం మాత్రమే వ్యతిరేకిస్తారన్నారు. పలు సర్వేలు నిర్వహించగా మెట్రోకు పాతబస్తీలోనే ఎక్కువ ఆదాయం వస్తుందని తేలిందని, కేవలం పది శాతం మాత్రమే భూముల వివాదం ఉందని, అది కూడా స్వచ్ఛందంగా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి. హన్మంతరావు మాట్లాడుతూ మెట్రో వస్తే రోడ్లు పెద్దవిగా మారుతాయని, అప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి చెంది ఎంఐఎం దుకాణం బంద్ అవుతుందని, అందుకు వారు ఒప్పుకోవటం లేదన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పాతబస్తీ అభివృద్ధి చెందాలని బీజేపీ కోరుకుంటుందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు ఆలె భాస్కర్, పాశం సురేందర్, టీఆర్ఎస్ నాయకులు రషీద్ షరీఫ్, కాంగ్రెస్ నేత వెంకటేశ్, సీపీఎం నాయకులు సోమయ్య, టీజేఏసీ నగర కన్వీనర్ సత్యం గౌడ్ పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



ఖైరతాబాద్: రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అందరూ కృషిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మింట్‌కాంపౌండ్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ పవర్‌మెన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మంత్రి ఆవిష్కరించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ అధ్యక్షుడు పద్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాల చారి, సీఎండీలు రఘుమారెడ్డి, గోపాల్‌రావు, సుధాకర్ రావు, 1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయిబాబు, అడ్వైజర్ జనార్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, సి.హెచ్ శంకర్ పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులు

సాక్షి, హైదరాబాద్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను రాజ్‌భవన్‌లో గురువారం టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, సభ్యులు విఠల్ తదితరులు మర్యాదపూర్వంగా కలిశారు. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌పీఎస్సీకి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. టీఎస్‌పీఎస్సీ ఇప్పటివరకు జారీ చేసిన నోటిఫికేషన్లు, భర్తీ చేసిన పోస్టులు, వివిధ దశల్లో ఉన్న పోస్టుల వివరాలను వెల్లడించారు.



మంత్రి లక్ష్మారెడ్డి పట్టభద్రుడే

1987లో వైద్య విద్యను పూర్తిచేశారు

ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ రావు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సంపత్ రావు

పంజగుట్ట: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి వైద్య విద్యను అభ్యసించిన పట్టభద్రుడని గుల్బర్గాలోని హైదరాబాద్ కర్ణాటక ఎడ్యుకేషనల్ సొసైటీ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ (హెచ్‌కేఈఎస్) ప్రిన్సిపాల్ సంపత్ రావు పేర్కొన్నారు. గురువారం ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, హోమియోపతి అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. లక్ష్మారెడ్డి గుల్బర్గాలోని హైదరాబాద్ కర్ణాటక ఎడ్యుకేషనల్ సొసైటీ హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో చదువుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి 'లక్ష్మారెడ్డి వైద్యుడే కాదు, మున్నాభాయ్' అంటూ విమర్శలకు దిగడం సరికాదని, ఆయన కేవలం లక్ష్మారెడ్డినే కాకుండా యావత్ హోమియో వైద్యాన్నే కించపరిచారన్నారు. తమ కళాశాలను 1980–81లో స్థాపించారని, అదే అకడమిక్ సంవత్సరంలో చర్లకోల లక్ష్మారెడ్డి చదువుకున్నారని గుర్తుచేశారు. లక్ష్మారెడ్డి అడ్మిషన్ నంబర్ 24గా రిజిస్టర్‌లో ఉందని, 1987లో వైద్య విద్యను పూర్తిచేసి 1988లో హోం సర్జన్ పూర్తిచేసి వైద్య పట్టా తీసుకున్నారన్నారు. లక్ష్మారెడ్డి కళాశాలలో మొదటి బ్యాచ్ విద్యార్థి అని పేర్కొన్నారు. తమ కళాశాలను అప్పటి కర్నాటక వైద్య ఆరోగ్యశాఖా మంత్రి, ప్రస్తుత కాంగ్రెస్ రాయగిర్ ఎమ్మెల్యే ఏబీ మాలకారెడ్డి ఏర్పాటు చేశారన్నారు. తమ కాలేజీలో చదువుకున్న వేలాదిమంది విద్యార్థులు దేశ విదేశాల్లో వైద్యసేవలందిస్తున్నారన్నారు. లక్ష్మారెడ్డిని అవమానించడమంటే తమ కళాశాలను అవమానించడమేనని పేర్కొన్నారు. ఈ విషయమై గత రెండు సంవత్సరాల క్రితమే తాము క్లారిటీ ఇచ్చామని, తిరిగి అవే ఆరోపణలు చేయడం సబబుకాదన్నారు. మరోమారు ఇలా జరిగితే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్, సెక్రటరీ వేణుగోపాల్, కిరణ్ పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC- హిమాయత్‌నగర్‌చే జప్తుచేయబడిన కార్ల ఇ-వేలం

2వ అంతస్తు, CCPL స్టెర్లింగ్ బిల్డింగ్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్–500029

మా రుణగ్రహీతలకు చెందిన దిగువ తెలియజేసిన కార్లు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ ఆ విధంగానే స్థితి"**లో ఇ-వేలం కొరకు ఇ-కొటేషన్ కోరబడుతోంది. ఈ కార్లు RACPC-3కు అనుసంధానం చేయబడిన వివిధ శాఖలద్వారా రుణ సహాయం చేయబడినవి మరియు ఇఎంఐల చెల్లింపులో రుణగ్రహీతలు విఫలమైనందున బ్యాంకు అట్టి కార్లను జప్తుచేసుకుంది మరియు అవి దిగువ తెలియజేసిన విధంగా **13.01.2018న ఆన్‌లైన్** ద్వారా **వేలం** వేయబడతాయి.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు అకౌంట్ నంబర్లు, బ్రాంచ్ పేర్లు	కార్ల వివరణ, రిజిస్టర్డ్ నం.లు, మోడల్/తిరిగిన కి.మీలు	రిజర్వు ధర మరియు బయానా	వేలం సమయం	కారు వివరాల కోసం సంప్రదించాల్సిన నం.లు
A	B	C	D	E	F
1	శ్రీమతి వహోర బేబి కుష్బు A/cNo. 62451516349 బ్రాంచ్: అశోక్‌నగర్ (11658)	మారుతీ S-CROSS ALPHA BS IV / TS 11 EF 2733 - 2015/ 56466KMs	రూ. 7.20 లక్షలు రూ. 72,000/-	మ. 11.30 గం. నుండి మ.12.00 గం.వరకు	9542474208, 9347067482
2	శ్రీ జెనిగె మల్లేష్ A/c. No. 62438038991 బ్రాంచ్: అశోక్‌నగర్ (11658)	మారుతీ ఎర్టిగా ZDI BS IV /TS 08 ES 3303-2015 / 41919 KMS	రూ. 6.9 లక్షలు రూ. 69,000/-	మ. 12.00 గం. నుండి మ.12.30 గం.వరకు	9030838334, 8328196318
3	శ్రీమతి గొల్ల వరలక్ష్మి A/c. No.62445579908 బ్రాంచ్: అశోక్‌నగర్ (11658)	మారుతీ స్విఫ్ట్ డిజైర్ VDI BS IV/ TS09 Z TR 5022-2015/ 17624 KMS	రూ. 5.55 లక్షలు రూ. 56,000/-	మ. 12.30 గం. నుండి మ.1.00 గం.వరకు	7673993111, 8019422111
4	Ms. రాచూర్ సరస్వతి A/c. No. 62462973198 బ్రాంచ్: చిక్కడపల్లి (20064)	బొలెరో ZXL MH 2WD 7S BS IV / TS 09 EM 5896 -2016/30911KMS	రూ. 5.30 లక్షలు రూ. 53,000/-	మ. 01.00 గం. నుండి మ.1.30 గం.వరకు	9542474208, 9347067482
5	శ్రీ మీతు భాస్కర్ రెడ్డి A/c. No.62276405820 బ్రాంచ్: నల్లకుంట (20083)	వెంటో 1.6 CR HIGH LAND BS IV/AP 29 BV 0023-2013/ 66281 KMS	రూ. 4.70 లక్షలు రూ. 47,000/-	మ. 01.30 గం. నుండి మ.02.00 గం.వరకు	9542474208, 9347067482
6	శ్రీ పిసికె ప్రవీణ్ కుమార్ A/c. No. 62445250374 బ్రాంచ్: అశోక్‌నగర్ (11658)	రెనాల్ట్ స్కాలా DCI RXZ BS IV/TS 08 EU 7277-2015/ 44508 KMS	రూ. 4.10 లక్షలు రూ. 41,000/-	మ. 02.00 గం. నుండి మ.2.30 గం.వరకు	7673993111, 8019422111
7	శ్రీమతి చంద్రకళ ఎర్ర గ్రేస్ A/c. No. 35822697360 బ్రాంచ్: ఓల్డ్ MLA క్వార్టర్స్	హుండాయ్ ఎక్సెంట్ VTVT SE BS IV/ TS 10 EH 9546-2016/ 6497 KMS	రూ. 4.00 లక్షలు రూ. 40,000/-	మ. 02.30 గం. నుండి మ.3.00 గం.వరకు	9542474208, 9347067482
8	శ్రీమతి పల్లె సుజాత A/c. No. 32250603696 బ్రాంచ్: ఆదిభట్ల (7538)	వెంటో 1.6 CR (MT) HIGH LINE BS IV/AP 29 BR 0036-2012/177689 KMS	రూ. 3.90 లక్షలు రూ. 39,000/-	మ. 03.00 గం. నుండి మ.3.30 గం.వరకు	9030838334, 8328196318
9	శ్రీమతి భూక్యా సునీత A/c. No. 62451137622 బ్రాంచ్: అశోక్‌నగర్ (11658)	హుండాయ్ గ్రాండ్ i10 SPORTZ 1.2 BS IV/TS 08 EV 5838-2015/17412 KMS	రూ. 3.40 లక్షలు రూ. 34,000/-	మ. 03.30 గం. నుండి సా.4.00 గం.వరకు	7673993111, 8019422111
10	శ్రీ వనం అశోక్ A/c. No. 62129791314 బ్రాంచ్: మలక్‌పేట్ (20061)	చెవర్‌లెట్ టవెరా P 10 A- BS-III/ AP 29 BH 9010-2010/ 406890 KMS	రూ. 1.90 లక్షలు రూ. 19,000/-	సా. 04.00 గం. నుండి సా.4.30 గం.వరకు	9030838334, 8328196318

ఇ-వేలం నియమ నిబంధనలు: 1) ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి"**న నిర్వహించబడుతుంది మరియు "ఆన్‌లైన్" ద్వారా జరుగుతుంది. వేలం బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ద్వారా నిర్వహించబడుతుంది. ఇ-మెయిల్ ID: bhaskar@auctiontiger.net, ఫోన్ నం.లు 079-40230825/826/827/816 నుండి 824, వెబ్ పోర్టల్ **https://sbi.auctiontiger.net** లో జరుగుతుంది. నియమ నిబంధనలు మరియు బిడ్ ఫారం వివరాల కోసం వెబ్‌సైట్ దర్శించండి. **2)** ఇందులో పైన కాలమ్ (C)లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన వివరాలు దిగువ సంతకందారుకు గల సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు తెలుపబడినవి, అయితే సదరు వివరాలలో ఏదేని తప్పు, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా వదలివేసిన దానికోసం అతను బాధ్యత వహించరు. సెక్యూర్డ్ ఆస్తి తాకట్టు రుణభారాలు మరియు చట్టబద్ధ అథారిటీ (ఏదైనా ఉంటే)కి చెల్లించదగు బకాయిలతో విక్రయించబడుతుందని కాగోరు బిడ్డరు(లు) /కొనుగోలుదారు(లు)కు తెలియజేయడమైనది మరియు టెండర్లు దాఖలు చేసే ముందు తమ సొంత ప్రయోజనం కోసం పై వాటికి సంబంధించి మరియు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి ఇతర సంబంధిత వివరాలతో అతను/వారు/అది తమకుతాము సంతృప్తి చెందవలెనని కూడా కోరబడుతున్నారు. **3)** కాలమ్ Dలో రిజర్వు ధరలో పేర్కొన్న బయానా మొత్తాన్ని దిగువ ఖాతా **35140979595, AGM, RACPC-3** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, IFSC కోడ్: SBIN0001880కు NEFT/RTGS ద్వారా **11.01.2018న సా. 4.00 గం.లోగా** చెల్లించాలి. కృతార్థుడైన బిడ్డరు పైన తెలిపిన ఖాతాకు అదే రోజున వేలం జరిగిన వెంటనే మిగిలిన మొత్తం చెల్లించాలి. లేనట్లయితే అప్పటికే చెల్లించిన బయానా మొత్తం జప్తు చేసుకోబడును మరియు చరాస్తి/లు తిరిగి వేలం నిర్వహించేందుకు బ్యాంకుకు స్వేచ్ఛ కలదు. **4)** బ్యాంకుచే నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది మరియు ఎట్టి కారణాలు తెలియజేయకుండా ఏదైనా/అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు హక్కు కలదు. **5)** పూర్తి బిడ్ మొత్తం చెల్లించిన తరువాత RTAలో సరికొత్త RC కోసం దరఖాస్తు చేయడం ద్వారా త్వరలో కృతార్థుడైన బిడ్డరుకు RC ఏర్పాటు చేయబడును అయితే అమ్మకం సర్టిఫికెట్ వెంటనే ఇవ్వబడును. **6)** కార్లు SBI జోనల్ ఆఫీస్ ప్రెమిసెస్, ఆర్‌పి రోడ్డు, సికింద్రాబాద్–500003 వద్ద **09.01.2018 నుండి 11.01.2018** వరకు ప్రదర్శించబడును. **7)** బిడ్ ఇంక్రిమెంట్ రూ. 5,00,000/- వరకు రిజర్వు ధర కొరకు రూ. 2,000/- మరియు రూ. 5,00,000/- మించిన రిజర్వు ధర కొరకు రూ. 5,000/-గా ఉంటుంది. **8)** ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో వేలం సమయం అరగంట ఉంటుంది. **9)** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా RACPC-3, 2వ అంతస్తు, CCPL స్టెర్లింగ్ బిల్డింగ్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్– 500029కి KYC డాక్యుమెంట్లు/ బయానా చెల్లింపు రుజువు మొదలైన వాటి దాఖలు తేది, సమయం **11.01.2018న సా. 4.00 గంటలలోగా.** 10) ఎట్టి కారణాలు తెలియజేయకుండా ఏదైనా లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకుకు హక్కు కలదు.

తేది: 04.01.2018 **సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్**

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ ఎర్విన్ నెహర్

రాయదుర్గం: వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని, అవి సామాన్యుడికి అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని నోబెల్ బహుమతి గ్రహీత, జర్మనీలోని గొట్టింజన్ మ్యాక్స్‌ప్లాంక్ ఇనిస్టిట్యూట్ ఫర్ బయోఫిజికల్ కెమిస్ట్రీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎర్విన్ నెహర్ పేర్కొన్నారు. హైదరాబాద్ లెక్చర్ సిరీస్‌లో భాగంగా గురువారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని స్కూల్ లైఫ్ సైన్సెస్‌లో 'ఇయాన్ చానల్స్– దెయిర్ డిస్కవరీ అండ్ దెయిర్ రోల్ ఇన్ బయో మెడిసిన్ అండ్ పార్మా కాలోజీ'పై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎర్విన్ నెహర్ మాట్లాడుతూ ప్యాచ్‌క్లాంప్ టెక్నిక్‌ను పలువురు సహచర సైంటిస్టులతో కలిసి రూపొందించామన్నారు. మానవ శరీర శాస్త్రం, ప్యాచ్ బిగింపు టెక్నిక్ , ఒకే అయాన్ చానల్ ద్వారా మందులు, రోగ నిర్ధారణ, భద్రత మదింపు వంటివి నమ్మలేనంత చిన్న విద్యుత్ ప్రవాహాల ద్వారా రుగ్మతలను తెలుసుకోవచ్చన్నారు. దేశంలోనే అత్తుత్యమ యూనివర్సిటీలో మెడిసిన్, ఫిజియాలజీ, ఫార్మాకాలోజీ అంశాలపై ప్రసంగించే అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ ఎర్విన్ నెహర్, ఆయన భార్య బయోకెమిస్ట్రీ శాస్త్రవేత్త డాక్టర్ ఏవా మారియా నెహర్‌ను హెచ్‌సీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అప్పారావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ పి. రెడ్డన్న, ప్రొఫెసర్లు కేవీఏ రామయ్య, నరేష్‌బాబుతో పాటు పలువురు ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


హెచ్‌సీయూలో నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ ఎర్విన్ నెహర్, డాక్టర్ ఏవాను సన్మానిస్తున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అప్పారావు తదితరులు

గాంధీలో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్


లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

గాంధీ ఆస్పత్రి: గాంధీ ఆస్పత్రిలో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ యూనిట్‌ను నెలరోజుల్లో అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఆస్పత్రి ప్రధాన భవనంలోని ఏడవ అంతస్తులో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఓపీ విభాగం పైన కొనసాగుతున్న లివర్ కేర్ యూనిట్‌ను ఇక్కడకు తరలించి, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్‌కు అనుసంధానంగా పోస్టు ఆపరేటివ్ వార్డు వంటి విభాగాలను అధునాతన హంగులతో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామన్నారు. గురువారం ఆయన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. రాష్ట్రంలోనే ప్రభుత్వ సెక్టార్‌లో మొదటిదైన సంతాన సాఫల్య కేంద్రాన్ని ఈనెల 20న గాంధీ ఆస్పత్రిలో అందుబాటులోకి తెచ్చేందుకు రంగం సిద్ధమైందన్నారు.



■ 2సం॥రాల B.Ed సీటు కొరకు కేవలం రూ.25,000 మాత్రమే D.Ed (TTC) కేవలం 35,000 మాత్రమే సంప్ర॥ 9000071144, 9908804343, 9059143961. [C-885385]

■ **PhD Admissions @ Career Point University,** Entrance Exam on 7th Jan 2018, Contact #222, Down Town Mall, Lakidikapul, Besides Lotus Hospital, Hyderabad, call 8179947056 [K-8788]

■ **Direct 10th, Inter, One Sitting, BA, B.Com,** B.Sc, BBA, MA, M.Com, M.Sc, B.Tech, M.Tech, UGC Recoginised Universities. Cont Admission Guru. 9676838726, 9121572861 [HA-3819]

■ **PhD Admissions @ Career Point University,** Entrance Exam on 7th Jan 2018, Contact #222, Down Town Mall, Lakidikapul, Besides Lotus Hospital, Hyderabad, call 8179947056 [K-8788]

SPOKEN ENGLISH

■ ఎన్నో ఇనిస్టిట్యూట్‌లలో నేర్చుకున్నప్పటికి ఇంగ్లీషులో మాట్లాడలేకపోతున్నారా? ఎవ్వరికైనా (0-9) ఫార్ములా ద్వారా మీ ఇంటి వద్దనే నేర్పించి ధారళంగా మాట్లాడించగలము ఫోన్: 8341863221 [H-694895]



■ ఉచితంగా టూ వీలర్. రూ.999/- ఫీజుతో పరిశ్రమలు, ఇల్లు, పొలాలు, తోటలు కొన దలచిన, అమ్మదలచిన & లీజుకు సంప్ర: వాస్తు ప్రకారం ఇల్లు కట్టించబడును. 9502274363. [H-684407]

ARCHITECTS & ENGINEERS

■ **HMDA/ GHMC/ DTCP... Building** Plans & Designs, Layout Permis sions, online Submissions/ Appro vals, LRS/ BRS, TS-IPASS. 90307 45554. [H-695929]

FLAT FOR SALE

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర ✆ 95057 22843 [B-771]

HOUSE FOR SALE

■ **INDP. 30 L & Duplex హౌస్** HMDA హయత్‌నగర్ హైవే గేటెడ్ కమ్యూనిటీ అన్ని వసతులు లోన్స్ భీమ్ రెడ్డి. 8885060741, 8885060742. [HA-17067]

■ **Last Few Villas ! Good Quality,** Great Brand, Fabulous Amenities Incredible Price ! 188 2/4 BHK Villas on 10 Acre. Gated Community, Near Infosys Pocharam. 79 Villas Completed. Ph: 7032726321. [H-695437]

PLOT FOR SALE

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8185936389. [H-684301]

■ యాదాద్రి, సురేంద్రపురి వెనుక 1 KM, యాదాద్రి టెంపుల్‌కి 2KM, యాదాద్రి MMTS కి 1KM & WGL హైవేకి 0.5 KM గే॥ కమ్యూ॥ ప్లాట్స్ గ॥ రూ. 3999/- పిక్స్. 9949973873. [H-695200]

■ గృహ నిర్మాణానికి అనుకూలం 100 గ॥ 99 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే. రిజి॥ & 50% వాయిదాలు, ఆఫర్ 10 కస్టమర్లకు. ఫోన్: 9542967615. [HA-730]

■ **Adibatla HMDA అప్రూవ్డ్ All** డెవలప్‌డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-921]

■ ఇల్లు కట్టుకోవడానికి 60గ॥. 69 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి 70% కే. రిజి॥ & మిగతా లోన్. ఫోన్: 9542877779. [HA-729]

■ రాజేంద్రనగర్ రింగ్‌రోడ్ (హిమయత్ సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. 100 గజాలు-1,50,000+EMI) స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. Maathru bhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8374445619. [HA-0085]

■ భువనగిరి బైపాస్‌కి **1/2 KM** చేరువలో నీలగిరి థియేటర్ ప్రక్కన Prime లోకేషన్‌లో HMDA అప్రూవ్డ్ లే-అవుట్ నందు బ్యాంక్ లోన్ సదుపాయంతో ప్లాట్లు. ఫోన్: 9396882299, 9177151699. [HA-728]

■ శంషాబాద్‌కు దగ్గర 200 చ॥గ॥ ప్లాటు 3,00,000/- మాత్రమే. EMI 30X7000 RTC Bus రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ M.S.ఎస్టేట్. ఫోన్: 9949190981. [HA-5447]

■ ప్రపంచ స్థాయిలో మహాద్భుతంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట దేవస్థానం దగ్గరలో కేవలం 4 లక్షలకే 200 గజాల స్థలం. 9505020202. [HA-51179]

■ నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 95051 83218 [B-774]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు, చ॥గ॥ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 92464 60822 [B-772]

■ గజం కేవలం 1199/- **Nr.** పటాన్‌చేరువు గజం కేవలం 1299/- Nr. Sez జెడ్చర్ల. గజం కేవలం 1999/- Nr. చౌటుప్పల్. DTCP గజం-3399/- Nr. కడ్తల్. సం॥ 9701463709 [HA-8375]

■ హయత్‌నగర్ రామోజీ ఫిల్మ్‌సిటీ ORR కి దగ్గర కేవలం రూ: 4,500/-లకే చ॥గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Devp. తో ఇండ్ల మధ్య ప్లాట్లు. ఫోన్: 8897836666, 9849364477. [HA-765]

■ వరంగల్ హైవే ఆలేర్ దగ్గర సువిశాలమైన వెంచర్ మలబార్ నీమ్ ప్లాంటేషన్‌తో 100 గ॥లు కే॥ 1,20,000 రూ.లు మాత్రమే. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి గోవా టూర్ ఫ్రీ. 7995378289, 9346495355. [H-684265]

■ వరంగల్ హైవే ఫేసింగ్ L.P.No. 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్ లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618 [HA-749]

■ **Suchitra Circle GHMC Approval** Layout Corner Plots Avl., Bank Loan Avl., Near RTO Office & Dandamudi Enclave. Ph: 9000688530. [HA-932]

■ **J.B.SERENE City HMDA Ibrahim patnam,** Gurunanak College: 540 Acres L.P.No: 0045/17 on Sagar Hiway, Facing 70%. Bank Loan. Ph: 9949049185. [H-695957]

■ **100 Acres Mega Project Prelaunching** Festivel Offer:Per S.Yd.2699/- Only. Loan Avail. Near Shankerpally All Eminities+Club House Life Time Membership Free. 9989366123, 9959440503. [H-684177]

RENTAL

■ **Cherlapally, Near ECIL, 2/3** BHK Flats and Villas 25 Acre Gated Community, Club House Swimmingpool, Generator Backup Must Visit ! Ph: 9701087656. [H-695436]



FOR SALE

■ **LED TV** కొనబడును EMI క్రెడిట్ కార్డుపై వెంటనే లైన్ కలర్ జిరాక్స్ మిషను కెనాన్ జిరాక్స్ మిషన్ ఆఫీసు టేబులు మరియు AC అమ్మబడును. ఫోన్: 9701559955. [H-695593]

■ రుద్ర ఎలక్ట్రానిక్స్. **LED, LCD,** TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph:9642592872, 8008833050 [H-695928]

ASTROLOGY



■ శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీ పండిత్ T.R. శాస్త్రిగారు ప్రఖ్యాత జోతిష్యులు శ్రీహనుమాన్ ఉపాసకులు గత 30సం॥లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీజీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభ నష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం, వాస్తు దోషం, ఆరోగ్యం, ప్రేమ వివాహం మొ॥ స్త్రీ పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారం. ఫ్లాట్ నెం. 203, కింగ్స్ రెసిడెన్సీ Opp:శ్రీ వెంకటేశ్వర స్వామిగుడి, శ్రీనగర్‌కాలనీ. 040-48541004, 8296664051. [HA-178]

■ మీరు అనుభవించడానికి వున్న ఒకే ఒక్క అవకాశం ఈ జీవితం. జీవితాన్ని క్వీన్ సైజులో అనుభవించండి. జ్యోతిష్యం, వాస్తు రంగాలలో నిష్ణాతులయిన డా॥ సూర్యసిద్ధాంతి గారిని శని, ఆది వారాలలో ఒకసారి కలవండి. సుమిత్ర నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ ✆ 94401 59330, 99899 95087 [B-2350]

■ **BABA JALAL SHAH** వ్యాపార నష్టం, ఉద్యోగం, సంతానం, విద్య, విదేశీయానం, స్త్రీ/పురుషుల ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం. ఫోన్: 8968738377. [H-694938]

BEAUTY CARE



■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్‌బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్, స్త్రీల చెస్ట్‌ఫిట్ ఆయిల్స్ (450/-) బ్యూటీ ప్రొడక్ట్స్ కొరకు: 7901016209. [T-941801]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని ఏ ఇతర సంస్థల్లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9550961658. [H-695768]

■ మీ బంగారం తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి తిరిగి డబ్బు సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును. వెంటనే డబ్బు చెల్లించబడును. ఫోన్: 9133914499, 9133914455. [H-684216]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-695769]

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని, ఏ ఇతర షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో తాకట్టులో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8008244760. [HA-51445]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్:8501962695 [H-695927]

■ మీ బంగారం బ్యాంకులో గానీ, ప్రైవేట్ సంస్థలు, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్: 8374714873 [H-684018]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-694894]

■ **YASH FMCG** కం॥ డిస్ట్రిక్/ ఏరియా వారిగా ప్రాంచైసి/ స్టాకిస్ట్స్ & డిస్ట్రిబ్యూటర్ & RSM/ASM/ సెల్స్ ఆఫీసర్స్, ఎగ్జి॥ M/F కా॥. వ॥ 18-45, జీ: 8K+15K+ DA+ బోనస్, L.B.నగర్. 8247306019, ఉప్పల్: 9032309872. [H-695630]

■ మన ఆరోగ్యం కోసం (8.5 PH) గల **Alkaline** Water ప్యూరిఫైడ్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించే సొంత వ్యాపారం కోసం ఏరియా వారీగా డీలర్స్ కావలెను. సంప్ర: 9393175179. [H-696331]

■ బాలకృష్ణ పాన్ బ్రోకర్స్ బంగారం మీద తాకట్టు ఇవ్వబడును. మీ బంగారం బ్యాంక్ లేదా వేరే సంస్థలో ఉన్నా కానీ ఆక్షన్‌కి వెళ్తుంటే రిలీజ్‌చేసి రీతాకట్టు చేయబడును. (షరతులు వర్తిస్తాయి). 9704517420. [H-684551]

■ **2018 New Year Greetings: Best** Offer Clear Title Plots with Plantations 100% Cash Back Plus 130% Buy Back. Ph:9533816898. [H-696449]

■ **EARN Good Income / Month &** get a FREE* Biz visit to USA starting the Biz with Rs.3 Lakh once now. WhatsAPP Name to 9008026867. [H-695955]

CHITS & DEPOSITS

■ కపిల్ చిట్స్‌లో 1 నుండి 25 లక్షల వరకు న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును & Open Plots కలవు. సంప్ర: ఉపేందర్‌రెడ్డి-9705713305 [H-684402]

HEALTH CARE



■ త్రాగుడు (ఆల్కాహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో॥లో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. etc. కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లీనిక్. 9121331666. [H-695822]

AYURVEDIC

■ ఆదివాసి ఆయుర్వేద వనమూలికల నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. దాంపత్య సమస్యలకు శక్తి కలిగించును. పురుషుల శరీరము నందు నరాలలో అతి శక్తి పెంచును వయస్సు పైబడిన వారు సైతం వాడ వచ్చును. 9030102200, 9989274075. [HA-750]

■ అన్ని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు వ్యాధి మూలాల చికిత్సకై కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, మధుమేహం, సెక్స్ సమస్యలు ఆయుర్వేద& హోమియోపతి చికిత్సకై సంప్ర: SHS CLINIC - 9030025858 [HA-038]

HOME NEEDS



PEST CONTROL

■ **OM KSR Pest Control** చెదలు ప్లైఉడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-695635]

■ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌లతో చెదలు, బొద్దింకలను నివారించి 5 సం॥ గ్యారెంటరి ఇచ్చే సంస్థ. 9059989604, 7981533849. [HA-1457]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, NETHICHINNA NIKHIL KUMAR S/o** NETHICHINNA SRINIVAS, D.O.B. 10-06-1997, R/o. 3-26, Patel Bazar, Gajwel, Siddipet, Telangana State, As Changed my Name as NETHICHINNA NIKHIL, and my correct date of birth 02-10-1997. [H-695591]

■ **I, HANUMANDLU BRAHMAIAH SREERAMOJ,** S/o.S.BRAHMAIAH R/o.H.No.12-1-468/1, F.No.409, Prakriti Nivas, Nagole, Bandlaguda, Hyd. has Changed my name as SRIRAMOJU HANMANDLU. [H-695958]

LOST

■ **I, Giramaji Gangadhar S/o.** Giramaji Hanmandulu R/o. Flat No.-105, Surya Enclave, Anand nagar Colony, Khairatabad, Hyd-500004, Lost my Passport No: F4878950, If anybody found Please. Ph: 8978837044. [H-695592]

■ **I, Syed Ameer Uddin S/o. Syed** Tajuddin R/o. 5-6-553/1, Nampally, Hyd., T.S. Lost my Passport bearing No: M8542773, while Travelling. 7329963025. [HA-51503]

TOURS & TRAVELS



■ జనవరి 19న గోవాసిటీ+కర్ణాటక 20క్షేత్రాల ACయాత్ర, జనవరి30న శిరిడి+5జ్యోతిర్లింగాలతో 21క్షేత్రాల యాత్ర, ఫిబ్రవరి8న రామేశ్వరం+30క్షేత్రాలు లక్ష్మీటూర్స్ 98662 46466 [B-579398]

■ మార్చి 8 కర్ణాటక యాత్ర- 7500/-, ఏప్రిల్ 6 నేపాల్ టూర్ -12,500/-, మే 24 కేరళ యాత్ర - 7,900/-, జూన్ 11-రామేశ్వరం యాత్ర - 6,800. వసతి+ భోజనం. 7702108471, 9440734701. [HA-6638]



■ సన్‌సిటీ ఏరియా ఆఫీస్‌లో రిసెప్షనిస్ట్, ఫీల్డ్ ఆఫీసర్స్/ ఆఫీస్ బాయ్స్ కావలెను. Qly: ఇంటర్/ డిగ్రీ, జీ: 8,000-12,000/-. ఫోన్: 9553308240, 9248011114. [H-684219]

■ డ్రైవర్లు కావలెను. సంప్రదించండి: ఫోన్ నం. 8179266673. [H-694042]

■ జీతం: 16,500/-, స్పాట్ జాయినింగ్: తెలుగు కాల్‌సెంటర్‌కై టెలికాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంట్‌గా కావలెను. Qly: 10th-P.G. All Areas. 7097889505, 9030627094 [H-695326]

WANTED

■ బ్యాంక్ DSAలలో స్పాట్ జాయినింగ్ జీ: 19,000/- Exp/ Fresh కలెక్షన్ ఎగ్జి॥, రిసెప్షనిస్ట్, డేటాఎంట్రీ, M/F స్టాఫ్ కా॥. P/F టైం, Q:10th-PG, All Areas. 9100369963, 9100349964. [H-695327]

■ తెలుగు టెలీకాలర్స్ స్పాట్ జాయినింగ్ జీ: 19,000/- Exp/ Fresh కలెక్షన్ ఎగ్జి॥, రిసెప్షనిస్ట్, డేటాఎంట్రీ, M/F స్టాఫ్ కా॥. P/F టైం, Q:10th-PG, All Areas. 7013471935, 9000618685. [H-695328]

■ DCM, Bolero వెహికల్స్ నడుపుటకు బ్యాడ్జి నం. హెవీ లైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాన్వలైజింగ్, రోడ్ నం.5, నాచారం. ఫోన్: 7032999117. [HA-15202]

■ సికింద్రాబాద్ కాల్‌సెంటర్. వెంటనే కా॥. P/F టైం, N/D షిఫ్ట్స్, M/F కస్టమర్‌కేర్, టెలీకాలర్స్. వ:18-30, మంచి జీతం: #335, 3rd ఫ్లోర్, C- బ్లాక్, చంద్రలోక్ కాంప్లెక్స్, ప్యారడైస్. 9573767818, 8374203199. [HA-17090]

■ LB Nagar లో గల Mantrini Fashion నందు సేల్స్ గాల్స్‌గా పనిచేయుటకు inter-Degree చదివిన అభ్యర్థులు కావలెను. టైం:11am-9pm జీతం: 7000-10000/- వరకు. 95810 54054 [G-676334]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400-800/- P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. ఫోన్: 9642729342, 9676283047. [H-684118]

■ స్పాట్ జాయినింగ్ Sal: 12,000 to 20,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలలో 300 ఖాళీ పోస్టులకై తెలుగు మాట్లాడే M/F స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్ P/F టైం. Q: 10 to P.G., Age: 18 to 35. ఫోన్: 9515313987. [H-684454]

■ UBER Bike Taxi : మీ 2 వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి రూ. 100/- సంపాదించండి. వెంటనే 040-39594004 పై కాల్ చేయండి. [H-679934]

■ జీ: 18,000/- స్పాట్ జాయినింగ్ ప్రముఖ MNC కంపెనీలకై 400 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం. Age: 18-35, Q: 10th - P.G. ఫోన్: 8897511523. [H-695482]

■ ప్రైవేట్ బ్యాంకు & Govt. Register Company లలో ఖాళీ పోస్టుల కొరకు అభ్యర్థులు కావలెను. M/F జీతం: 12000/- to 20,000/-. Q: 10th to P.G. F/P, ఆల్ ఏరియాస్. 9866515853 [H-695480]

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-684119]

■ 100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 10K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-695490]

■ కొంపల్లి/ కాలేజీ క్యాంటీన్‌లో పని చేయుటకు హెల్పర్స్ (M/F) కావలెను. ఉచిత భోజనం+ నివాస వసతితో ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 9848051423. [H-695296]

■ మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు (Male) కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 15,000+కమీషన్ (నో టార్గెట్) Q: 10th/ఇంటర్/డిగ్రీ/MBA పాస్/ ఫెయిల్. A: 20-30yrs. Ph: 7993757846. [H-695097]

■ క్రెడిట్ కార్డ్, సన్ డైరెక్ట్ డిష్ T.V.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా యువకులు, టెలీకాలర్స్‌గా యువతులు కావలెను. జీ॥ 9K to 12K. ఫ్రీ & స్పాట్ జాయినింగ్. Ph: 9030895343. [H-695240]

■ MNC, Bank లలో డైరెక్ట్ రిక్రూట్. S/W కా॥సె॥ & 10th-P.G, M/F, తెలుగు, టె॥కా॥, రి॥నిస్ట్, అకౌంట్స్, కౌన్సిలర్స్, డే॥ఎంట్రీ, కలెక్షన్ వెరిఫి॥, పికప్స్, టీమ్ లీడర్స్, సూ॥వైజర్స్ (అన్ని ఏరియాలకు) Fresh/ Exp. Diploma/ EEE/ ECE/ ITI. ఫోన్: 7032397963, 9866687141. [HA-746]

■ మల్టీప్లెక్స్, షాపింగ్ మాల్స్‌లో సేల్స్ బాయ్స్ & Ltd. కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్ వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్ కా॥. జీ: 9-16వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, PF. ఫోన్:7993971744. [HA-16064]

■ స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజి, నాదర్‌గుల్ ఆశోకలే ల్యాండ్, స్వరాజ్ మజ్దా బస్సులు నడుపుటకు హెవీ లైసెన్సు, బ్యాడ్జి నంబర్ గల డ్రైవర్లు కావలయును. IDPL, మెహిదీపట్నం, ECIL, రామంతాపూర్ JBS ప్రాంతముల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. భోజనం, PF, ESI, సదుపాయములు కలవు. ఫోన్: 9392119522, 9966631090. [HA-1594]

■ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు బేబి ఆఫ్‌సెట్, డి.టి.పి ఆపరేటర్స్, బైయిండర్స్ వెంటనే కావలెను. మంచి జీతము+ రూం. సంప్ర:9000080273. [HA-4778]

■ కర్టెన్స్ షాపులో కర్టెన్స్ ఫోల్డింగ్ చేయుటకు చదువుకున్న లేడీస్ & గర్ల్స్ కావలెను. 10.00-6.30 PM, జీ: 5,000/- & 10.00- 8PM, జీ: 6000/-. సన్‌డే హాలీడే, వ: 18- 25 సం॥. సికింద్రాబాద్. 8121641450, 040-66142179 [H-695297]

■ కూకట్‌పల్లి ఏరియాలో పని చేయుటకు మార్కెటింగ్ ఏగ్జిక్యూటివ్‌లు కావలెను. Age: 25-32 సం॥ టూవీలర్ తప్పని సరిగా ఉండవలెను. జీ॥ 10,000/- ఇన్సెంటివ్స్+ పెట్రోల్ అలవెన్స్. ఫోన్: 9100815098, 9502123162 [H-684302]

■ అర్జెంటుగా సూపర్ వైజర్స్, క్యాషియర్స్, Store incharge అకౌంట్స్, డెలివరీ బాయ్స్, ప్యాకింగ్ Scanning, సె॥గార్డ్స్ కావలెను. జీ॥ 9 to 18K All Areas. ఫోన్: 9290902902 [H-684263]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సె॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q:10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-684264]

■ ప్రముఖ స్టార్ హోటల్స్‌కై హౌస్ కీపింగ్ బాయ్స్ & కిచెన్‌క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా॥ జీ॥ 9500/- 8 గం॥ 26 రో॥ రూం+భో॥ కల్పించ బడును. ఫోన్: 7093153181, 9573531688 [HA-8771]

■ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5 సం॥ అగ్రిమెంటు. R.J. ఎంటర్ ప్రైజస్ -82978 57211 [R-1300]

■ అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 Hrs. డ్యూటి, నాచారం, ఉప్పల్, ఎల్.బి.నగర్, ఘట్‌కేసర్, సికింద్రాబాద్. ఫోన్: 040-65606868, 9063101217. [HA-51481]

■ జీ॥ 12000 to 20,000/- (Fixed) స్పాట్ జాయినింగ్ ప్రైవేట్ బ్యాంక్‌లలో 400 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కా॥ ఆల్ ఏరియాస్ P/F టైం Q: 10th - PG, Age: 18- 35. Ph: 9177282460, 9010129425 [HA-7145]

■ ఇంటిపని, వంటపని, పిల్లలను చూసుకొనుటకు కుక్స్, పేషెంట్ కేర్‌కు భార్యాభర్తలు & ఆడవాళ్ళు కావలెను. వసతి+ భోజనం ఫ్రీ. జీ: 10,000- 18,000/-. ఫోన్: 9030517771, 8185890206. [H-695288]

■ సెక్యూరిటీ గార్డ్సు/ASOలు ప్రముఖ హాస్పిటల్ పంజాగుట్ట, శివరాంపల్లి 9,000/- 8 గం॥/ W/o. ESI/PF ఫోన్: 9182044010/ 040-48512157 [HA-037]

■ Hand Writing వర్క్‌చేయుటకు స్త్రీ/పు॥ కావలెను. మీ పూర్తి Details Type చేయండి. మంచి జీతం కలదు. ఫోన్: 9492827042. [H-695374]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. 9000734626, 9951312464. [H-695770]

■ స్పాట్ జాయినింగ్ ప్రైవేట్ బ్యాంక్ (DSA) లో టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, మార్కెటింగ్, డేటాఎంట్రీ కావలెను. Q: 10th- P.G., Sal: 12 to 20K. ఫోన్:7330753758, 9010306198. [H-684123]

■ ఉద్యోగ అవకాశం. ప్రా॥కం॥లో Jobs. యువకులు కా॥. Sal:12,000+ ఇన్సెంటివ్స్ (నోటార్గెట్) Q: 10th/ ఇంటర్ / డిగ్రీ. కన్సల్టెన్సీ కాదు. A: 18-30, ఫ్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ. 7893393129. [H-684303]

■ గచ్చిబౌలి రామ్‌కీ టవర్స్ ప్రాంతంలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ చేయుటకు స్త్రీలు కావలెను. మంచి జీతం+ ESI+ PF సౌకర్యం కలదు. ఫోన్:9059346289, 9030001313, 9963691552. [H-684455]

■ స్పాట్ జాయినింగ్. Sal: 15-20K, ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలలో 550 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం, Q:10th-P.G., Age: 18-45. ఫోన్: 7097050128, 7661993243. [H-684266]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ మేనేజర్ హోదాలో రియల్ రంగంలో ట్రైనింగ్‌తో నేర్చుకొని ఆఫీస్ నుండి నెలకు అధిక సంపాదన కొరకు సంప్ర: 8977553388, 8143781985. [HA-2210]

■ Urgently Wanted Female Telecallers for Nagole Area. Good Salary 6K-8K+ incentives. Call: 9346749346, 9676855347 [H-696448]

■ Wanted Candidates for Baggage Loading Cleaning to work with Menzies bobba Ground Handling Service Pvt. Ltd. Age: 20 to 35 yrs. Should hold Passport & Year of issuance Should be After 2014 Walk in Interview on 8-1-18. Ph: 9248123084. (No Brokers Contact Direct) [HA-4324]

■ Wanted Experienced Hardware Engineer With Own Vehicle. Salary Depends On Experience. Contact RAVI: 9849224752. [HA-1461]

■ Urgently Wanted Tele Callers and Field Executives, Collections Executive for (DSA)Banking With good salary Plus Incentives. contact : 9059447573 [H-696447]

■ Wanted Collection Executives for Bank Recovery's at Dilsukh nagar, Uppal, Tarnaka & Ameerpet Area. Ph:8247013100, 6281506313. [H-679700]

■ Earn Extra income Part/ Full Time Opportunity work 2-3 hours a day with MNC for Housewives, graduates, Students, Employees for more information. Ph: 9154478903. [HA-169]

■ Mother Land DIAGNOSTICS & Welnes, Center Immidately required lab Technician/ Pharmasist/ Telecallers/ Co-Ordinetors KPHB, Hyd. 8919607701, 8885967111/222 [H-694041]

■ Wanted ITI/ Diploma Electrical/ Mechanical/ Fitter and M-Pharmacy Candidates Salary: 9K-11K. 040-40216688, 9966503305. [H-695196]

■ Wanted Marketing Executives, Sal: 10,000+Fres/Exp. Contact: 12PM-6PM, Metro Oil Company, 1st Floor, R.K.Towers, Bahadurpura X-Road, Hyd. [HA-51440]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గడువులోగా చెరువుల సుందరీకరణ చేయాలి




మల్కంచెరువులో పనులను పరిశీలిస్తున్న మేయర్ బొంతురామ్మోహన్, కార్పొరేటర్ సాయిబాబా తదితరులు

నగర మేయర్ బొంతు రామ్మోహన్ ఆదేశం

గచ్చిబౌలి/రాయదుర్గం: చెరువుల సుందరీకరణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నగర మేయర్ బొంతురామ్మోహన్ ఆదేశించారు. రాయదుర్గంలోని మల్కం చెరువు, మాదాపూర్‌లోని దుర్గంచెరువు సుందరీకరణ పనులను ఆయన గచ్చిబౌలి, కొండాపూర్ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, షేక్ హమీద్‌పటేల్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. దుర్గంచెరువు, మల్కంచెరువులను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామన్నారు. మాదాపూర్‌లోని దుర్గం చెరువులో రూ. 95 కోట్లతో కేబుల్ వంతెన, రూ.45 కోట్లతో వాకింగ్ ట్రాక్, సైక్లింగ్‌ట్రాక్, రూ. 50 లక్షలతో గుర్రపుడెక్క తొలగింపు, రాయదుర్గంలో మొదటి దశలో రూ.1.60 కోట్లతో సుందరీకరణ పనులను చేపట్టినట్లు తెలిపారు. దుర్గం చెరువు, మల్కం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలన్నింటిని గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. చెరువులలోకి మురుగునీరు చుక్క కూడా రాకుండా అవసరమైతే ప్రత్యేక పైప్‌లైన్ వేసి మురుగునీటిని మళ్ళించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ హరిచందన, డిప్యూటీ కమిషనర్ మమత, ఈఈలు సుదర్శన్,నాగరాజు, నీటిపారుదల విభాగం డీఈ దయానంద్,ఏసీపీ హరి, ఏఈ నాగరాజు, ఏఎంఓహెచ్ బిందుబార్గవి, వార్డు కమిటీ సభ్యులు దారుగుపల్లినరేష్, అంజమ్మ, నాయకులు శ్రావణ్, మాణిక్యం, కిరణ్, ఉస్మాన్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'అభ్యుదయ తెలంగాణ చరిత్రాంశములు' ఆవిష్కరణ



నాంపల్లి: మాదిరాజు రామకోటేశ్వర్‌రావు రచించిన స్వీయచరిత్ర-అభ్యుదయ తెలంగాణ చరిత్రాంశములు అనే గ్రంథం ఆవిష్కరణ రవీంద్రభారతి సమావేశ మందిరంలో జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి హాజరై ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్‌వో వనం జ్వాలా నర్సింహారావు, సిడబ్లుఆర్‌డిసి చైర్మన్ వి. ప్రకాష్‌రావు, మాదిరాజు కృష్ణారావు, మాదిరాజు ఫణిశంకర్‌రావు, అభినందన సంస్థ స్థాపక కార్యదర్శి డాక్టర్ ఇ. భవానీ, అధ్యక్షురాలు జె. వసుంధరాదేవి పాల్గొన్నారు. సభా ప్రారంభంలో మేడూరి శాయికృష్ణ సమర్పణలో ఘంటసాల గానామృతం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ చరిత్రను సమగ్రంగా రూపొందించాలన్నా, అవగాహన చేసుకోవాలన్నా ఇలాంటి రచనల అధ్యయనం తప్పనిసరి అన్నారు.

ల్యాండ్ పూలింగ్ ఇన్‌చార్జిగా రాజేశ్వరి

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ల్యాండ్ పూలింగ్ విభాగ ఇన్‌చార్జిగా డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరిని నియమించారు. అలాగే బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్‌డీగా డిప్యూటీ కలెక్టర్ కె.గోపీరామ్, ఓఆర్ఆర్ భూసేకరణ విభాగానికి డిప్యూటీ కలెక్టర్ వాసుచంద్ర, ఓఆర్ఆర్ భూసేకరణ పునరావాస విభాగానికి డి.అపర్ణ నియమితులయ్యారు.

6న క్రైస్తవ యువతీ యువకులకు వివాహ పరిచయ వేదిక

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఈనెల 6న ఇండియా క్రిస్టియన్ మాట్రిమోని ఆధ్వర్యంలో క్రైస్తవ యువతీ యువకులకు వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు సంస్థ సీఈఓ అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సికింద్రాబాద్‌లోని క్లాక్ టవర్ దగ్గర గల వైఎంసీఏ ఎగ్జిబిషన్ హాల్‌లో పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 88850 73555, 88854 79555, 88854 28555.

ఘనంగా శంభీపూర్ రాజ్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఎంపీ బల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు తప్పనిసరి



సాక్షి, సిటీబ్యూరో: ఖైరతాబాద్ ఆర్టీఏ ప్రధాన కార్యాలయంలో గురువారం మ్యాక్సీక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జేటీసీ పాండురంగ్ నాయక్ ప్రారంభించారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు తమ ఆరోగ్య రక్షణ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు. నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవాణాశాఖ ఉద్యోగులు, అధికారులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఖైరతాబాద్ ప్రాంతీయ రవాణా అధికారి సి. రమేష్, టీఎన్జీవోస్ రవాణా ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి సామ్యూల్‌పాల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6
మేడ్చల్



సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన

కీసర: మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన రైతులను ప్రధాన మంత్రి కృషి వికాస్ యోజన పథకం (పీఎంకేవీవై) క్రింద మేడ్చల్ మండలంలోని గిర్మాపూర్ గ్రామానికి గురువారం తీసుకెళ్లామని మండల వ్యవసాయాధికారి కవిత తెలిపారు. గిర్మాపూర్ గ్రామంలో సేంద్రియ పద్ధతిలో (ఆర్గానిక్) చేస్తున్న పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. జీవామృతం, పంచగవ్య తయారీ విధానాన్ని చూపించామని తెలిపారు.



గిర్మాపూర్‌లో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తున్న యాద్గార్‌పల్లి గ్రామ రైతులు

నిఘా నేత్రాలు

- నిందుతులను పట్టుకోవడంలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలు
- సీసీ కెమెరాల ఏర్పాటుతో తగ్గుముఖం పడుతున్న నేరాలు
- ఎన్‌హెచ్ 44, రాజీవ్ రహదారి, రద్దీ ప్రాంతాల్లో వందకు పైగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన పోలీసు శాఖ



మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

మేడ్చల్‌రూరల్: చోరీలకు పాల్పడిన, ప్రమాదాలు చేసిన వ్యక్తులను గుర్తించి పట్టుకోవడానికి సీసీ కెమెరాలు పోలీసులకు వజ్రాయుధంగా మారాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వివిధ సంఘటనల్లో నిందుతులను గుర్తించి కేసు త్వరితగతిన పరిష్కరించడానికి పోలీసుశాఖ సత్ఫలితాలను సాధిస్తోంది. మేడ్చల్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై పోలీస్‌స్టేషన్ సమీపంలో, వివేకానంద విగ్రహం, బస్ డిపోల సమీపంలో, మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇటీవల మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ చౌరస్తా, పూడూర్ చౌరస్తా లతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాలు, నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను పోలీసుశాఖ ఏర్పాటు చేస్తోంది.



మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల ఫుటేజీ దృశ్యం

ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేసుకుని నిత్యం పోలీసులు ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అంతే కాకుండా మేడ్చల్ పోలీసులు పట్టణంలోని కాలనీ వాసులకు సీసీ కెమెరాలపై పోలీసులు అవగాహన కల్పించి ఆయా కాలనీల అసోసియేషన్ల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

కేసులు ఛేదించడంలో కీలకం...

మేడ్చల్ పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో డబ్బు జమ చేసేందుకు వచ్చిన ఓ ఖాతాదారుడు నుంచి దుండగుడు డబ్బులను దోచుకెళ్లాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు బ్యాంక్‌లో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు. శామీర్‌పేట్ మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినిలు మృతి చెందారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో విద్యార్థుల వాహనాన్ని వెనుక ఉన్న లారీయే ప్రమాదానికి కారణమని అందరూ భావించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా బొలేరో వాహనం వారిని ఢీకొట్టిందని అతను తెలిపాడు. దీంతో శామీర్‌పేట్ పోలీసులు సంఘటన స్థలం దగ్గరలో ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా ప్రమాదానికి కారణమైంది బొలేరో వాహనమేనని నిర్ధారించారు. వాహన నంబర్‌ను గుర్తించి పట్టుకున్నారు. ఇలా గతంలో పలు సంఘటనల్లో నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్డాయి. అదే విధంగా నేరాలు కూడా తగ్గుముఖం పట్టాయి.

ప్రతీ ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



వ్యాపారులు, పెట్రోల్ బంకుల్లో, బ్యాంకుల్లో, కాలనీల్లో, అపార్ట్‌మెంట్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, నిందుతులను వెంటనే పట్టుకునేందుకు ఎంతో ఉపయోగపడుతాయి. రద్దీ ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్ల, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక నాయకులు ముందుకు రావాలి.

– అందె శ్రీనివాస్, పేట్ బషీరాబాద్ ఏసీపీ

మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం



పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన ప్రాంతాల్లో, గ్రామాల్లో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. వారి నుంచి అనుమతులు రాగానే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్నాం. అపార్ట్‌మెంట్‌లలో, కాలనీలలో స్థానికుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

– వెంకటరెడ్డి, మేడ్చల్ సీఐ

నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

శామీర్‌పేట్: ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉద్దమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థ మండలంలోని తూంకుంట గ్రామ పరిధిలోని హనీ ఫ్రూట్స్ సంస్థ సహకారంతో 40 బెంచీలు (కుర్చీలు) గురువారం పాఠశాలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు.



పాఠశాలకు బెంచీలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎన్నో పథకాలు, కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడొద్దని హనీఫ్రూట్స్ సంస్థ వారు బెంచీలు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణుగౌడ్, ఎంఈఓ వసంతకుమారి, హనీఫ్రూట్స్ ప్రతినిధులు హన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌లు అశోక్, కిశోర్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మేడ్చల్‌కు కృషి చేయాలి

మేడ్చల్: మేడ్చల్ పట్టణాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రగామి నిలిపేందుకు అందరూ కృషి చేయాలని కమిషనర్ రాంరెడ్డి అన్నారు. గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో వివిధ స్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన కేంద్ర బృందం ఈనెల 8వ తేదిన పట్టణంలో పర్యటిస్తుందని తెలిపారు. ప్రతి కాలనీలో, పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కలిపిస్తున్నామని చెప్పారు. స్వచ్ఛ మేడ్చల్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈ రాకేష్‌రెడ్డి, మేనేజర్ వెంకట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ రాంరెడ్డి

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని కాచివానిసింగారం, ప్రతాపుసింగారం గ్రామాల్లో శుక్రవారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్ రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

పింఛన్ లబ్ధిదారులు తమ వివరాలను సరి చేసుకోవాలి

మేడ్చల్: ఆసరా పింఛన్ లబ్ధిదారులు తమ ధ్రువపత్రాలను నగర పంచాయతీ కార్యాలయంలో పునః పరిశీలించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి కోరారు. లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు నంబర్, బ్యాంకు ఖాతాలను నగరపంచాయతీ కార్యాలయంలో సరి చూసుకోవాలని సూచించారు.

నియామకం



రవీంద్ర ప్రసాద్ తివారీ

కీసర: పర్యావరణ పరిరక్షణ సమితి నాగారం గ్రామ కన్వీనర్‌గా రవీంద్రప్రసాద్ తివారీ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ కొంపల్లి మోహన్‌రెడ్డి గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి తరలించే వరకు ప్రజల పక్షాన పోరాడతామని రవీంద్ర ప్రసాద్ అన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

కీసర: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి జీవ్యా కోరారు. గురువారం గోధుమకుంట గ్రామంలో గాలికుంటు టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోగారం పశువైద్యుడు డా.ప్రవీణ్, ఉపసర్పంచ్ రాజలింగం, ఎంపీటీసీ సభ్యుడు మంచాల పెంటయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం ఇవ్వలేదని దాడి

కుత్బుల్లాపూర్: మద్యం బాటిల్ ఇవ్వలేదని దుకాణ క్యాషియర్‌పై భౌతిక దాడికి దిగిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సుచిత్ర నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఉజ్వల వైన్స్ దుకాణానికి ఈ నెల 3న శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి మద్యం కోసం కారులో వచ్చాడు. మీ యాజమాని నాకు తెలుసునని అప్పు ఇవ్వాలని కోరాడు. దుకాణంలో ఉన్న క్యాషియర్ సంతోష్ ఇవ్వలేమని చెప్పాడు. అనంతరం కారులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి క్రెడిట్ కార్డులతో మద్యం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనను దుర్భాషలాడి, భౌతికదాడికి యత్నించినట్లు బాధితుడు సంతోష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

‘దళితులపై దాడులను అరికట్టేంత వరకు ఉద్యమిస్తాం

చింతల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నాయని టీమాస్ మేడ్చల్ జిల్లా కమిటీ కన్వీనర్ చింతల యాదయ్య ఆరోపించారు. గురువారం టీమాస్ చింతల్ డివిజన్ కమిటీని భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య, మేడ్చల్ కమిటీ సభ్యులు జేమ్స్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దళితులపై బహిరంగ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. తెలంగాణాలో రేషన్ బియ్యం నిలిపి వేయడం దారుణమన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకం పెద్ద స్కామ్ అని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డివిజన్ కమిటీ అధ్యక్షుడు అంజన్న, లింగస్వామి, లక్ష్మి, అశోక్, చంద్రమౌళి, ఏసు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం


అరుణ్ కుమార్ (ఫైల్)

జీడిమెట్ల: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. చింతల్ డివిజన్ చంద్రగిరి నగర్‌కు చెందిన నాగభూషణం కుమారుడు అరుణ్ కుమార్ (30) ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నెల 3న రాత్రి 8 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో గురువారం తండ్రి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అశ్రు నయనాల మధ్య శ్రీనివాస్ అంత్యక్రియలు


శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


నివాళులర్పిస్తున్న సాక్షి సిటీ బ్యూరో చీఫ్ విజయ్‌కుమార్

ఘట్‌కేసర్‌టౌన్: సీనియర్ జర్నలిస్టు ఘట్‌కేసర్ మండలం సాక్షి విలేకరి కాంటేకర్ శ్రీనివాస్ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లో గురువారం జరిగాయి. ఆయన కుటుంబ సభ్యులను సాక్షి ప్రతినిధులు, పలువురు యూనియన్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాక్షి సిటీ బ్యూరో చీఫ్ విజయ్‌కుమార్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బ్యూరోచీఫ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ బ్యూరో చీఫ్, మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు రంగు వెంకటేష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే రంగారెడ్డి అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తరుపున పౌరసరఫరాల శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి, సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్‌గౌడ్, టీడీపీ అధ్యక్షుడు వెంకటేష్‌ముదిరాజ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఆర్థిక సహాయం...

విలేకరి అంత్యక్రియలకు సాక్షి యాజమన్యం రూ.5 వేలు, రంగు రాజమ్మ సేవా సమితి నిర్వాహకుడు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు రంగు వెంకటేష్‌గౌడ్ రూ.5 వేలు, టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూ.5 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

సమస్యలను ఏకరవు పెట్టిన గ్రామస్తులు

కీసర: కీసర అనుబంధ గ్రామమైన వన్నిగూడా గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ చినింగని గణేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని శ్మశానవాటిక వద్ద బోరు, ప్రహరీ నిర్మాణం చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని డ్వాక్రా సంఘం మహిళల కోసం కమ్యూనిటీహాల్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు, అవసరమైన వారికి కొత్త రేషన్‌కార్డులు, గ్రామంలో కొత్తగా రేషన్‌షాపును ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్, గ్రామకార్యదర్శి సుదీర్, వీఆర్‌ఓ నరేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట్: మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్, దేవరయాంజాల్ గ్రామాలలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. సభలో గ్రామస్తులు సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్తారు. పాలకులు వాటిపై చర్చించి సమస్యలను పరిష్కరించి గ్రామంలో దశల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ సర్పంచ్‌లు వెంకటేశ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


వన్నిగూడా జరిగిన గ్రామసభలో పాల్గొన్న నేతలు, గ్రామస్తులు

వృథాగా తాగునీరు


ఉద్దమర్రి పాఠశాల ఆవరణలో ఉన్న సంపు నుంచి వృథాగా పోతున్న తాగునీరు



శామీర్‌పేట్: ఉద్దమర్రి గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోవైపు అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా తాగునీరు వృథాగా పోతున్నాయి. మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి గోదావరి జలాలు చేరుకోవడంతో ఆ నీటిని గ్రామంలోని ప్రధాన సంపులలో నిల్వ చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిత్యం పైపులు లీక్ అవుతూ తాగునీరు వృథాగా పోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజ్‌లను అరికట్టి ఇంటింటింకీ తాగునీరు అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు


ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలుతున్న మేడ్చల్ టీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజును మండల టీఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శైలజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యానారయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య


అనుష(ఫైల్)

మేడ్చల్‌రూరల్: ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై నాయుడు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని హనుమాన్‌కాలనీలో నివాసం ఉండే డొల్కా భాగ్యలక్ష్మి మూడో కూతురు డొల్కా అనుష(17) మేడ్చల్ పట్టణంలోని స్కాలర్స్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. అనుష గత 15 రోజులుగా కళాశాలకు వెళ్లకుండా ఇంట్లో ఉంటోంది. కాగా గురువారం సాయంత్రం ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకుని మృతురాలి తల్లి వెంటనే అనుషను మెడిసిటీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అనుష మరణించట్లు వైద్యులు వెల్లడించారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాయీబ్రాహ్మణులకు కుర్చీలు పంపిణీ


కుర్చీలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ దంపతులు

శామీర్‌పేట్: దేవరయాంజాల్ గ్రామంలోని నాయీ బ్రాహ్మణులకు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ కుర్చీలను పంపిణీ చేశారు. తన తండ్రి యాదగిరిముదిరాజ్ జ్ఞాపకార్థం రూ.1.4 లక్షల విలువ గల 10 కుర్చీలను అందజేశానని తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్న వారిపై కేసు నమోదు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ కుమ్మరి బస్తీకి చెందిన కవిత మాసాయిపేట్‌కు చెందిన వెంకట రామకృష్ణతో 2012లో వివాహం జరిగింది. విహహం సమయంలో రూ.50 వేల నగదు, 10 తులాల బంగారం, ఇతర గృహోపకరణాలు కట్నం రూపంలో ఇచ్చారు. సంవత్సరం తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని కవితను హింసించడం మొదలు పెట్టారు. దీంతో కవిత తల్లిదండ్రుల ఇంట్లోనే రెండేళ్లుగా ఉంటోంది. కవిత ఫిర్యాదు మేరకు ఆడపడుచులు రామేశ్వరీ, రమాదేవి, రామలక్ష్మి, నాగలక్ష్మి, కవితి భర్త సోదరులు రామగౌడ్, రామగోపాల్‌పై గృహహింస, అదనపు కట్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

కనిపిస్తే.. పట్టివేత

- బిచ్చగాళ్ళపై మరోసారి పోలీసు నజర్
- బహిరంగ ప్రదేశాల్లో 'బిచ్చం' నిషేధిస్తూ ఉత్తర్వులు
- 7 నుంచి మరో రెండు నెలల పాటు అమలు
- ఈ వ్యవహారంలో కీలకం కానున్న ఢిల్లీ హైకోర్టు తీర్పు



సాక్షి,సిటీబ్యూరో: నగరంలోని బహిరంగ ప్రదేశాల్లో భిక్షాటనపై నిషేధాన్ని పొడిగిస్తూ నగర పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాస రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా... భిక్షాటనకు సంబంధించిన ప్రజాహిత వ్యాజ్యాలు ఢిల్లీ హైకోర్టు విచారణలో ఉన్నాయి. పేదరికం వల్ల భిక్షాటన చేయడం నేరం కాదని ప్రాథమికంగా అభిప్రాయపడిన న్యాయస్థానం దీనిపై ఈనెల 9న తీర్పు వెలువరించనుంది. అది నగర పోలీసుల నిషేధాజ్ఞలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. గ్లోబల్ ఎంటర్‌పెన్యూర్‌షిప్ సమ్మిట్ (జీఈఎస్) నేపథ్యంలో తొలిసారిగా నవంబర్ 8న భిక్షాటనపై నిషేధం విధించారు. అప్పట్లో నిర్దేశించిన రెండు నెలల గడువు ముగుస్తుండటంతో మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వాహనచోదకులు, పాదచారులకు బిచ్చగాళ్ల వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ తెలిపారు. ఈ నెల 7 నుంచి రెండు నెలల పాటు అమలులో ఉండే ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ నోటిఫికేషన్ విడుదల చేశారు. పలువురు బిచ్చగాళ్ళు అభ్యంతరకరంగా బిచ్చమెత్తుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారిలో కొందరు చిన్న పిల్లలు, దివ్యాంగుల్ని సైతం ప్రత్యేకంగా నియమించుకుంటున్నట్లు తెలిసిందన్నారు. వీరు పాదచారులు, వాహనచోదకుల నుంచి బిచ్చం తీసుకునేందుకు అభ్యంతరకరంగా వ్యవహరిస్తున్నారని సీపీ పేర్కొన్నారు. వీరి చర్యలు కొన్ని సందర్భాల్లో పాదచారులు, వాహనచోదకులకు ప్రమాదహేతువులుగా మారుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని బహిరంగ ప్రదేశాలు, ప్రధాన రహదారులు, జంక్షన్లలో బిచ్చమెత్తుకోవడాన్ని నిషేధిస్తున్నట్లు కొత్వాల్ ప్రకటించారు. ఈ నిషేధం మరో రెండు నెలల పాటు లేదా ఉపసంహరించే వరకు అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. వీటిని ఉల్లంఘించిన వారిపై ఐపీసీలోని 188 సెక్షన్‌తో పాటు హైదరాబాద్ పోలీసు చట్టం, తెలంగాణ ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్, జ్యువైనల్ జస్టిస్ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐపీసీ 188 సెక్షన్ ప్రకారం ఓ ప్రభుత్వ అధికారి ఇచ్చిన ఉత్తర్వుల్ని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తే గరిష్టంగా నెల రోజుల జైలు లేదా రూ.200 జరిమానా లేదా రెండూ విధించే ఆస్కారం ఉంటుంది.

నేరం కాదన్న న్యాయస్థానం...



నగరంలో బిచ్చగాళ్ళపై నిషేధం కొనసాగుతుండగా.. ఈ వ్యవహారంలో ఢిల్లీ హైకోర్టు ఇవ్వనున్న తీర్పు ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీలోని బిచ్చగాళ్ళ ప్రాథమిక హక్కుల సాధన కోసం, ఆ వృత్తిని నేరంగా పరిగణించకూడదంటూ అక్కడి హైకోర్టులో రెండు ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వీటిని విచారించిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్, జస్టిస్ హరిశంకర్‌ల నేతృత్వంలోని ధర్మాసనం గతేడాది నవంబర్ 28న కీలక వ్యాఖ్యలు చేసింది. పేదరికం కారణంగా భిక్షాటన చేస్తే నేరంగా చూడకూడదంటూ వ్యాఖ్యానించింది. ఎవరైనా వ్యక్తులు మరొకరి బలవంతంపై కానీ లేదా సాధారణంగా బతికేందుకు అవసరమైన అన్ని వనరులు, శక్తి సామర్థ్యాలు ఉండి కూడా బిక్షాటన చేస్తే దాన్ని నేరంగా పరిగణించవచ్చంటూ పేర్కొంది. ఈ కేసు వాదోపవాదాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరో అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకువెళ్ళింది. యాచకులు నిజంగా పేదరికంలో ఉన్నారా? లేదా? అనేది నిర్ధారించేందుకు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించాల్సి ఉంటుందని తెలిపింది. దీంతో ఈ వ్యాజ్యాలపై తీర్పును ఢిల్లీ హైకోర్టు ఈ నెల 9కి వాయిదా వేసింది. దీనిపై తీర్పు వెలువడితే ఆ ప్రభావం నగర పోలీసుల ఉత్తర్వులపై ఏ మేరకు ఉంటుందో వేచిచూడాలి. మరోపక్క దీనికి సంబంధించిన ఓ ఉన్నతాధికారి 'సాక్షి'తో మాట్లాడుతూ... 'ప్రాథమిక వ్యాఖ్యల నేపథ్యంలోనే ఢిల్లీ హైకోర్టు సాధారణంగా బతికేందుకు అవసరమైన వనరులు ఉన్నప్పటికీ బిక్షాటన చేయడాన్ని నేరంగానే పరిగణించాలని స్పష్టం చేసింది. జైళ్ళశాఖ ఆధీనంలో ఆనందాశ్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా బిచ్చగాళ్ళకు ఆ వనరుల్ని ప్రభుత్వం కల్పిస్తోంది. వాటిని వినియోగించుకోకుండా రహదారులపై భిక్షాటన చేయడం నేరమే అవుతుంది' అని అన్నారు.

పాత కరెన్సీ మార్పిడి ముఠా అరెస్టు

రూ.కోటి పాత నోట్లు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సుమతి, చిత్రంలో నిందితులు

రాంగోపాల్‌పేట్: రద్దయిన పాత కరెన్సీని మార్చేందుకు యత్నించిన ముగ్గురు వ్యక్తులను కార్ఖానా పోలీసులు అరెస్టు చేశారు. గురువారం డీసీపీ సుమతి వివరాలు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ దివ్యసాయి రెసిడెన్సీకి చెందిన కల్లం రాజేష్ స్టాక్ మార్కెట్ బ్రోకర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి న్యూ నల్లకుంట తిలక్‌నగర్ ప్రాంతానికి చెందిన వ్యాపారి అనంతరెడ్డి, సిద్దిపేట భరత్‌నగర్‌కు చెందిన కారుడ్రైవర్ ఆవంగారి నాగరాజుతో పరిచయం ఉంది. తన వద్ద రూ.కోటి రూపాయల పాత నోట్లు ఉన్నాయని వాటిని మార్పించాలని రాజేష్ అనంతరెడ్డి, నాగరాజులను కోరాడు. గురువారం వారికి రాజేష్ కార్ఖానా ఎస్‌బీఐ వద్ద నగదు అందిస్తుండగా కార్ఖానా పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. పన్నులు తప్పించుకునేందుకు తాను పాత కరెన్సీ మార్చుకోలేదని విచారణలో రాజేష్ చెప్పాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని డీసీపీ పేర్కొన్నారు.

యువతి మెడలో గొలుసు చోరీ

విజయనగర్‌కాలనీ: యువతి మెడలోంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన సంఘటన గురువారం తెల్లవారుజామున హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రఘురాం కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నెల్లూరుకు చెందిన నవ్యత కొలంబోలో ఉద్యోగం చేస్తుంది. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఇటీవల ఆసిఫ్‌నగర్ అజ్రా పబ్లిక్ స్కూల్ సమీపంలో ఉంటున్న స్నేహితురాలు హసీనా వద్దకు వచ్చింది. గురువారం తెల్లవారుజామున క్యాబ్ హసీనా ఇంటికి వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండలు ఆమె మెడలోంచి 8 గ్రాముల బంగారు గొలుసు లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు హుమాయున్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్‌లో ఎస్‌హెచ్‌వోల ప్రక్షాళన పూర్తి

- ఇప్పటికే 26 మంది ఠాణాల సిబ్బందికి స్థానచలనం
- తాజాగా మరో తొమ్మిది మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సాక్షి, సిటీబ్యూరో: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో భారీగా పోలీసు స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లు (స్టేషన్ హౌస్ ఆఫీసర్ల) ప్రక్షాళన జరిగింది. ఇప్పటికే ఏడుగురు ఇన్‌స్పెక్టర్లు, 19 మంది ఎస్‌ఐలకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి కల్పించి బదిలీ చేసిన సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య గురువారం మరో ఎనిమిది మంది సీఐలు, ఒక రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు(ఏఆర్)ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో దాదాపు అన్ని ఠాణాల్లో ప్రక్షాళన పూర్తయిందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నారు. అయితే బాలానగర్ ట్రాఫిక్–టూలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జే.వేణుగోపాల్‌ను సైబర్ క్రైమ్‌కు బదిలీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసిన సీపీ అదే స్థానంలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇచ్చారు.

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ చోటు
వి.ఉమేందర్	రాజేంద్రనగర్	సైబరాబాద్ పీడీ సెల్
జి.సురేశ్	పీసీఆర్, సైబరాబాద్	రాజేంద్రనగర్ ఎస్‌హెచ్‌వో
పి.భిక్షపతిరావు	బాలానగర్	సైబర్ క్రైమ్
బి.కిషన్‌కుమార్	ఎసీఆర్, సైబరాబాద్	బాలానగర్ ఎస్‌హెచ్‌వో
ఎం.సోమానందం	పీసీఆర్, సైబరాబాద్	సైబర్ క్రైమ్
ఎన్.వెంకటేశ్వర్లు	డీఐ రాయదుర్గం	సైబర్ క్రైమ్
ఎన్.భూపతి	పీసీఆర్, సైబరాబాద్	సైబర్ క్రైమ్
వజ్జ రవికుమార్	కార్ హెడ్‌క్వార్టర్స్	గచ్చిబౌలి ట్రాఫిక్–టూ

(రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు)

బిర్యానీ ఇవ్వలేదని..

- హోటల్ నిర్వాహకుడిపై దాడి
- నిందితుల రిమాండ్



గాయపడిన లక్కీ హోటల్ నిర్వాహకుడు

నాగోలు: బిర్యాని ఇవ్వలేదని హోటల్ యజమానిపై దాడికి పాల్పడిన నలుగురు బీజేపీ నాయకులను ఎల్‌బీనగర్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎల్‌బీనగర్ ఏసీపీ పృధ్వీదర్‌రావు కథనం మేరకు... ఆర్‌కే పురం డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు వెంకటేష్ యాదవ్, శ్రీశైలంయాదవ్, రాములు, సంతోష్ బుధవారం రాత్రి 11.45 గంటలకు అల్కాపురి చౌరస్తాలోని లక్కీ రెస్టారెంట్‌కు వెళ్లి బిర్యానీ కావాలని కోరగా,. హోటల్ యజమాని బిర్యాని అయిపోయిందని, హోటల్‌ను మూసివేస్తున్నట్లు చెప్పడంతో తాము స్థానిక కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి మనుషులమని, మాకే బిర్యానీ లేదంటావా అని వాగ్వివాదానికి దిగారు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ జరగడంతో ఫర్నీచర్, ఇతర సామాగ్రిని ధ్వంసం చేయడమేగాక, హోటల్ యజమాని ఆలీరాజఖాసీంపై దాడి చేసి గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బిర్యానీ అడగటానికి వెళ్లిన తమపై లక్కీ రెస్టారెంట్ నిర్వాహకుడు దాడికి పాల్పడ్డారని వెంకటేష్‌యాదవ్ ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా లక్కీ హోటల్ యాజమాన్యం గురువారం కూడా హోటల్‌కు వచ్చిన ఓ వినియోగదారునిపై దాడికి పాల్పడడం విశేషం. సమయ పాలన పాటించకుండా హోటల్ నిర్వహిస్తే చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు.

ఆర్టీఏ అధికారి కారు అద్దాలు ధ్వంసం

- రూ. 20 లక్షల విలువైన డీడీలు, డీవీడీ ప్లేయర్ చోరీ
- మూసీ బ్రిడ్జి వద్ద గుర్తించిన పోలీసులు

అత్తాపూర్: గుర్తుతెలియని వ్యక్తులు ఓ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కారు అద్దాలు పగులగొట్టి అందులో ఉన్న రూ. 20 లక్షల విలువైన డీడీ(డిమాండ్ డ్రాఫ్ట్)లతో డీవీడీ ప్లేయర్‌ను ఎత్తుకెళ్లిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. అమర్‌నాథ్ ఉప్పర్‌పల్లి ఆర్‌టీఓ కార్యాలయంలో వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి ఆయన తన కారులో పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 173 సమీపంలోని కల్యాణ మండపంలో వేడకకు వెళ్లారు. కార్యక్రమం అనంతరం బయటకు వచ్చి చూడగా కారు అద్దాలు పగిలిపోయి ఉన్నాయి. కారులో పరిశీలించగా బ్యాగులో ఉన్న రవాణాశాఖకు సంబంధించిన రూ.20 లక్షల డీడీలతోపాటు డీవీడీ ప్లేయర్ చోరీ అయ్యాయి. బాధితుడి సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా గురువారం మధ్యాహ్నం అమర్‌నాథ్ కారులోంచి చోరీ అయిన బ్యాగ్‌ను అత్తాపూర్ మూసి బ్రిడ్జి వద్ద గుర్తించారు. బ్యాగ్‌లో డీడీలతో పాటు డీవీడీ ప్లేయర్ భద్రంగా ఉన్నట్లు ఎస్సై తెలిపారు. కాగా, తెలిసినవారే కారు అద్దాలు పగులగొట్టి దొంగిలించారా.? లేదా దొంగలా.. అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.



కారును పరిశీలిస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి



పగిలిపోయిన కారు అద్దాలు

డ్రగ్స్ కేసులో దక్షిణాఫ్రికా మహిళకు జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు: నిషేధిత మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న విదేశీ మహిళకు మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ. 40 వేల జరిమానా విధిస్తూ సైబరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... దక్షిణాఫ్రికా జోహానెస్‌బర్గ్‌కు చెందిన రమాలిబా హంగ్‌వాని 2015 జనవరి, 20న రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి ఖతార్ ఎయిర్‌వేస్ ద్వారా దోహాకు నిషేధిత మాదక ద్రవ్యాలను రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఇంటెలిజెన్స్ అధికారులు ఆమె లగేజీని తనిఖీ చేయగా ప్లాస్టిక్ సంచిలో తరలిస్తున్న 10 కేజీల ఎఫీడ్రైన్‌ను గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా హైదరాబాద్ నుంచి దోహాకు నిషేధిత మాదకద్రవ్యాన్ని రవాణా చేస్తున్నట్లు అంగీకరించింది. నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో అభియోగపత్రం నమోదు చేశారు. కేసు సాక్ష్యాధారాలను పరిశీలించిన సైబరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సునిత పై విధంగా తీర్పు చెప్పారు.

ముంచుకొచ్చిన మృత్యువు

- టైర్ పంక్చరై అదుపుతప్పిన కంటెయినర్
- ఇద్దరి దుర్మరణం
- మరో ముగ్గురికి గాయాలు



ఓఆర్ఆర్ పై బోల్తా పడిన కంటెయినర్



రాజేష్ మిశ్రా

కీసర: ఓఆర్ఆర్‌పై కంటెయినర్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. సీఐ సురేందర్‌గౌడ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నాగ్‌పూర్ నుంచి చెన్నైకు సిమెంట్ దిమ్మెల లోడ్‌తో వెళ్తున్న భారీ కంటెయినర్ యాద్గార్‌పల్లి గ్రామ సమీపంలో ఓఆర్ఆర్‌పై ముందు చక్రం పంక్చర్ కావడంతో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో కంటైనర్ వెనక కూర్చున్న రాజేష్ మిశ్రా(40), కాశీప్రసాద్(45)లపై సిమెంట్ దిమ్మెలు పడటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. డ్రైవర్ చంద్రకార్‌పటేల్, కంటెయినర్ క్యాబిన్‌లో కూర్చున్న అఖిలేష్, డ్రీశ్వర్ సరోజ్‌లకు స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని బాధితులను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. రాజేష్‌మిశ్రా, కాశీప్రసాద్ మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతులు లక్నోకు చెందిన వారిగా పోలీసులు తెలిపారు.

తప్పిన ప్రమాదం..



చక్రాలు ఊడిపోవడంతో నిలిచిన ఆర్టీసీ బస్సు

కేపీహెచ్‌బీకాలనీ: ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు ఊడిపోయి బయటకు రాగా డ్రైవర్ చాకచక్యంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే..గురువారం హయత్‌నగర్ 2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మియాపూర్ వెళుతుండగా కేపీహెచ్‌బీకాలనీ మెట్రో స్టేషన్ సమీపంలో వెనుక కుడివైపు ఉన్న రెండు చక్రాలు హౌసింగ్‌బోల్ట్ లాక్ ఊడిపోవడంతో బయటకు వచ్చాయి. దీంతో బస్సు తప్పడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ వెంటనే బస్సును వేగాన్ని నియంత్రించి రోడ్డుపైనే నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది.

కారు బోల్తా... డ్రైవర్ మృతి



జమాలుద్దీన్ మృతదేహం

ఘట్‌కేసర్‌టౌన్: అవుటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడటంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నల్గొండ జిల్లా టీఎంఆర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య వ్యక్తిగత పనుల నిమిత్తం హైదరాబాద్ వస్తుండగా లింగాపూర్ గ్రామం సమీపంలో అవుటర్‌పై నుంచి కారు బోల్తా పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ జమాలుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందగా, భిక్షమయ్య భార్య లక్ష్మమ్మ, కూతురు యశస్విని, అల్లుడు వేణుగోపాల్‌చారి, మనవరాలు సాన్వి గాయపడ్డారు. మృతుడి కుమారుడు ఫయాజుద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దాగని నిజం

ఆత్మహత్యాయత్నంతో హత్య వెలుగులోకి..



నాగరాజు మృతదేహం



ప్రధాన నిందితుడు కార్తీక్



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నరేష్

- గత నెల 31న కర్మన్‌ఘాట్‌లో కార్పెంటర్ హత్య కేసులో వీడిన మిస్టరీ
- స్నేహితుడి సహకారంతో భర్తను హత్యచేసిన భార్య
- చౌటుప్పల్‌లో మృతదేహం పారవేత
- సహకరించిన నాలుగో వ్యక్తి ఆత్మహత్యాయత్నం
- పోలీసుల అదుపులో నిందితులు

సాక్షి, సిటీబ్యూరో: గురువారం ఉదయం 8 గంటల ప్రాంతం... లాలాపేటలోని గడ్డిచేలో ఓ యువకుడు హఠాత్తుగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు... స్థానికుల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు... ప్రాథమిక విచారణ నేపథ్యంలో గత నెల 30న జరిగిన ఓ హత్య వెలుగులోకి వచ్చింది... ఆ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తే పోలీసుల భయంతో ఆత్మహత్యకు యత్నించాడు... ఈ కేసుకు సంబంధించి నలుగురు నిందితులను చౌటుప్పల్ పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు... దీంతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన యువకుడినీ వారికే అప్పగించనున్నారు.

ప్రియుడి సహకారంతో భర్త హత్య...

కర్మన్‌ఘాట్ ప్రాంతానికి చెందిన కార్పెంటర్ నాగరాజు జ్యోతి దంపతులు. వివాహానికి ముందు నుంచి జ్యోతికి నగరానికి చెందిన కార్తీక్ అనే యువకుడితో పరిచయం ఉండేది. భర్తతో కాపురం చేయడం ఇష్టం లేని ఆమెను నాగరాజు అడ్డుగా ఉన్నాడని భావించి భర్తను హతమార్చేందుకు కార్తీక్‌తో కలిసి పథకం వేసింది. ఈ నేపథ్యంలో గత నెల 30న జ్యోతి పథకం ప్రకారం తన భర్తకు నిద్రమాత్రలు ఇచ్చింది. ఆపై కార్తీక్‌ను ఇంటికి రప్పించింది. ఇద్దరూ కలిసి నాగరాజును హత్య చేశారు. పోలీసులకు చిక్కకూడదనే ఉద్దేశంతో మృతదేహాన్ని మాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు కార్తీక్ తన స్నేహితులైన దీపక్, యాసీన్‌లను రమ్మని కోరాడు. దీనికి యాసీన్‌తో పాటు అంగీకరించిన దీపక్ మరొకరిని తీసుకువెళ్లాలని భావించాడు

నరేష్‌ను తీసుకెళ్లిన దీపక్...

లాలాపేట లక్ష్మీనగర్‌కు చెందిన నరేష్‌తో (23) దీపక్‌కు పరిచయం ఉండటంతో మృతదేహం తరలింపు కోసం అతడి సహకారం తీసుకోవాలని దీపక్ భావించాడు. అదే రోజు లక్ష్మీనగర్‌కు వచ్చిన దీపక్ తనతో రావాలని, ఓ మృతదేహం తరలింపునకు సహకరించాలంటూ నరేష్‌ను కోరగా, అందుకు అతను నిరాకరించడంతో బయటకు వెళ్లి వద్దామంటూ చెప్పిన దీపక్ నరేష్‌ను తీసుకుని కర్మన్‌ఘాట్ చేరుకున్నాడు. అనంతరం ముగ్గురూ కలిసి కారులో మృతదేహాన్ని తీసుకువెళ్లి చౌటుప్పల్ జిల్లెలగూడ గుట్టల్లో పారవేసి తిరిగి వచ్చారు. 31న డెడ్‌బాడీని గుర్తించిన చౌటుప్పల్ పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తు చేపట్టిన చౌటుప్పల్ పోలీసులు మృతుడిని నాగరాజుగా గుర్తించి జ్యోతికి సమాచారం అందించారు. సాంకేతిక ఆధారాలను బట్టి నిందితుల్ని గుర్తించారు. బుధవారం మిగిలిన నిందితులతో పాటు దీపక్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన అతడి సోదరుడు ఆ రోజు నరేష్ కూడా దీపక్‌తో వెళ్లినట్లు గ్రహించాడు. దీంతో లక్ష్మీనగర్‌లోని నరేష్ ఇంటికి వెళ్లిన దీపక్ సోదరుడు అతడిని మందలించడమే గాక చేయి చేసుకున్నాడు. ఈ పరిణామంతో తనను కూడా పోలీసులు పట్టుకుంటారని భావించిన నరేష్ పోలీసులకు లొంగిపోవాలనుకున్నాడు. గురువారం ఉదయం '100'కు ఫోన్ చేసి తనకు ఓ హత్య విషయం తెలుసని, పోలీసులు చెప్పాలనుకుంటున్నానని, ఎలా చెప్పాలంటూ అడిగాడు. దీంతో స్థానిక పోలీసుస్టేషన్‌కు వెళ్ళాలని, లేదంటే చిరునామా చెప్తే తామే పోలీసులను పంపిస్తామన్నారు.

తొలుత తప్పుడు వివరాలు చెప్పినా...

తానే పోలీసుస్టేషన్‌కు వెళ్తానన్న నరేష్.. లాలాగూడ ఠాణాకు వెళ్లాలని భావించాడు. గడ్డిచేను వరకు చేరుకున్న అతను భయంతో తన వద్ద ఉన్న బ్లేడ్‌తో గొంతు కోసుకున్నాడు. దీనిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలికి చేరుకున్న వారు నరేష్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంలో నరేష్ మాట్లాడుతూ... గత నెల 30న తన స్నేహితుడు దీపక్ తనను తీసుకువెళ్లాడని, అతడు మరికొందరితో కలిసి హైటెక్ సిటీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే ఓ వ్యక్తి చంపినట్లు తెలిపారు. ఆపై తాము మృతదేహాన్ని నల్లగొండ చెరువులో పారవేశామన్నారు. మిగిలిన వాళ్ళు పోలీసులకు చిక్కడంతో తాను భయపడ్డానన్నాడు. ఈ విషయం విని కంగుతిన్న లాలాగూడ పోలీసులు మాదాపూర్ పోలీసుల్ని సంప్రదించినా ఫలితం దక్కలేదు.

దీపక్ కాల్ డిటేల్స్ పరిశీలించడంతో...

నరేష్ నోటి వెంట దీపక్ పేరు పదేపదే వస్తుండడంతో అతడి ఫోన్ నంబర్ సేకరించిన పోలీసులు కాల్ డిటేల్స్ ఆరా తీశారు. అందులో ఓ నంబర్‌తో ఎక్కువసార్లు సంప్రదింపులు ఉండడంతో ఆ నంబర్‌కు లాలాగూడ పోలీసులు కాల్ చేశారు. ఈ నేపథ్యంలోనే తాను చౌటుప్పల్ పోలీసు అధికారినంటూ చెప్పిన అవతలి వ్యక్తి నాగరాజు హత్య నుంచి దీపక్‌ను అదుపులోకి తీసుకోవడం వరకు వివరించారు. దీంతో అప్రమత్తమైన లాలాగూడ అధికారులు నరేష్ వివరాలను చౌటుప్పల్ పోలీసులకు అందించారు. గాంధీ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం అతడిని చౌటుప్పల్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం చౌటుప్పల్ పోలీసుల అదుపులో ఉన్న నిందితులను శుక్రవారం అరెస్టు ప్రకటించే అవకాశం ఉంది.

నిషేధిత వస్తువులు రవాణా చేస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ చైతన్య కుమార్

చాంద్రాయణగుట్ట: నిషేధిత గుట్కా, గంజాయి రవాణాలపై పార్సిల్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలని నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ చైతన్య కుమార్ అన్నారు. పార్సిల్ ఏజెన్సీలు, ప్రైవేట్ ట్రావెల్స్, ఆర్టీసీ, రైల్వే అధికారులతో పురానీహవేలీలోని తన కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఇటీవల కొందరు వ్యక్తులు నిషేధిత గుట్కా, గంజాయి తదితర వస్తువులను స్మార్ట్ ప్యాక్ రూపంలో ప్రైవేట్ ట్రావెల్స్, ఆర్టీసీ బస్సులు, రైళ్లు, పార్సిల్ ఏజెన్సీల ద్వారా రవాణా చేస్తున్నారన్నారు. గత నెల 29న రైలు ద్వారా కడపకు తరలిస్తున్న రూ.45 లక్షల విలువజేసే గుట్కాను పట్టుకున్నామని, ఇందులో సికింద్రాబాద్ బోయిగూడలోని సూపర్ ఎక్స్‌ప్రెస్ కార్గో, జుమేరాత్ బజారులోని కొండారెడ్డి పార్సిల్ సర్వీస్‌ల ప్రమేయం ఉన్నందున కేసులు నమోదు చేశామని, లైసెన్సులు రద్దు చేయనున్నట్లు తెలిపారు. ప్యాకింగ్‌లను సిబ్బంది పరిశీలించాకే రవాణా చేయాలని, లేని పక్షంలో వారిని బాధ్యులను చేస్తూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ అధికారుల చేతిలో ఉండాల్సిన రవాణా బుక్ సైతం దళారుల చేతిలో ఉన్నట్లు గుర్తించామన్నారు. పార్సిల్ ఏజెన్సీల నిర్వాహకులు కొందరు కమీషన్లకు ఆశపడి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్సిల్ ఏజెన్సీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ఎస్.మోహన్ కుమార్, కె.మధుమోహన్ రెడ్డి, ఫలక్‌నుమా ఆర్టీసీ డీఎం సమీరా ఆఫ్రీన్, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సాక్షి, సిటీబ్యూరో: సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో శుక్రవారం జరుగనున్న తెలంగాణ స్టేట్ అండ్ నేషనల్ ప్రేయర్ డే కార్యక్రమం నేపథ్యంలో ఆ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ నగర పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి రాత్రి వరకు అమలులో ఉండే వీటిని వాహనచోదకులు గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు వాహనాలు దిగడానికి, ఎక్కడానికి, వాటిని పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- వైఎంసీఏ వైపు నుంచి బేగంపేట వైపు వచ్చే వాహనాలు ఎస్పీ రోడ్‌లో అనుమతించరు. వీటిని క్లాక్‌టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా మళ్లిస్తారు.
- సీటీఓ చౌరస్తా నుంచి పెరేడ్‌గ్రౌండ్స్ వైపు ట్రాఫిక్ అనుమతించరు. వీటిని బాలంరాయ్, తాడ్‌బండ్, మస్తాన్ కేఫ్ మీదుగా పంపిస్తారు.
- టివోలీ వైపు నుంచి వచ్చే వాహనాలను ప్లాజా వైపు అనుమతించరు. వీటిని బ్రూక్‌బాండ్, సీటీఓ మీదుగా వైఎంసీఏ వైపు పంపిస్తారు.
- స్వీకార్–ఉప్‌కార్ వైపు నుంచి ఎస్పీహెచ్ వైపు వచ్చే వాహనాలను క్లాక్‌టవర్, వైఎంసీఏ మీదుగా పంపిస్తారు.
- ప్యాట్నీ నుంచి ఎస్పీహెచ్ వైపు వచ్చే వాహనాలను క్లాక్‌టవర్, ప్యారడైజ్ మీదుగా పంపిస్తారు.



ప్రత్యేకమీ పార్క్

- పూర్తయిన దివ్యాంగుల జాతీయ పార్క్
- నేడు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్
- ఆహ్లాదానికి పెద్దపీట
- ప్రత్యేక సౌకర్యాలతో అత్యాధునికంగా ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

కల సాకారమైంది. దివ్యాంగుల కోరిక నెరవేరింది. ప్రత్యేక సదుపాయాలతో దివ్యాంగుల జాతీయ పార్క్ రూపుదిద్దుకుంది. ఆహ్లాదానికి పెద్దపీట వేస్తూ మలక్‌పేట్ నల్లగొండ చౌరస్తాలో ఎకరం స్థలంలో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ పార్క్‌ను మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రారంభించనున్నారు.

చాదర్‌ఘాట్: దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా ఈ పార్క్‌ను తీర్చిదిద్దారు. 2010లో వికలాంగుల పోరాట సమితి (ఫెడ్–ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఫర్ ది డిసెబుల్ సంస్థ) దివ్యాంగులకు జాతీయ పార్క్ నిర్మించాలని అధికారులకు విజ్ఞప్తి చేసింది. దీనికి జీహెచ్‌ఎంసీ పాలకమండలి ఆమోదముద్ర వేయగా, అదే సంవత్సరంలో అప్పటి మేయర్ బండ కార్తీకరెడ్డి పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఆరు బ్లాక్‌లు


వచ్చదనానికి ప్రాధాన్యమిస్తూ మొత్తం ఆరు బ్లాకులుగా దీనిని నిర్మించారు. ఇందులో అడ్మిన్ బ్లాక్, ఆర్థో–సెన్సరీ బ్లాక్, థెరపీ బ్లాక్, అంఫీ థియేటర్ తదితర ఉన్నాయి. దివ్యాంగులకు స్ఫూర్తిదాతలైన లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్ విగ్రహాలు ఇక్కడ ఏర్పాటు చేశారు. 23 రకాల మొక్కలతో సుందరీకరణ పనులు చేపట్టారు. ఔషధ మొక్కలు, తులసీ, నిమ్మ కలబంధ తదితర పెంచుతున్నారు. పార్క్ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ 3శాతం నిధులు భరిస్తే, మిగతా మొత్తం కేంద్రం కేటాయించింది. ప్రత్యేక సదుపాయాలతో అత్యాధునికంగా పార్క్‌ను నిర్మించినందుకు దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


అంఫీ థియేటర్


లూయిస్ బ్రెయిలీ విగ్రహం

అత్యాధునిక పరికరాలు...

అంగవైకల్యం, బుద్ధిమాంద్యం, అంధత్వం, మాట, వినికిడి లోపమున్న 15ఏళ్ల లోపు దివ్యాంగులకు బోధనా పరంగా చికిత్స అందించి, వారిలో కొంత మార్పు తీసుకొచ్చేందుకు సుమారు రూ.35 లక్షల వ్యయంతో ఆధునిక పరికరాలు సమకూర్చారు. బ్రెయిలీ యూనిట్‌కు దాదాపు రూ.8 లక్షల వ్యయంతో ప్రింటెడ్ పుస్తకాలు, ఇతర సౌకర్యాలు కల్పించారు.



కంటి పరీక్ష, ఫిజియోథెరపీ పరికరాలు

సౌకర్యాలివీ...

అడ్మిన్ బ్లాక్

పార్క్ పాలకమండలి కోసం అడ్మిన్ బ్లాక్ నిర్మించారు. పార్క్‌లో సౌకర్యాల కల్పన, ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం తదితర బాధ్యతలు పాలకమండలి నిర్వర్తిస్తుంది. ఇందులో వికలాంగుల కో–ఆర్డినేటర్, పునరావాస నిపుణులు, థెరఫిస్ట్ తదితరులు ఉంటారు.

ఆర్థో–సెన్సరీ బ్లాక్

మానసిక రుగ్మత, వినికిడి లోపం, దృష్టి లోపం, తీవ్ర వైకల్యం, బహుళ వైకల్యమున్న వారికి సలహాలు, సూచనలిచ్చే నిపుణులు ఇక్కడ అందుబాటులో ఉంటారు.

థెరపీ బ్లాక్

అంగవైకల్యాన్ని తగ్గించేందుకు, నియంత్రణలో ఉంచేందుకు థెరపీ బ్లాక్ ఏర్పాటు చేశారు. అంధులకు సంబంధించిన వ్యాయామ పరికరాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి.

అంఫీ థియేటర్

సభలు, సమావేశాల కోసం అ ంఫీ థియేటర్ నిర్మించారు. ఇక్కడ వికలాంగుల ప్రతిభ, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆత్మస్థైర్యాన్ని, మనోధైర్యాన్ని పెంపొందించే చిత్రాలు ప్రదర్శిస్తారు. డ్రెస్సింగ్ రూమ్, వెయిటింగ్ రూమ్, ప్రత్యేక సీటింగ్ సౌకర్యాలు ఇందులో ఉన్నాయి.

టాయ్‌లెట్స్ బ్లాక్

పార్క్‌కు వచ్చే వికలాంగులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలతో టాయ్‌లెట్స్ బ్లాక్ నిర్మించారు.

విద్యార్థులకు వరం.. విద్యాలక్ష్మి

- బ్యాంకు రుణాలు అందించేందుకు ప్రత్యేక పోర్టల్
- ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం



వెబ్‌సైట్: www.vidyalakshmi.co.in



బంజారాహిల్స్: ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. అలాంటి వారికి చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'విద్యాలక్ష్మి' పేరుతో ప్రత్యేక పోర్టల్‌ను ప్రవేశపెట్టింది. విద్యార్థులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే కంప్యూటర్లో విద్యాలక్ష్మి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని తమకు నచ్చిన బ్యాంకు నుంచి రుణం పొందే అవకాశాన్ని కల్పించింది. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ఇటీవల విద్యాలక్ష్మి పోర్టల్‌ను ప్రారంభించారు. కేంద్ర మానవ వనరుల శాఖ, భారతీయ బ్యాంకుల సంఘం పర్యవేక్షిస్తున్నాయి. విద్యా రుణాలు అందించే మొదటి పోర్టల్‌గా ఇది గుర్తింపు పొందింది.

దరఖాస్తు ఇలా..

కంప్యూటర్‌లో విద్యాలక్ష్మి వెబ్‌సైట్‌ను తెరిచిన తర్వాత అందులో మూడు బాక్సులు కనిపిస్తాయి. వీటిలో రిజిస్టర్ బాక్సుపై క్లిక్ చేస్తే దరఖాస్తు పత్రం వస్తుంది. దీనిలో వివరాలు నింపితే యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వస్తుంది. వాటి సహాయంతో రెండో బాక్సుపై క్లిక్ చేసి వివరాలు నింపాలి. అనంతరం మూడో బాక్సుపై క్లిక్ చేసి అందులో ఉన్న బ్యాంకును ఎంపిక చేసుకొని దరఖాస్తును సమర్పించాలి. ఈ దరఖాస్తుతోనే పలు బ్యాంకులను సంప్రదించే అవకాశం ఉంది. ఈ వెబ్‌సైట్ ద్వారా 42 బ్యాంకుల నుంచి 84 రకాల కోర్సులకు రుణాలు పొందవచ్చు.

నిబంధనలు ఇవీ..

విద్యా రుణం అందించే బ్యాంకుల నిబంధనల మేరకు విద్యార్థులు తమ అర్హత, ధ్రువీకరణ పత్రాలను అందజేయాలి. పాఠశాల, కళాశాల స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన మార్కుల జాబితా జిరాక్స్ కాపీ, విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఫొటోలు, కోరుకుంటున్న విద్యకు అర్హత సాధించిన ర్యాంక్ కార్డు, ప్రవేశపత్రం, గతంలో స్కాలర్‌షిప్ పొంది ఉంటే వాటి పత్రాలు, విద్యాసంస్థ వివరాలు, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఉన్నత విద్యనందించే విద్యా సంస్థ సూచించిన కోర్సు ఫీజు వివరాలు ఇవ్వాలి. అలాగే విద్యార్థి తల్లిదండ్రులు ఉద్యోగులైతే వారి వేతన ధ్రువీకరణ పత్రం, ఆదాయ పన్ను చెల్లింపు పత్రాలు, ఆరు మాసాల కాలానికి బ్యాంకు ఖాతాల వివరాలు, రుణానికి హామీగా అందించే ఆస్తి వివరాల పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ జిరాక్స్ పత్రాలు అందజేయాలి.

క్వాయిష్.. జోష్



ప్రసిద్ధ ఫ్యాషన్ ఉత్పత్తుల ప్రదర్శన క్వాయిష్‌ను బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణా హోటల్‌లో మిస్ ఆంధ్రప్రదేశ్ సృష్టి వ్యాకరణం గురువారం ప్రారంభించారు. డిజైనర్ దుస్తులు, యాక్ససరీస్, అలంకరణ వస్తువులు కొలువుదీరిన ఈ ప్రదర్శన మూడు రోజులు కొనసాగుతుందని నిర్వాహకులు అర్చనా దాల్మియా, నమితా కనోడియా, వనితా కనోడియా, సవితా బన్సాల్, రీతూ దాల్మియా తెలిపారు.

– సాక్షి, సిటీబ్యూరో



సంప్రదాయానికి ప్రాధాన్యమిచ్చే హైదరాబాద్ ఫ్యాషన్ హబ్‌గా మారింది. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్లు సైతం ఇక్కడ స్టోర్స్ తెరిచేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ ఆసిఫ్ మర్చంట్ కూడా ఇటీవల 'హై ఫ్యాషన్ ఇంటర్నేషనల్ కౌచర్ స్టోర్'ను సిటీలో ప్రారంభించారు. ఎంతోమంది మోడల్స్‌ను తీర్చిదిద్దిన ఆయన ఫ్యాషన్ రంగంలో వస్తున్న మార్పులపై 'సాక్షి'తో మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే...

– సాక్షి, సిటీబ్యూరో

ఫ్యాషన్ ప్రయోగం

- నగరం ఫ్యాషన్ హబ్
- ఇంటర్నేషనల్ టేస్ట్ ఉంది
- ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ ఆసిఫ్ మర్చంట్

హైదరాబాద్‌లో బ్రాండెడ్ కార్లు, ఇంటర్నేషనల్ స్టోర్స్ చూస్తే ఎవరికైనా తెలుస్తుంది ఈ సిటీకి అంతర్జాతీయ అభిరుచి ఉందని. ఇక్కడి వారు దుస్తుల విషయంలో ప్రయోగాలు చేస్తుంటారు. గతంలో ఇక్కడ అనేక సార్లు ఫ్యాషన్ షోలు చేశాను. అందుకే ముంబై, దుబాయ్ తర్వాత సౌత్‌లో నా ఫ్యాషన్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాను.

ఇంజినీర్ టు డిజైనర్

నా స్వస్థలం ముంబై. సివిల్ ఇంజినీరింగ్ చదివాను. ఇంజినీర్‌కి, ఫ్యాషన్ డిజైనర్‌కి ఇమాజినేషన్, క్రియేషన్ ఉంటాయి. నాకు ఐదుగురు సిస్టర్స్. ఓ సోదరి తన దుస్తులు ఆమే కుట్టుకునేది. అలా చిన్నప్పటి నుంచి డిజైన్ చేయడం, కటింగ్, స్టిచ్చింగ్ చేయడం గమనించేవాణ్ని. అది రాను రాను మరింత పెరిగింది. ఇంజినీరింగ్ పూర్తయ్యే సమయానికి 300 దుస్తులు తయారు చేయమని ఓ ఆర్డర్ వచ్చింది. లండన్ ప్రదర్శనలో అవి బాగా అమ్ముడయ్యాయి. దాంతో నమ్మకం పెరిగింది. ఉద్యోగం చేయాల్సిన అవసరం లేకపోయింది.

ఇండియా దూసుకెళ్తోంది..

నేను కెరీర్ మొదలెట్టినప్పుడు ఫ్యాషన్ డిజైనింగ్ రంగం ఇంతగా లేదు. ఫ్యాషన్‌కి సంబంధించిన చదువుల్లేవు. ఈ రంగంలో వస్తున్న విజయాలు, ఆదాయంతో ఇండియన్ ఫ్యాషన్ రంగం దూసుకెళ్తోంది. ఫ్యాషన్ కాలేజీలు, స్టూడియోలు వస్తున్నాయి. పిల్లలు ఫ్యాషన్ డిజైనర్ అవుతానని ధైర్యంగా చెబుతున్నారు. నేను వచ్చినప్పుడు ఇవన్నీ లేవు. ఫ్యాషన్ రంగంలో ఉన్న చాలా మందితో కలిసి పనిచేసి, వారి అనుభవం నుంచి ఒక్కొక్కటిగా నేర్చుకున్నాను.

ఓపికే విజయం..

అయితే ఈ రంగంలోకి వస్తున్న నేటి తరానికి ఓపిక ఉండడం లేదు. అన్నింటికీ ఇంటర్నెట్ ఉంది. అప్పుడు మాకు కంప్యూటర్ కూడా లేదు. ఇంత దూరం రావడానికి 20 ఏళ్లు పట్టింది. ఈ రోజుల్లో 20 నెలల్లో సాధించాలనుకుంటున్నారు. ఎదగడంలో తొందరొద్దు. మన పని మాట్లాడాలి. ఎంత త్వరగా పేరు వస్తే అంత త్వరగా పోతుందని గుర్తెరిగి నడుచుకోవాలి.

అవే స్ఫూర్తి..

నా డిజైన్లకు స్ఫూర్తి ప్రకృతి. నా చుట్టూ ఉండే మనుషులు. రోడ్డు మీద బెగ్గర్ కూడా కొన్ని సార్లు మనకు స్ఫూర్తి కలిగించొచ్చు. సంప్రదాయ దుస్తులను ట్విస్ట్ చేసి మరింత ఫ్యాషనబుల్‌గా యువతకు అందించే ప్రయత్నం చేస్తున్నాను.


ఆసిఫ్ మర్చంట్

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?




నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.


పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.

అంకెలు కలపండి రంగులు వేయండి





ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఇక సేక'రణ'మే!

18 ఫ్లైఓవర్ల నిర్మాణం.. రెండేళ్ల లక్ష్యం

సాక్షి, సిటీబ్యూరో: ఎస్సార్డీపీలో భాగంగా చేపట్టే రహదారుల విస్తరణ, 18 ఫ్లై ఓవర్ల నిర్మాణం కోసం భారీస్థాయిలో (2,554) ఆస్తుల సేకరించేందుకు అధికారులు ముందుకు కదులుతున్నారు. ఇప్పటికే ఎక్కడ ఏయే ఆస్తులు, భవనాలు తీసుకోవాలో నివేదికలు సిద్ధం చేశారు. అయితే వీటిని ఇచ్చేందుకు వాటి యజమానులు ఎంతవరకు అంగీకరిస్తారనేది పెద్ద ప్రశ్న. ప్రధాన రహదారుల పక్కన ఉన్న విలువైన ఆస్తులను ఇచ్చేందుకు సంబంధిత యజమానుల్ని ఒప్పించాలి. లేకుంటే భూసేకరణ చట్టాన్ని ప్రయోగించాలి. చట్టాన్ని ప్రయోగిస్తే జాప్యానికి అవకాశం ఉంది. కొందరు కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో వీలైనంత మేర యజమానుల్ని ఒప్పించేందుకే అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీంతోపాటు, జీహెచ్ఎంసీ ఖజానాపై ఎక్కువ ఆర్థిక భారం పడకుండా 'టీడీఆర్'(ఆస్తి బదిలీ హక్కు) అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా నచ్చజెప్పాలని యోచిస్తున్నారు. ఇటీవలే ప్రభుత్వం టీడీఆర్ విలువను పెంచింది. ఈ సేకరణలో ఆస్తులు కోల్పోయే వారికి వారు కోల్పోయిన ప్లాట్ ఏరియాకు బదులు వేరే ప్రాంతంలో 400 శాతం ఏరియా భూబదలాయింపు హక్కును కల్పిస్తూ ఇటీవలే జీవో జారీ చేసింది. దీంతోపాటు అదనంగా రెండు అంతస్తులు నిర్మించుకునేందుకు అనుమతించింది. ఈ హక్కును ఇతరులకు విక్రయించుకునేందుకూ అవకాశమిచ్చింది. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరితంగా ఆస్తుల సేకరణకు టౌన్ ప్లానింగ్ విభాగం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

మూడునెలల లక్ష్యంలో భాగంగా సేకరించాల్సిన ఆస్తుల వివరాలు..

ప్రాజెక్టు	సేకరించాల్సినవి	అంగీకరించినవారరు
1.చర్లపల్లి ఆర్వోబీ	34	4
2. ఎల్బీనగర్ జంక్షన్(ఎస్సార్డీపీ)	54	1
3. బైరామల్‌గూడ జంక్షన్(ఎస్సార్డీపీ)	57	0
4. కామినేని జంక్షన్	26	0
5.కొత్తపేట–నాగోల్ జంక్షన్	216	20
6.బహదూర్‌పురా(ఎస్సార్డీపీ)	45	9
7.రోడ్‌నెంబర్ 45	141	0
8.నారాయణమ్మ కాలేజి–గచ్చిబౌలి	144	3
9.ఓల్డ్ బాంబే రోడ్ – విప్రో	164	0
10. ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ– జడ్‌టీసీ రోడ్	46	1
11.బోట్స్‌క్లబ్– కవాడిగూడ	90	9

- ఇంతవరకు బోట్స్‌క్లబ్–కవాడిగూడ మార్గంలో రెండు ఆస్తులను, నారాయమ్మ కాలేజీ– గచ్చిబౌలి మార్గంలో 18 ఆస్తుల్ని మాత్రమే సేకరించారు.

ర్యాంకింగ్‌లు.. ప్రోత్సాహకాలు..

తక్కువ సమయంలో ఎక్కువ ఆస్తుల్ని సేకరించే అధికారులకు మంచి ర్యాంకింగ్‌తోపాటు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకూ జీహెచ్ఎంసీ సిద్ధమైంది. వీటితోపాటు రాబోయే మూడు నెలల్లో సేకరించాల్సిన ఆస్తుల లక్ష్యాన్నీ నిర్దేశించింది. సేకరించాల్సిన మొత్తం ఆస్తుల్లో తమ ఆస్తుల్ని అభివృద్ధి పథకాలకు ఇచ్చేందుకు ఇప్పటి దాకా 1,161 మంది అంగీకరించారు. వారికి తగిన నష్టపరిహారం, టీడీఆర్‌కు ముందుకొచ్చే వారికి టీడీఆర్ హక్కులు కల్పిస్తూ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మార్చి నెలాఖరులోగా 752 ఆస్తుల్ని సేకరించాలనే లక్ష్యాన్ని విధించారు. ఆ దిశగా టౌన్‌ప్లానింగ్ అధికారులు సాగుతున్నారు. ఈ సంవత్సరం తమ ప్రధాన లక్ష్యం అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన ఆస్తుల సేకరణే అని చీఫ్ సిటీ ప్లానర్ ఎస్.దేవేందర్ రెడ్డి చెప్పారు. భవన నిర్మాణ అనుమతులన్నీ ఆన్‌లైన్ జారీ, ఐదంతస్తుల అనుమతుల అధికారం జోన్లకే బదిలీ చేయడంతో ప్రధాన కార్యాలయ అధికారులు ఆస్తుల సేకరణలోనే నిమగ్నం కానున్నారు.

ఆస్తులు సేకరించాల్సిన ప్రాంతాలు ఇవే..

ఉప్పల్ జంక్షన్–నల్లచెరువు వరకు 183 ఆస్తులు, హబీబ్‌నగర్–రక్షాపురం 49 ఆస్తులు, బాలాపూర్ జంక్షన్–డీఆర్‌డీఎల్ 124, హిమ్మత్‌పురా– చందూలాల్ బారాదరి జంక్షన్ 139, బహదూర్‌పురా ఎస్సార్డీపీకి 45, గుడిమల్కాపూర్ జంక్షన్–లక్ష్మీనగర్ 26, గోల్నాక–అంబర్‌పేట వయా 6 నెం. 281 ఆస్తులు, బోరబండ పంకా బస్టాప్– హైటెక్‌హోటల్ 200, మాదాపూర్ మెగాహిల్స్ లింక్ రోడ్డులో 17, మూసాపేట క్రాస్‌రోడ్– కైతలాపూర్ 144, బాలానగర్‌రోడ్–నర్సాపూర్ ఫ్లై ఓవర్‌కు 230, లాలాపేట ఫ్లై ఓవర్–మౌలాలి ఫ్లై ఓవర్ 145 ఆస్తుల్ని సేకరించాల్సి ఉంది.

మంద కృష్ణపై జబర్దస్తీ ఏంటి?: వీహెచ్



చంచల్‌గూడ: తెలంగాణ ఉద్యమానికి ఎన్ని ఇబ్బందులు కలిగినా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క కేసు కూడా పెట్టలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను గురువారం ఆయన ములాఖత్‌లో కలిశారు. ఈ సందర్భంగా జైలు వద్ద మీడియాతో వీహెచ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ డిక్టేటర్‌లా వ్యవహరిస్తున్నారన్నారు. వర్గీకరణ ఉద్యమం ఈనాటిది కాదని, కృష్ణను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఉద్యమాలతో కేసీఆర్ ప్రభుత్వం పడిపోతుందనే భయంతో అణచివేత ధోరణి కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ తొక్కి ఉంటే కేసీఆర్ సీఎం, అతని కుటుంబ సభ్యులు మంత్రులు అయ్యుండేవారా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం హరిజనులను అనగదొక్కుతుందన్నారు. ఇటీవల జరిగినవి తెలుగు మహాసభలు కావని, అవి కేవలం టీఆర్ఎస్ మహాసభలని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రుల భజన చేస్తున్న సినీనటుడు పవన్‌కల్యాణ్, మాదిగల సమస్యలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. జైల్లో దీక్ష కొనసాగిస్తున్నట్లు మంద కృష్ణ చెప్పినట్లు తెలిపారు.

ఎల్బీనగర్ నియోజకవర్గానికి దాహార్తి దూరం

నేడు ఏడు భారీ రిజర్వాయర్ల ప్రారంభం

సాక్షి,సిటీబ్యూరో: హడ్కో నిధులతో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో జలమండలి నిర్మించిన ఏడు భారీ స్టోరేజీ రిజర్వాయర్లను మున్సిపల్ మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రారంభించనున్నారు. సాహెబ్‌నగర్, వైదేహీనగర్, వనస్థలిపురం, రైతుబజార్, ఆటోనగర్ ప్రాంతాల్లో వీటిని నిర్మించారు. కాగా మంత్రి సాహెబ్‌నగర్‌లోని రిజర్వాయర్‌ను ప్రారంభిస్తారు. ఈ రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో సుమారు మూడు లక్షలమందికి దాహార్తి సమూలంగా దూరం కానుంది. కాగా జలమండలికి హడ్కో సంస్థ మంజూరు చేసిన రూ.1900 కోట్ల నిధులతో గ్రేటర్ శివారు మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో 54 భారీ స్టోరేజీ రిజర్వాయర్లు, మరో 1800 కి.మీ మేర పైపులైన్లను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఇప్పటికే 35 రిజర్వాయర్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మిగతావి ఈ ఏడాది ఏప్రిల్‌లోగా అందుబాటులోకి రానున్నాయి. వీటి పరిధిలో నూతనంగా 1.5 లక్షల నల్లా కనెక్షన్లు మంజూరు చేయడం ద్వారా 11 శివారు మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో 30 లక్షల మందికి దాహార్తి తీరుతుందని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దానకిశోర్ తెలిపారు.

పెగ్గుబాబులు పరార్!

డ్రంకన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కి 'అజ్ఞాతం'లోకి..

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్‌లో మందుబాబుల పని పడుతుంటే.. చిక్కినవారు పోలీసుకుల చుక్కలు చూపెడుతున్నారు. స్పెషల్ డ్రైవ్‌లో పట్టుపడిన పెగ్గుబాబులు స్పాట్‌లో వాహనాన్ని వదిలేసి.. వారంరోజుల్లో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. దీనికి కుటుంబ సభ్యులతో సహా హాజరు కావాలి. తర్వాత కోర్టులో శిక్ష.. వీటి నుంచి తప్పించుకునేందుకు పట్టుబడ్డవారు వాహనాన్ని పోలీసుల వద్దే వదిలేసి మళ్లీ రావడం లేదు. గతేడాది నవంబర్ వరకు సిటీ పోలీసుల నిర్వహించిన స్పెషల్ డ్రైవ్స్‌లో 17,265 మంది మందుబాబులు వాహనాలు నడుపుతూ చిక్కారు. వీరిలో కుటుంబీకులు/సంరక్షకుల పర్యవేక్షణలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో (టీటీఐ) కౌన్సిలింగ్ హాజరైన వారిని కోర్టుల్లో హాజరుపరగా.. 3,803 మందికి జైలు శిక్ష పడింది.

ఆ రెండు భయాల నేపథ్యంలో..

స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడిన 'నిషా'చరులు సాధారణంగా ఆ తరువాతి వారంలో టీటీఐలో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలి. ఈ 'కార్యక్రమానికి' వారితో పాటు కుటుంబంలో ఎవరో ఒకరిని తీసుకురావాలి. వివాహితులు భార్య, అవివాహితులు తల్లిదండ్రులు, సోదరుడు, సంరక్షకులతో కలిసి హాజరుకావాలి. మందుబాబుల్లో చాలా మంది విషయం కుటుంబీకులకు తెలియడానికి ఇష్టపడక కౌన్సెలింగ్‌కు హాజరుకావడం లేదు. ఈ అంశంలో సమస్య లేని వారికి కోర్టు భయం పట్టుకుంటోంది. కౌన్సెలింగ్ తర్వాత ట్రాఫిక్ పోలీసులు సదరు మందుబాబును కోర్టులో హాజరు పరుస్తారు. పట్టుబడిన సమయంలో వారు తీసుకున్న మద్యం మోతాదును బట్టి న్యాయస్థానం వీరికి జైలు శిక్షలు సైతం విధించే ఆస్కారం ఉంది. దీనికి భయపడుతున్న మరి కొందరు ట్రాఫిక్ పోలీసులకు 'దూరంగా' ఉంటున్నారు.

వారి 'ఆధార్' సరిపోవాల్సిందే..

కౌన్సెలింగ్‌కు హాజరుకావడంతో కొందరు మందుబాబులు తెలివిగా వ్యవహరిస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. స్నేహితులు, పరిచయస్తుల్ని తమ కుటుంబికులుగా చూపిస్తూ కౌన్సెలింగ్‌కు వస్తున్నారు. ఇలాంటి వారికి చెక్ చెప్పడానికి ట్రాఫిక్ పోలీసుల ఆధార్ కార్డు తప్పనిసరి చేస్తున్నారు. 'నిషా'చరుడితో పాటు అతడితో వచ్చిన వారి ఆధార్ వివరాలను సరి చూస్తున్నారు. దీంతో మరికొందరు మందుబాబులు కౌన్సెలింగ్‌కు రావడం లేదు. ఈ కారణాల నేపథ్యంలో నగరంలోని 25 ట్రాఫిక్ పోలీసుస్టేషన్ల పరిధిలో అనేక వాహనాలు పేరుకుపోతున్నాయి. వీటిని సంరక్షించడం పోలీసులకు తలకు మించిన భారంగా మారుతోంది. అలాగని కౌన్సెలింగ్ లేకుండా నేరుగా కోర్టుకు తరలిస్తే న్యాయమూర్తులు ఉపేక్షించని పరిస్థితులు ఉన్నాయి. ఇలా గత ఏడాది నవంబర్ వరకు 17,265 మంది 'నిషా'చరులు పోలీసులకు చిక్కగా.. 2,500 మంది కౌన్సెలింగ్‌కు రాకుండా వాహనాలను వదిలేశారు.

'150' దాటితే జైలే..

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ అనలైజర్ల ద్వారా పరీక్షించి గుర్తిస్తారు. బ్లడ్ ఆల్కహాల్ కౌంట్ (బీఏసీ) '30 ఎంజీ ఇన్ 100 ఎంఎల్ బ్లడ్' కంటే ఎక్కువ ఉంటేనే ట్రాఫిక్ పోలీసులు పట్టుకుంటారు. అంటే సదరు వ్యక్తి రక్తంలో ప్రతి 100 మిల్లీలీటర్లకు 30 మిల్లీగ్రాముల ఆల్కహాల్ ఉన్నట్లు లెక్క. ఈ బీఏసీ కౌంట్ 150 కంటే ఎక్కువ నమోదైతే కోర్టులు సీరియస్‌గా తీసుకుని.. ఒక రోజు నుంచి 15 రోజుల వరకు జైలు శిక్షలు విధిస్తున్నాయి. డిసెంబర్ 31న చిక్కిన ప్రదీప్‌కు ఈ కౌంట్ 178 వచ్చింది. దీంతో తనకు జైలు శిక్ష తప్పదనే భావన, మీడియా భయంతోనే అతడు 'అజ్ఞాతం'లో ఉండి ఉండచ్చని ట్రాఫిక్ పోలీసులు వ్యాఖ్యానిస్తున్నారు.

నాలుగేళ్లల్లో నమోదైన 'పెగ్గు' కేసులు..

ఏడాది	నమోదైనవి	జైలు శిక్ష పడింది	విధించిన జరిమానా
2014	14,246	2,490	రూ. 2,08,90,950
2015	16,633	2,940	రూ. 2,07,76,060
2016	17,375	7,510	రూ. 2,98,87,200
2017(నవంబర్)	17,265	3,803	రూ. 2,16,28,600

నిర్ణీత సమయమంటూ లేదు..



డ్రంక్ డ్రైవింగ్ తనిఖీల్లో చిక్కిన వారి నుంచి తక్షణం వాహనం స్వాధీనం చేసుకుంటాం. గరిష్టంగా వారం రోజుల్లో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని చెబుతాం. ఇది ముగిసిన తర్వాతే కోర్టుకు తరలిస్తాం. అయితే అవసరమైతే ఈ గడువును పొడిగించుకోవచ్చు. తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తి ఇన్ని రోజుల్లో కౌన్సెలింగ్ కచ్చితంగా కావాలనే నిబంధన ఏదీ చట్టంలో లేదు. దీంతో అనేక వాహనాలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్లలో పేరుకుపోతున్నాయి. గరిష్టంగా ఆరు నెలల నుంచి ఏడాది పాటు వేచి చూసిన తర్వాత సదరు వ్యక్తి కౌన్సెలింగ్‌కు హాజరుకాకపోతే అప్పుడు న్యాయస్థానంలో అతడిపై చార్జ్‌షీట్ దాఖలు చేస్తాం. కోర్టు వారెంట్ జారీ చేస్తే దాని ఆధారంగా సదరు వ్యక్తిని పట్టుకుని కోర్టుకు తరలిస్తాం.

– ఏవీ రంగనాథ్, సిటీ ట్రాఫిక్ డీసీపీ

సాక్షి 24|7
మేడ్చల్ జిల్లా
శుక్రవారం | జనవరి | 5 | 2018
14



సమగ్ర నివేదిక ఇవ్వండి..

'సాక్షి' కథనంపై స్పందన

- 'పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయం' వార్తా కథనంపై కదిలిన రెవెన్యూ యంత్రాంగం
- జవహర్‌నగర్ గ్రామకంఠంలోని ఖాళీ స్థలాలను రీ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి ఆదేశాలు

జవహర్‌నగర్: సాక్షి దినపత్రికలో గత నెల 19న 'పేదలకోన్యాయం .. పెద్దలకో న్యాయం' శీర్షికన వెలువడిన కథనంపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి స్పందించారు. ఈ మేరకు కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో కాప్రా మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో పాటు నలుగురు వీఆర్‌వోలు, ఇద్దరు వీఆర్‌ఏలతో కలిసి జవహర్‌నగర్ గ్రామకంఠం పరిధిలోని రెడ్‌మార్క్ ఖాళీ స్థలాలను రీ సర్వే చేసి సమగ్ర సర్వే నివేదికను అందించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్, ఆర్ఐ చంద్రశేఖర్, సర్వేయర్ యాదగిరి, వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు గురువారం సీపీఐ కాలనీ, లక్ష్మినగర్, జ్యోతికాలనీ, బృందావన్ కాలనీలోని పార్ట్‌లో సర్వే ప్రారంభించారు. గెజిట్ 1998 ప్రకారం గ్రామకంఠం పరిధిలో గల ఖాళీ స్థలాలలను ప్రభుత్వ, ప్రజల అవసరాల కోసం వినియోగించాల్సి ఉంది. దీనిలో భాగంగా ఇటీవల జవహర్‌నగర్ గ్రామకంఠాన్ని 318 ఎకరాల్లో గుర్తించిన క్రమంలో 249 ఖాళీ స్థలాలను గుర్తించి రెడ్ మార్క్ పెట్టారు. దీంతో పలువురు బాధితులు తమ ఇండ్ల స్థలాలు రెడ్‌మార్క్‌లో ఉన్నాయని, తమకు న్యాయం చేయాలంటూ తహసీల్దార్ కార్యాలయంలో అర్జీలు పెట్టుకున్నారు. పేద ప్రజల ఇంటిస్థలాల అర్జీల అభ్యర్థనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన ఆదేశాల మేరకు రీ సర్వే చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్ధార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారం రోజుల్లో ఈ సర్వే పూర్తవుతుందని స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులకు సహకరించాలన్నారు. పేద ప్రజలకు న్యాయం చేసేందుకే సర్వే చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం పంచాయతీ పరిధిలో ప్రజల అవసరాల కోసం ప్రధాన రహదారిపై బాత్‌రూం కట్టడానికి గజం స్థలం కూడాలేకుండా పోయిందని పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. చాలా మంది వందల, వేల గజాల ప్రభుత్వ స్థలాలను తమ ఆధీనంలో పెట్టుకున్నారని, పూర్తి సమగ్ర సర్వే చేసి ప్రభుత్వ అవసరాల కోసం స్థలాలను గుర్తించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతాయని, మొదటి ప్రాధాన్యత స్థానికులకే ఇస్తామన్నారు. రెవెన్యూ అధికారులు ఆయా కాలనీలకు వచ్చినప్పుడు కోరారు. సర్వే అనంతరం పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.



వివరాలను సేకరిస్తున్న కాప్రా తహసీల్దార్

10లోగా అర్బన్ ఓటర్ల అభ్యంతరాలను పరిష్కరించాలి

కలెక్టర్ ఎంవీ రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో ఈఆర్‌ఓలు

కీసరటౌన్: అర్బన్ ప్రాంతంలోని నాలుగు నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణకు సంబంధిం చి, క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఈ నెల 10లో గా పరిష్కరించాలని కలెక్టర్ ఎంవీ రెడ్డి ఈఆర్‌ఓలకు సూచించారు. గురువారం ఓటర్ల జాబితా సవరణ, తొలగించిన ఓటర్ల పున: పరిశీలనపై కలెక్టరేట్ నుంచి ఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పున:పరిశీలనకు సంబంధించి అనుకో కుండా ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన వారి నుంచి ఫారం–6 దరఖాస్తులు స్వీకరించి తిరిగి వాటిని ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇష్టారీతిగా పేర్లను తొలగిస్తే అందుకు ఈఆర్‌ఓలదే బాధ్యత అన్నారు. 25న ఓటర్ల దినోత్సవం, 2–కే, 3కే, 5కే రన్ నిర్వహించాలని, నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులు పంపిణీ చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ ధర్మారెడ్డి, ఆర్డీవోలు హనుమంతరెడ్డి, మధుసూదన్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

15లోగా భూ రికార్డుల ప్రక్షాళన పూర్తికావాలి

- రెవెన్యూ యంత్రాంగం పని తీరు మెరుగు పడాలి
- ఆర్డీఓలు, తహసీల్దార్లతో కలెక్టర్ ఎంవీరెడ్డి సమీక్ష

సాక్షి,మేడ్చల్ జిల్లా: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియ ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎంవీరెడ్డి రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన ఆర్డీఓలు, తహసీల్దార్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఒత్తిడిలకు అతీతంగా వ్యవహారించాలని కోరారు. జిల్లాలో జరుగుతున్న సంఘటనల సమాచారం ముందస్తుగా వీర్వోలు.తహసీల్దార్లు నుంచి తనకు అందాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగులపై సరైన మానిటరింగ్ లేదని ఆర్డీఓలు, తహసీల్దార్లపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమాలు, ఆక్రమ లేఅవుట్లు ఆక్రమ ఇసుక మట్టి తవ్వకాలు రవాణాపై స్పందించని వీఆర్వోలు ,ఆర్ఐలపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. ఆక్రమణలో ఉన్న సీలింగ్, మిగులు భూముల క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ల నిలుపుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జేసీ ధర్మారెడ్డి, ఆర్డీఓలు మధుసూదన్, హనుమంతరెడ్డి, లా ఆఫీసర్ రామచంద్రారెడ్డి, 14 మండలాలకు చెందిన తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పరమేశ్వర్‌రెడ్డికి పదోన్నతి



పదోన్నతి పొందిన పరమేశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్న ఉద్యోగులు

కీసరటౌన్: రైతన్నల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు.గురువారం ఆయన మేడ్చల్ జిల్లా పశుసంవర్ధఖ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డికి పదోన్నతి రావడంతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా నియమితులయ్యారు. జిల్లా టీఎన్జీవో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి ప్రకాష్, సంజీవరెడ్డి, కార్యదర్శులు ప్రవీణ్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు రాజేష్, భగవాన్, బస్వరాజ్, సతీష్, సునీత తదితరులు ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

పరిశ్రమల ఉత్పత్తులపై ప్రణాళిక శాఖ సర్వే



సర్వేను పరిశీలిస్తున్న ప్రణాళిక శాఖ అధికారులు

కీసరటౌన్: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో గుర్తించిన పరిశ్రమల యాజమాన్యాల నుం చి నెల వారీగా పారిశ్రామిక ఉత్పత్తి, ఇతర వివరముల సేకరణకు, జిల్లా అర్ధ గణాంక శాఖ ఆధ్వర్యంలో సర్వే జరుగుతోంది. ఇందులో భాగంగా చర్లపల్లి పారిశ్రామికవాడలో జరుగుతున్న సర్వేను, గురువారం జిల్లా ప్రణాళిక శాఖ సహాయ సంచాలకులు ఎస్.నరేందర్ రెడ్డి, డీవైఎస్ఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

సాక్షి ఎరినా యూత్‌ఫెస్ట్ 2017



విజేతగా నిలిచిన శ్రీ చైతన్యజూనియర్ కళాశాల జట్టు

క్రికెట్ పోటీ విజేతల వివరాలు

మొదటి మ్యాచ్‌లో సీఎంఆర్‌సీఈటీ కళాశాల, ఎన్ఎస్ఆర్‌జీ కళాశాల జట్టుపై 43 పరుగుల తేడాతో విజయం సాధించింది. 63 పరుగులుతో ఆదిత్య మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో విజ్ఞాన్ జ్యోతి కళాశాల జట్టు ప్రతిభ డిగ్రీ కళాశాల జట్టుపై 10 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇక మూడో మ్యాచ్‌లో నారాయణ జూనియర్ కళాశాల జట్టు , హిట్స్ డిప్లొమో కళాశాల జట్టుపై 9 పరుగుల తేడాతో గెలుపొందింది. నాలుగో మ్యాచ్‌లో శ్రీ చైతన్యజూనియర్‌కళాశాల ,నారాయణ జూనియర్ కళాశాల జట్టుపై 48 పరుగుల తేడాతో గెలుపొందింది.



కీసర: క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు 'సాక్షి' నిర్వహిస్తున్న ఎరీనా యూత్ ఫెస్ట్ క్రీడాపోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. మేడ్చల్ జిల్లా కీసర మండలం భోగారం గ్రామంలోని హోలీమేరి ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో వివిధ కళాశాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయాకళాశాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు , హిట్స్ కళాశాల విద్యార్థులు ఆసక్తిగా క్రికెట్ పోటీలను తిలకించారు. కళాశాల డైరెక్టర్ పి. భాస్కర్‌రెడ్డి , డీన్ మురళీమోహన్, పార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మారావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, కళాశాల ఏఓ దుర్గాప్రసాద్ , శర్మ, తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు, ఫిజికల్‌డైరెక్టర్ శ్రీనివాస్‌రావు పోటీలను పర్యవేక్షించారు.



గెలుపొందిన నారాయణ జూనియర్ కళాశాల జట్టు

సంతోషంగా ఉంది



సాక్షి ఎరీనా క్రికెట్‌పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను బయట ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఇవి దోహదం చేస్తాయి.
– పవన్ క్రికెట్ క్రీడాకారుడు

మెలకువలు నేర్చుకున్నా



క్రికెట్‌లో రాణించేందుకు అవసరమైె మెలకువలను నేర్చుకున్నా. భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఉంది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సాక్షి చేస్తున్న కృషి అభినందనీయం.
– పవన్‌కుమార్ క్రికెట్ క్రీడాకారుడు

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



$\Rightarrow 3x+2 = 20 \Rightarrow x = 6$

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

$$\text{i.e. } (0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

$$\text{i.e. }\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e. }2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ
2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు
2) బద్దె పురుగులు 3) వానపాములు
4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్
3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా
3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి
3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్
3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం
2) పుష్ప లక్షణం 3) ఆవాసం
4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం
3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి
3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట
2) మొలస్కా 3) అనెలిడ
4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా
3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758
3) 1859 4) 1885

21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె
3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్
3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ
3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హర్వే, ఫలాడే
4) మాల్ఫిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి
3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి
3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్
3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర
3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

GEMINI

07.00 నాటు వైద్యం
07.20 సకల సిద్ధి
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 **పెళ్లైన కొత్తలో (సినిమా)**
11.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 శిరిడి సాయి
15.00 **శంఖం (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 జయ జయ వినాయక
20.00 మాతృదేవోభవ
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 బోల్ బేబీ బోల్ – సీజన్ 10
22.30 **పెళ్లైన కొత్తలో (సినిమా)**

maa

07.00 హరహర మహాదేవ
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 జానకి రాముడు
09.00 **ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 అగ్నిసాక్షి
13.00 కుంకుమ పువ్వు
13.30 చూపులు కలిసిన శుభవేళ
14.00 కార్తీకదీపం
14.30 **మల్లన్న (సినిమా)**
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 అగ్నిసాక్షి
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 కార్తీకదీపం
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 సుందరకాండ
21.30 పవిత్ర బంధం
22.00 నీలి కలువలు
22.30 **సింహా (సినిమా)**

Z తెలుగు

07.30 శుభోదయం
08.30 **కొత్త బంగారులోకం (సినిమా)**
11.30 వారెవా
12.00 గోల్డ్ రష్
13.00 బతుకు జట్కాబండి
14.00 గృహప్రవేశం
14.30 నా కోడలు బంగారం
15.00 సూర్యవంశం
15.30 కళ్యాణ వైభోగం
16.00 కొంచెం టచ్‌లో వుంటే చెప్తా – సీజన్ 3
17.00 జయ కృష్ణా ముకుంద మురారి
17.30 కుంకుమ భాగ్య
18.00 పక్కింటి అమ్మాయి
18.30 పున్నాగ
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 ఎవరే నువ్వు మోహిని
21.00 కళ్యాణ వైభోగం
21.30 ముత్యాల ముగ్గు
22.00 సూర్యవంశం
22.30 నా కోడలు బంగారం

STAR SPORTS 1

19.00 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
19.20 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: బెంగళూరు బ్లాస్టర్స్ వర్సెస్ నార్త్ ఈస్టన్ వారియర్స్ లైవ్

STAR SPORTS 2

13.50 ఐ–లీగ్ 2017/18: లైవ్
17.20 ఐ–లీగ్ 2017/18: లైవ్
19.30 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
19.50 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: జమ్షడ్‌పూర్ ఎఫ్‌సీ వర్సెస్ ముంబై సిటీ ఎఫ్‌సీ లైవ్
22.00 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: పోస్ట్ షో లైవ్

TEN 1

06.00 ఎడ్జ్ స్పోర్ట్స్: రౌండ్ 4 అస్సెన్ నెదర్‌ల్యాండ్స్ లైవ్
06.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: హోస్టన్ వర్సెస్ గోల్డెన్ స్టేట్ లైవ్
13.00 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్: లైవ్
14.00 ఇండియా టూర్ ఆఫ్ సౌతాఫ్రికా 2018: 1వ టెస్ట్ డే1 లైవ్
21.00 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్: లైవ్

SONY SIX

05.00 ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 2 లైవ్
13.30 కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: బ్రిస్బేన్ హీట్ వర్సెస్ పెర్త్ స్కార్చర్స్ లైవ్
19.00 కతర్ ఎక్సాన్‌మొబిల్ ఓపెన్ 2018: సెమీఫైనల్ లైవ్



టెన్‌-1
మ.02.00: ఇండియా టూర్ ఆఫ్ సౌతాఫ్రికా 2017/18: 1వ టెస్ట్ డే 1 లైవ్



సోనీ సిక్స్
ఉ.05.00: ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 2 లైవ్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఒక్క క్షణం: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.1.40, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.30, సా.4.35, రా.7.30, 10.35; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, సా.4.40, రా.10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.00, సా.4.15, రా.10.45; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.15, మ.2.10, రా.7.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, సా.4.20, రా.7.30; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.20, మ.1.45, రా.7.40; సినీపొలీస్ (అత్తాపూర్) మ.1.50, రా.7.40, 10.50; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.25, రా.10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.10, రా.10.10; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.00, 2.30, 6.00, 9.30; మల్లికార్జున (కూకట్‌పల్లి) మ.1.15, రా.8.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.1.45, రా.7.15; ప్రశాంత్ (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.15, సా.4.30, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.30, సా.5.15, రా.11.00; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; రాజ్యలక్ష్మి కాంప్లెక్స్ (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, సా.4.35, రా.7.35; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, సా.6.00; షెహన్‌షా (చింతల్) మ.2.45; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, సా.6.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.00, సా.4.30, రా.10.50; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.10, రా.7.20; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, సా.6.00;



హలో: అర్జున్ (కూకట్‌పల్లి) 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.40, సా.4.45, రా.7.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, సా.4.50, రా.7.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.50; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.45, రా.7.15, 10.00; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.40, రా.8.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) సా.4.15, రా.7.10; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.7.40, 10.15; సినీపొలీస్ (కూకట్‌పల్లి) సా.4.15; సినీపొలీస్ (అత్తాపూర్) మ.3.50; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.50, రా.7.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.10; జ్యోతి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.45, సా.6.30, రా.9.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.4.30; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; నాగేంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) ఉ.10.30, మ.1.10, రా.8.10, 10.45; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.40, రా.10.30; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.20, రా.8.10, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.45, రా.8.10; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.50; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.50, రా.7.40; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; షెహన్‌షా (చింతల్) మ.2.30, రా.9.30; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, రా.9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) సా.6.15;



2 కంట్రీస్: ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.30, రా.10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.30; జ్యోతి (ఐడీపీ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) సా.6.15, రా.9.45; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీనివాస (ఉప్పల్) మ.2.30, సా.6.30, రా.9.30; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; శివపార్వతి (కూకట్ పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్ నగర్) మ.2.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) రా.9.15; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00;



MCA (మిడిల్ క్లాస్ అబ్బాయి): ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.35, మ.1.40, రా.7.40, 10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, సా.4.40, రా.7.35, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.50, రా.7.20; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.30, మ.1.50, సా.4.40, రా.7.30, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.45, 10.45; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, రా.7.35, 10.15; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.15, రా.7.10, 10.10; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.45, మ.1.10, 3.55, రా.7.55, 10.15; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.12.55, సా.6.35, రా.9.30; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.15, రా.8.00, 10.30; మహేశ్వరి (మహేశ్వరం) 11.00, 2.00, 6.00, 9.00; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; మంజు (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.5.10, రా.8.00, 10.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.25, సా.4.20, రా.7.00; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, మ.2.40, సా.6.20, రా.9.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.15, మ.1.00, 3.45, సా.5.15, రా.8.35, 11.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.45, రా.7.35, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.35, సా.4.25, రా.7.45, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.50, రా.7.35, 10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, మ.1.10, సా.4.50, రా.7.55, 11.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, మ.1.40, రా.7.20, 10.35; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.30, సా.6.30; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; శ్రీలక్ష్మి (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మీకళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ ఉ.11.00, మ.2.00, రా.9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) 11.30, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.15, సా.6.15; శివరంజని (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత 11.15, 2.15, 6.00, 9.00; వెంకటేశ్వర సినీస్క్వేర్ (పటాన్‌చెరువు) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానా గ్రౌండ్స్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.40, 10.50; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 6.00, 9.15;

శ్రీ చిలుకురు బాలాజీ: దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 6.00, 9.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీనివాస (ఉప్పల్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) ఉ.11.30;

ప్రాజెక్ట్ జెడ్: లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.40; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) మ.2.15;

మాతంగి: అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) మ.2.30, సా.6.00, రా.9.00; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15;

అమెజాన్ ఓభీజాన్: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.40, సా.4.40; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00;

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: సప్తగిరి (చిక్కడపల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఇన్‌సైడియస్: ద లాస్ట్ కీ: శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00;

హిందీ



టైగర్ జిందా హై: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) రా.10.20; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.30, రా.7.40, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.35, రా.7.40, 10.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.30, మ.1.00, సా.4.30, రా.7.15; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.1.25, రా.7.00, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.35, సా.4.25, రా.10.20; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.1.30, రా.7.15, 10.30; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.1.15, సా.4.30, రా.7.45, 11.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.00, సా.4.45, రా.7.30, 11.00; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.50, రా.9.50; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10, మ.1.10, 1.55, సా.4.00, రా.7.30, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.10, 11.35, మ.12.55, సా.4.30, రా.7.15, 9.30, 10.00; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) ఉ.10.30, మ.1.35, సా.4.40, రా.7.45, 10.50; ప్రసాద్స్ లార్జ్ స్క్రీన్ సా.5.10, రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, మ.1.10, రా.7.35, 10.10; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.05, సా.4.00, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, 11.15, మ.2.20, సా.4.45, రా.7.05, 10.30; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.30, మ.1.15, సా.4.45, రా.7.25, 11.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.30, సా.4.30; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, మ.2.15, రా.9.15;

హిందీ

అమెజాన్ ఓబీజాన్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) రా.10.25; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.4.35; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.40; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.40; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) 12.00, 3.00, 7.00, 10.00; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) సా.6.00, రా.9.00;

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్:
రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15;

హసీనా: పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) ఉ.11.30, మ.2.30; ప్రియ (మల్లేపల్లి) మ.12.00, మ.3.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) ఉ.11.30, మ.2.30; యాదగిరి 11.30, 2.30, 6.00, 9.00;

ఇంగ్లిష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్:




బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00, సా.5.00, రా.7.40, 10.20; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.11.30, మ.2.00, సా.5.05, రా.10.00; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.10, మ.1.45, సా.4.35, రా.10.10; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.30, మ.2.10, సా.5.00, రా.10.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, మ.1.20, సా.4.50, రా.7.20, 10.50; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.20, మ.1.55, రా.7.45, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, మ.1.45, రా.7.15, 10.45; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.35, రా.11.00; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.10.00, మ.2.40; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.05, మ.1.45, రా.7.30, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.30, సా.4.25, రా.7.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.4.55, రా.7.50, 10.30;

పిచ్ పర్‌ఫెక్ట్ 3:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.55, సా.4.40, రా.10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.30; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) మ.12.05, సా.5.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.45, రా.10.30; సినీపోలీస్ (కూకట్‌పల్లి) సా.4.50; సినీపోలీస్ (అత్తాపూర్) మ.12.15, రా.8.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.30, రా.8.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.05, రా.8.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.30, రా.9.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.30, రా.8.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.12.25, 2.00, రా.8.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.1.55, రా.8.05; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.45, రా.9.30;

వండర్:
పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.10;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.5.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

ఆల్ ద మనీ ఇన్ ద వరల్డ్:



సినీపోలీస్ (అత్తాపూర్) సా.4.30, రా.10.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.10, మ.2.10, రా.7.40, 10.40; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ మ.2.35, రా.7.10, 10.20;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.10; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.4.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;

సెమీస్‌లో మహారాష్ట్ర, కర్ణాటక

జాతీయ కబడ్డీ చాంపియన్‌షిప్



మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ జట్ల మధ్య మ్యాచ్‌లోని దృశ్యం

సాక్షి, హైదరాబాద్: జాతీయ సీనియర్ కబడ్డీ టోర్నమెంట్‌లో మహారాష్ట్ర, కర్ణాటక జట్లు నిలకడగా రాణిస్తున్నాయి. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరుగుతోన్న ఈ టోర్నీలో ఈ జట్లు పురుషుల విభాగంలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లాయి. గురువారం జరిగిన మ్యాచ్‌ల్లో కర్ణాటక 51–31తో ఉత్తరాఖండ్‌పై గెలుపొందింది. విజేత జట్టులో నితీశ్, ప్రశాంత్ రాయ్ చెలరేగగా, ఉత్తరాఖండ్ తరఫున ప్రదీప్ ఆకట్టుకున్నాడు. మరో క్వార్టర్స్ మ్యాచ్‌లో మహారాష్ట్ర 44–36తో ఉత్తరప్రదేశ్‌పై విజయం సాధించింది. మహిళల విభాగంలో ఇండియన్ రైల్వేస్, పంజాబ్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్ జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి.

అంబుడ్స్‌మన్‌కు అపెక్స్ కౌన్సిల్ ఫిర్యాదు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) కార్యదర్శి శేష్ నారాయణ్ తీరును అపెక్స్ కౌన్సిల్ తప్పుబట్టింది. కౌన్సిల్ నిర్ణయాలను గౌరవించకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నట్లు పేర్కొంటూ రూపొందించిన చార్జ్‌షీట్‌ను అంబుడ్స్‌మన్‌కు అందజేసింది. బుధవారం సమావేశమైన అపెక్స్ కౌన్సిల్ డిసెంబర్ 14వ తేదీనే ఈ చార్జిషీట్‌ను శేష్ నారాయణ్‌కు పంపించామని తెలిపింది. దీనికి స్పందించకుండా శేష్ నారాయణ్ తమను అగౌరవపరుస్తున్నారని పేర్కొంటూ కౌన్సిల్ సభ్యులందరూ సంతకాలు చేసిన చార్జ్‌షీట్‌ను అంబుడ్స్‌మన్‌కు అందజేశారు. మరోవైపు విశాక–హెచ్‌సీఏ మధ్య కుదిరిన స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ఒప్పందం గత కార్యవర్గం హయాంలోనే రద్దు అయిన విషయాన్ని హెచ్‌సీఏ అధ్యక్షుడు జి. వివేకానంద గుర్తు చేశారు. దీంతో కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అనే అంశంతో తమకు సంబంధం లేదని పేర్కొన్నారు.



క్వార్టర్ ఫైనల్లో తెలంగాణ

జాతీయ త్రోబాల్ చాంపియన్‌షిప్

సాక్షి, హైదరాబాద్: జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య (ఎస్‌జీఎఫ్) జాతీయ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్లు ముందంజ వేశాయి. ఢిల్లీలో జరుగుతోన్న ఈ టోర్నీలో బాలబాలికల విభాగంలో క్వార్టర్స్‌కు చేరుకున్నాయి. గురువారం జరిగిన బాలుర తొలి మ్యాచ్‌లో తెలంగాణ 15–10, 15–16, 15–7తో పంజాబ్‌పై గెలుపొందగా, రెండో మ్యాచ్‌లో 15–2, 15–3తో సీబీఎస్‌ఈ జట్టును ఓడించింది. మరోవైపు బాలికల తొలి మ్యాచ్‌లో తెలంగాణ 15–4, 11–15, 15–11తో పంజాబ్‌పై విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో తెలంగాణ 15–4, 15–8తో విద్యాభారతి జట్టుపై గెలుపొంది తదుపరి రౌండ్‌కు అర్హత సాధించింది.

రాష్ట్ర ఫెన్సింగ్ జట్ల ప్రకటన

సాక్షి, హైదరాబాద్: జాతీయ జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర బాలబాలికల జట్లను గురువారం ప్రకటించారు. హకీంపేట్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్లకు ఎంపిక చేశారు. బాలుర జట్టుకు సీహెచ్ శివకుమార్, బాలికల జట్టుకు కావ్యశ్రీ కెప్టెన్లుగా ఎంపికయ్యారు. ఎల్. సందీప్ కుమార్ జాదవ్ మేనేజర్‌గా, పి. అనిల్ కుమార్ కోచ్‌లుగా వ్యవహరిస్తారు. ఈ జట్లు బెంగళూరులో ఈనెల 9 నుంచి 12 వరకు జరిగే జాతీయ జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటాయి.

జట్ల వివరాలు

బాలురు: ఎం. వీరబాబు, డి. చందు, నౌమన్, ఎం. పవన్ కల్యాణ్, వై. మురళి, వి. లోకేశ్ (రంగారెడ్డి), వి. సంజీవ్, సీహెచ్. శివ కుమార్ (మెదక్), ఎం. దయాకర్ (నల్లగొండ), ఎస్‌కే ఇమ్రాన్, ఎం. లక్ష్మీ నరసింహ (కరీంనగర్), ఎం. సురేశ్ (హైదరాబాద్).

బాలికలు: ఎస్‌కే ఫౌజియా, ఎం. సరిత, ఎ. శిరీష (నల్లగొండ), జి. శిరీష, వై. ఉమా మహేశ్వరి, బేబీ రెడ్డి (రంగారెడ్డి), ఇ. హరిణి (కరీంనగర్), బి. విష్ణుప్రియ (ఆదిలాబాద్), ఎల్. నమ్రత జాదవ్, వై. కావ్యశ్రీ, సిమ్రాన్ కల్యాణి (హైదరాబాద్).

8, 9 తేదీల్లో క్యారమ్ సెలక్షన్స్

సాక్షి, హైదరాబాద్: జాతీయ జూనియర్ క్యారమ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే హైదరాబాద్ జట్ల కోసం ఈనెల 8, 9 తేదీల్లో సెలక్షన్స్ జరుగనున్నాయి. ఎల్బీ స్టేడియంలోని రీజనల్ క్యారమ్ కోచింగ్ సెంటర్ వేదికగా సోమవారం ఉదయం 10 గంటలకు అండర్–18 బాలబాలికల విభాగంలో, మంగళవారం అండర్–21 బాలబాలికలకు ఈ ఎంపిక పోటీలను నిర్వహిస్తారు. ఇందులో రాణించిన క్రీడాకారులు హైదరాబాద్ జట్టుకు ఎంపికవుతారు. ఆసక్తి గల వారు ఆదివారం లోగా ఎంట్రీలను పంపించాలి. మరిన్ని వివరాల కోసం హైదరాబాద్ క్యారమ్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి (94403 07023)ను సంప్రదించవచ్చు.

జాతీయ షూటింగ్ ట్రయల్స్‌కు షణ్ముఖ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర స్థాయి షూటింగ్ టోర్నమెంట్‌లలో నిలకడగా రాణిస్తున్న హైదరాబాద్ షూటర్ మేడి షణ్ముఖ్ ఈనెల 16, 17వ తేదీల్లో న్యూఢిల్లీలో జరిగే జాతీయ సెలక్షన్ ట్రయల్స్‌కు అర్హత సాధించాడు. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో అతను తన అదృష్టాన్ని పరీక్షించుకుంటాడు. గతేడాది ఆగస్టులో జరిగిన తెలంగాణ రాష్ట్ర చాంపియన్‌షిప్‌లో షణ్ముఖ్ స్వర్ణ పతకాన్ని... సౌత్‌జోన్ మీట్‌లో ఒక స్వర్ణం, ఒక రజతం సాధించాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) షూటింగ్ రేంజ్‌లో ప్రాక్టీస్ చేసే షణ్ముఖ్ జాతీయ ట్రయల్స్‌కు తెలంగాణ తరఫున ఎంపికైన ఏకైక షూటర్ కావడం విశేషం.




హైదరాబాద్ డబుల్ ధమాకా

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ

సాక్షి, ఖమ్మం: తెలంగాణ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్లు సత్తా చాటాయి. స్థానిక పెవిలియన్ గ్రౌండ్‌లో జరిగిన ఈ టోర్నీలో పురుషుల, మహిళల విభాగాల్లో టైటిళ్లు కైవసం చేసుకున్నాయి. గురువారం జరిగిన పురుషుల ఫైనల్లో హైదరాబాద్ 84–63తో రంగారెడ్డిపై ఘనవిజయం సాధించింది. వరంగల్ జట్టు మూడో స్థానాన్ని దక్కించుకుంది. మహిళల తుదిపోరులో హైదరాబాద్ 55–21తో మెదక్‌ను ఓడించింది. రంగారెడ్డి జట్టుకు మూడో స్థానం దక్కింది. అంతకుముందు జరిగిన పురుషుల సెమీస్ మ్యాచ్‌ల్లో హైదరాబాద్ 80–38తో వరంగల్‌పై, రంగారెడ్డి 96–71తో కరీంనగర్‌పై గెలుపొందాయి. మహిళల విభాగంలో హైదరాబాద్ 58–4తో ఖమ్మంపై, మెదక్ 74– 64తో రంగారెడ్డిపై విజయం సాధించాయి. పోటీల అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి నార్మన్ ఐజాక్, ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ ఎండీ.గౌస్ పాషా, బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షులు జె.విజయసారథి, కార్యదర్శి ఎంవీ. రమణ యాదవ్, రాష్ట్ర బాస్కెట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఖమ్మం డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి, కమర్తపు మురళి, పగడాల నాగరాజు, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ పి.రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం



మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.

మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.3°/16.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

సమాచారం

నేటి నుంచి ఎన్‌జీఆర్‌ఐలో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్

ఉప్పల్: శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఉప్పల్ జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ ఆవరణలో శాంతిస్వరూప్ భాట్‌నగర్ మెమోరియల్ క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్‌జీఆర్‌ఐ శాస్త్రవేత్త దేవేందర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమ ప్రారంభానికి ముఖ్య అతిథిగా ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు హాజరవుతున్నట్లు తెలిపారు.

6న అన్నమయ్య కీర్తనల సంకీర్తనార్చన

నల్లకుంట: నల్లకుంటలోని శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారితో ఈ నెల 6న(శనివారం) 'సంకీర్తనార్చన' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. హబ్సిగూడలో గల శ్రీవరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణం లో సాయంత్రం 6 గంటలకు సంకీర్తనార్చన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

సంగీత విద్యాలయం వార్షికోత్సవం రేపు

నల్లకుంట: శ్రీ సరస్వతి సంగీత విద్యాలయం 62వ వార్షికోత్సవం ఈనెల 6న నిర్వహించ నున్నట్లు సంగీత విద్యాలయం ప్రిన్సిపాల్ పోపూరి శ్రీనివాస్ శర్మ గురువారం తెలిపారు. సాయినగర్ కాలనీలో గల శ్రీ శిరిడీ సాయిబాబా మందిరంలో గల ధ్యాన మందిరంలో సా. 5 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

స్వచ్ఛసర్వేక్షణ్‌కు సై అనండి

సాక్షి, సిటీబ్యూరో: ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌ల్లో నగరానికి ఉత్తమ స్థానం లభించేందుకు నగర ప్రజలు సహకరించాలని జీహెచ్ఎంసీ కోరుతోంది. త్వరలో నగరంలో పర్యటించనున్న స్వచ్ఛసర్వేక్షణ్ ప్రతినిధి బృందం ప్రజలను వివిధ ప్రశ్నలు అడగనుందని, అందులో స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాలు, టాయ్‌లెట్ల నిర్వహణ, తడి–పొడి చెత్త వేరు చేయడం, డస్ట్‌బిన్ల వినియోగం కార్యక్రమాలకు సంబంధించినవి ఉంటాయని పేర్కొంది. ఈ అంశాలకు సంబంధించి మొత్తం ఆరు ప్రశ్నలు అడుగుతారని, అన్నింటికీ సానుకూల సమాధానం ఇస్తే నగరానికి 1400 మార్కులొస్తాయని తెలిపింది.

కేబీఆర్ పార్కులో రెండు ఓపెన్ జిమ్‌లు



బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని కాసు బ్రహ్మానందరెడ్డి నేషనల్ పార్కులో వాకర్ల కోసం రెండు చోట్ల ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం స్థలసేకరణను పూర్తి చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు పార్కులో పర్యటించి స్థలాలను పరిశీలించారు. ఇప్పటికే జిమ్ సామగ్రి కూడా పంపిణీ చేయడం జరిగింది. పాదాల దగ్గర రక్తప్రసరణ చేసుకునేందుకు వీలుగా ప్రకృతి చికిత్సా కేంద్రాల్లో ఉండే మాదిరిగా ఆక్యుప్రెషర్ టైల్స్‌ను ఏర్పాటు చేయాలని కూడా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

7న కళాప్రదర్శన



మాట్లాడుతున్న పాశం యాదగిరి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఈ నెల 7న సాయంత్రం 6గంటలకు హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ కల్చరల్ ఫెస్ట్ – 2018 కళా ప్రదర్శనను జయప్రదం చేయాలని హైదరాబాద్ జిందాబాద్ రాష్ట్ర అధ్యక్షులు పాశం యాదగిరి కోరారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని భిన్న సంస్కృతులను ప్రతిబింబించేలా కళా రూపాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి కేంద్ర సమాచార కమీషనర్ మాడభూషి శ్రీధర్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత దేవిప్రియ, టూరిజం శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేషం తదితరులు పాల్గొంటారని తెలిపారు.

6, 7 తేదీల్లో ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు



మలక్‌పేట: నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్‌లో ఈ నెల 6, 7 తేదీ ల్లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని టీ–ఎమ్మార్పీఎస్ మలక్‌పేట ఇంచార్జి గంట సుదర్శన్ మాదిగ విజ్ఞప్తి చేశారు. మూసారంబాగ్‌లో శుక్రవారం నాయకులతో కలిసి శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్ విడుదల చేశారు.

నగరంలో నేడు

- **లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం**
  సాయంత్రం 5 గంటలకు, కళాలలిత కళావేదిక, త్యాగరాయగానసభ, చిక్కడపల్లి
- **జాతీయ ప్రార్థనా దినోత్సవం**
  మ., 2.30 గం., పరేడ్‌గ్రౌండ్, సికింద్రాబాద్
- **తెలంగాణ స్టేట్ బీసీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ**
  ఉ.11.30గం., ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం

దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు నగర యువతి



సాక్షి, సిటీబ్యూరో: నగర యువతి ప్రతిష్టాత్మక వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రసంగించేందుకు ఎంపికయ్యారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఈ నెల 23 నంచి 3 రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో యువ వ్యాపార వేత్త, 'లకీర్' సంస్థ సహ వ్యవస్థాపకురాలైన దీపికా ప్రసాద్ ప్రసంగించనున్నారు. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. జీవనానికి అనుగుణమైన నగరాల నిర్మాణానికి రూపొందించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ప్రసంగిస్తారు.

నేటి నుంచి పట్నాలో ఐఎఫ్‌డబ్ల్యూజే సమావేశాలు

కాచిగూడ: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు ఈ నెల 5నుంచి 8వ తేదీవరకు బీహార్ రాజధాని పాట్నాలో జరుగుతాయని ఆ సంఘం వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్యలు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలలో దాదాపు రెండు వందల మంది జర్నలిస్టులు పాల్గొంటారని,తెలంగాణ నుంచి 20మంది ప్రతినిధులు వెళ్లారని వారు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరించిన మేయర్

సాక్షి, సిటీబ్యూరో: అమీర్‌పేట్ టు అమెరికా అనే చిత్రం పోస్టర్‌ను నగర మేయర్ బొంతు రామ్మోహన్ గురువారం ఆవిష్కరించారు. డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్ కూడా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ, హైదరాబాద్‌కు చెందిన యువకులు రూపొందించిన ఈ సినిమా నగరవాసులతో పాటు అమెరికా తదితర విదేశాల్లో స్థిరపడ్డవారిని కూడా ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోమండూరి రామ్మోహన్, పద్మజ, మదన్, చల్లా భానుకిరణ్, కొడకండ్ల కార్తిక్ పాల్గొన్నారు.

7న ఎంసెట్ మోడల్ ఎగ్జామ్

హిమాయత్‌నగర్: టైమ్ ఆధ్వర్యంలో ఈనెల 7న ఫ్రీ 'ఎంసెట్ మోడల్ ఎగ్జామ్'నిర్వహిస్తున్నట్లు మీడియా ప్రతినిధి రాగిణిసింగ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎగ్జామ్‌ను నేరుగా, లేదా ఆన్‌లైన్‌లో రాసే అవకాశాన్ని కల్పించారు. "www.time4 education.com' వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. లాగిన్ అయితే ఐడీ, పాస్‌వార్డ్‌ని ఇస్తారు. వివరాలకు 040–4008 8300/ 40088400.

మీ కార్యక్రమాల వివరాలను sakshicitydiary@gmail.comకు మెయిల్ చేయండి.

భద్రతకు షాక్!

- గాలిలో దీపాలుగా విద్యుత్ కార్మికుల జీవితాలు
- గత మూడేళ్లలో 250 మంది మృత్యువాత
- శిక్షణ ఇవ్వకుండా పోల్ క్లైంబింగ్‌కు అనుమతి
- పట్టుజారి చనిపోతున్నా పట్టించుకోని అధికారులు

మొన్న లాలయ్య.. నిన్న ముజఫరుద్దీన్.. తాజాగా ఎఫ్ఓసీ కార్మికుడు కృష్ణ.. ఇలా డిస్కం పరిధిలో నిత్యం ఎవరో ఒకరు విద్యుత్ షాక్‌తో మత్యువాత పడుతూనే ఉన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏటా ఆయా డిస్కంలు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తున్నా.. కార్మికుల ప్రాణాలకవి ఏమాత్రం భరోసా కల్పించలేకపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. – సాక్షి, సిటీబ్యూరో




కృష్ణ మృతదేహం

కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన విద్యుత్ సరఫరా సంస్థలు వారి కుటుంబాలను చీకట్లోకి నెట్టేస్తున్నాయి. భద్రతా చర్యల్లో భాగంగా కార్మికులకు గ్లౌజులు, బూట్లు, ఎర్త్ రాడ్లు, సేఫ్టీ బెల్ట్, టెస్టర్లు ఇతర పరికరాలను ఆయా డిస్కంలే అందించాల్సి ఉన్నా.. ఇవేవీ పట్టించుకోవడం లేదు. కార్మికులకు పోల్ క్లైంబింగ్‌లో శిక్షణ ఇవ్వపోవడం, విద్యుత్ సరఫరా వ్యవస్థపై సరైన అవగాహన కల్పించకపోవడంతో సరఫరా నిలిపివేయకుండానే స్తంభాలు ఎక్కుతున్న సమయంలో విద్యుదాఘాతంతో మృత్యువాతపడటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. తాజాగా గురువారం బంజారాహిల్స్ డివిజన్‌లోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ) విభాగంలో పని చేస్తున్న కార్మికుడు పి.కృష్ణ విద్యుత్ లైన్ల పునరుద్ధరణ చర్యల్లో భాగంగా ఎల్లారెడ్డి గూడ వద్ద ఉన్న ఓ స్తంభాన్ని ఎక్కి ప్రమాదవశాత్తు షాక్ కొట్టడంతో కిందపడి చనిపోయాడు. ఇలా గత మూడేళ్లలో 250 మంది దుర్మరణం పాలయ్యారు. 50 మంది కాళ్లు, చేతులు పోగొట్టుకున్నారు.

మూకుమ్మడి సెలవులే కారణమా..?

ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎక్కడా లేనివిధంగా విద్యుత్ సంస్థల్లో కార్మిక, ఉద్యోగ సంఘాలు ఏర్పడ్డాయి. ఒక్క టీఎస్ఎస్‌పీడీసీఎల్ పరిధిలోనే 30పైగా అసోసియేషన్లు ఉన్నాయి. ప్రతి ఏటా జనవరి వచ్చిందంటే చాలు ఆయా సంఘాల నాయకులంతా డైరీల రూపకల్పన, ఆవిష్కరణల పేరుతో బిజీగా ఉంటారు. మింట్ కాంపౌండ్‌లో జరిగే ఈ డైరీల ఆవిష్కణోత్సవాలకు గ్రేటర్ పరిధిలోని ఉద్యోగులే కాకుండా జిల్లాల నుంచి కూడా భారీగా తరలిస్తుంటారు. డీఈలు, ఏఈలు, లైన్‌మెన్‌లంతా మూకుమ్మడిగా సెలవులు పెట్టి డైరీల ఆవిష్కణల కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఈ సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలను సరఫరా వ్యవస్థపై కనీస అవగాహన లేని కాంట్రాక్ట్ కార్మికులే పరిష్కరించాల్సి వస్తోంది. వాస్తవానికి ఇలాంటి సమయంలో ఏఈ, లైన్‌మెన్‌లు స్థానికంగా ఉండి విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ధ్రువీకరించిన తర్వాతే పోల్ క్లైంబింగ్‌కు కార్మికులను అనుమతించాలి. విధుల్లో ఉండాల్సిన స్థానిక ఇంజినీర్లంతా డైరీ ఆవిష్కరణోత్సవాలకు హాజరవుతుండటంతో కిందిస్థాయి కార్మికులే ఈ పని చేయాల్సి వస్తోంది. వీరిలో చాలా మందికి పోల్ క్లైంబింగ్‌లో శిక్షణ లేకపోవడం, సరఫరా వ్యవస్థపై సరైన అవగాహన లేకపోవడం, స్తంభాలు ఎక్కే సమయంలో కనీస భద్రత చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడుతున్నారు.


సేఫ్టీ టూల్స్ లేకపోవడం వల్లే..



సంస్థలో పని చేస్తున్న లైన్‌మెన్, హెల్పర్లకు యాజమాన్యమే విధిగా సేఫ్టీ టూల్స్ (కాళ్లకు పాదరక్షికలు, చేతికి గ్లౌజులు, టెస్టర్, బెల్ట్, క్యాప్, కటింగ్ బ్లేడ్, జాకెట్ సహా ఇతర పరికరాలు) అందజేయాలి. వీటిని అందజేయకపోవడంతో కార్మికులు ఎలాంటి సేఫ్టీ మెథడ్స్ పాటించకుండానే నేరుగా విద్యుత్ స్తంభాలు ఎక్కుతున్నారు. కొంతమంది షాక్‌కు గురై చనిపోతుంటే, మరి కొంత మంది ఇండక్షన్ వల్ల అకస్మాత్తుగా చేతులను వదిలేస్తుంటారు. ఈ సమయంలో నడుముకు సేఫ్టీబెల్ట్ కూడా లేకపోవడంతో కిందపడి చనిపోతున్నారు.విద్యుత్ స్తంభాలకు ఇష్టం వచ్చినట్లు అమర్చిన టీవీ, ఇంటర్నెట్ ఇతర కేబుల్స్ కూడా కార్మికులు ప్రమాదాలకు కారణమతున్నాయి.

– నాగరాజు, కార్మిక సంఘం నాయకుడు







మనోహరం.. సాంస్కృతికోత్సవం

సాక్షి, సిటీబ్యూరో: కృష్ణకృతి ఆర్ట్ కల్చలర్ ఫెస్టివల్ గురువారం ప్రారంభమైంది. నగరంలోని పలు సాంస్కృతిక కేంద్రాలు ఈ ఉత్సవానికి వేదికలుగా మారాయి. ఆర్ట్ ఎగ్జిబిషన్స్, వర్క్‌షాప్స్, ప్రసంగాలు, చర్చలు, డిజిటల్ మీడియా ప్రదర్శనలు మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహిస్తారు. చిత్రప్రదర్శనలు, ప్రసంగాలు, చర్చలు, ఆలియన్స్ ప్రాన్‌సైజ్, గోథె జంత్రలో ఉంటాయి. వర్క్‌షాప్స్ బంజారాహిల్స్ రోడ్‌నెం.10లోని కళాకృతి ఆర్ట్ గ్యాలరీలో, సెమినార్స్, పిల్లల యాక్టివిటీలు హైటెక్‌సిటీలోని ఫీనిక్స్ ఎరీనాలో నిర్వహిస్తున్నారు. ఫెస్టివల్‌లో భాగంగా గొథెజంత్రలో ప్రారంభమైన ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో కళాకారులు జి.భవాని, నిధి ఖురానా, సౌరభ్ నారంగ్, పంకజ్, స్వాతి,విజయ్ తో పాటు ఫెస్టివల్ డైరెక్టర్లు రేఖా, ప్రశాంత్ లహోటి పాల్గొన్నారు. ఈ ప్రదర్శన ఈనెల 7వ తేదీ వరకు జరుగనుంది.

శోభన్‌బాబుకు ఘననివాళి


దర్శకుడు కోదండరామిరెడ్డిని సత్కరిస్తున్న అతిథులు

నాంపల్లి: నటభూషణ శోభన్‌బాబు జయంతి వేడుకలు రవీంద్ర భారతి ప్రధాన వేదికపై గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంస్థల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కె.స్వామిగౌడ్ హాజరయ్యారు. జె.బి.రాజు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జె.బి.రాజు, హైకోర్టు న్యాయవాది టి.రాజశేఖర్, శృతిలయ ఆర్ట్స్ చైర్మన్ ఆర్.ఎన్. సింగ్ పాల్గొన్నారు. సాంస్కృతిక బంధు లయన్ అరిగెపూడి విజయ్‌కుమార్‌కు ఇండియా ప్రైడ్, సాహితీవేత్త కొండూరు హరినారాయణరెడ్డికి సేవా సామ్రాట్ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డిని సిల్వర్ క్రౌన్–2018 పురస్కారంతో సత్కరించారు.

మనసు దోచే సిల్క్ ఎక్స్‌పో

శ్రీనగర్‌కాలనీ: శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో గ్రామీణ హస్తకళావికాస్ సమితి ఆధ్వర్యంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటుచేసిన వస్త్రప్రదర్శన మహిళలను అమితంగా ఆకట్టుకుంటోంది. ప్రదర్శనలో దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన మాస్టర్‌వీవర్స్ ఆయా ప్రాంతాల సాంప్రదాయ చీరలు, డిజైనరీ వస్త్రాలతో పాటు పలు ఫ్యాన్సీ వస్తువులను సుమారు 80 స్టాల్స్‌లో ప్రదర్శిస్తున్నారు. ఈ ప్రదర్శన జనవరి 6 వరకూ కొనసాగుతుంది





అందానికి మెరుగులు అద్దండి

సాక్షి మైత్రి మహిళ

- సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో మేకప్, హెయిర్ కట్స్, హెయిర్ స్టైల్స్‌లో శిక్షణ
- నేడు, రేపు రిజిస్ట్రేషన్లకు గడువు
- 6 నుంచి 13వ తేదీ వరకు శిక్షణ తరగతులు

సాక్షి,సిటీబ్యూరో: అందం.. అతివల సొంతం. దీనిని మరింత ద్విగుణీకృతం చేసుకోవాలని వనితలు ఆకాంక్షిస్తుంటారు. బ్యూటిపార్లర్‌కు వెళ్లి సౌందర్యానికి మరిన్ని మెరుగులు దిద్దుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. వదనారవిందంతో పాటు అత్యంత ఆకర్షణ చేకూర్చే కేశాలంకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటారు. వనితలు అందంగా కనిపించేందుకు 'సాక్షి' మైత్రీ మహిళ ఆధ్వర్యంలో 'మేకప్, హెయిర్ కట్స్. హెయిర్ స్టైల్స్'లో శిక్షణ ఇవ్వనున్నారు. లైట్ మేకప్, వాటర్ ప్రూఫ్ మేకప్, పాన్ కేక్ మేకప్, బ్రైడల్ మేకప్, యూ కట్, వీ కట్, స్టెప్ కట్, టు సైడ్ ఫీదర్ కట్, బేబీ కట్, సాధన కట్, బాయ్ కట్, కాలేజ్ వియర్ హెయిర్ స్టైల్స్, పార్టీ వియర్ హెయిర్ స్టైల్స్, బ్రైడల్ హెయిర్ స్టైల్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. వీటితో పాటు వేక్సింగ్, బ్లీచింగ్, ఫేషియల్, మెహిందీ వర్క్‌షాప్ ఉంటాయి. ఈనెల 6 నుంచి 13వ తేదీ వరకు బంజారాహిల్స్ రోడ్డు నంబర్–1లోని సాక్షి కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనాలకునే మహిళలు రిజిస్ట్రేషన్ ఫీ రూ.2,000 చెల్లించాలి. బంజారాహిల్స్‌లోని సాక్షి ప్రధాన కార్యాలయంలో నేడు, రేపు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వివరాలకు 95055 55020లో సంప్రదించవచ్చు. శిక్షణలో పాల్గొన్న ప్రతి మహిళకూ సర్టిఫికెట్లు అందజేస్తారు.

కూకట్‌పల్లి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..



కూకట్‌పల్లి:	97053 48167
బాలానగర్:	92905 93520
మూసాపేట:	90100 14344
కేపీహెచ్‌బీ కాలనీ:	97058 57777
మలేసియా టౌన్‌షిప్:	90101 13337
ఆల్విన్‌కాలనీ:	90102 02317
మోతీనగర్:	99083 62320
భాగ్యనగర్ కాలనీ:	90100 13692
ఓల్డ్ బోయిన్‌పల్లి:	97053 47205

దర్జాగా కబ్జా


కాలనీకి చెందిన స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

భాగ్యనగర్‌కాలనీ: జయానగర్ కాలనీకి చెందిన స్థలాన్ని కొందరు కబ్జాచేసి భవనం నిర్మిస్తున్నారని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెలితే.. జయానగర్ లే అవుట్‌లోని బావి స్థలాన్ని ఖాళీగా వదిలేశారు. తరువాత బావిని పూడ్చి స్థలాన్ని కాలనీ అవసరానికి ఉపయోగించాలని నిర్ణయించారు. అయితే కొందరు ఖాళీ స్థలాన్ని ప్లాట్‌లుగా మార్చి విక్రయించడంతో కాలనీవాసులు అధికారులను ఆశ్రయించి ఆ స్థలంలో బోర్డులను ఏర్పాటు చేయించారు. కబ్జాదారులు బరితెగించి జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి నిర్మాణాలు చేపడుతుంటంతో మరోమారు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పను లను నిలిపి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కాలనీవాసులు కోరారు.

ధర తక్కువ.. మోజు ఎక్కువ

- రోడ్డుపక్కన వస్తువులకు పెద్ద ఎత్తున డిమాండ్
- బ్రాండ్ వస్తువులకు ఏమాత్రం తీసిపోని వస్తువులు
- తెగకొనేస్తున్న యువత


రోడ్డు పక్కనే చవక ధరలకు విక్రయిస్తున్న వాచ్‌లను కొనుగోలు చేస్తున్న ఐటీ ఉద్యోగులు


కొనుగోలు చేసేందుకు వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ: బ్రాండెడ్ సంస్థల అనుకరణ ఉత్పత్తులు తక్కువ ధరల్లో లభిస్తుండటంతో కొనుగోలు చేసేందుకు యువత క్రేజ్ కనబరుస్తోంది. రోడ్డుపక్కనే జోరుగా సాగుతున్న విక్రయాలను చూస్తే అనుకరణలకు లభిస్తున్న ఆదరణ విస్తు గొలుపక మానదు. ప్రధానంగా కూకట్‌పల్లి జాతీయ రహదారితో పాటు హైటెక్‌సిటీకి వెళ్లే దారిలో ఉదయం, సాయంత్రం వేళల్లో అనుకరణ ఉత్పత్తుల విక్రయాల వద్ద రద్దీ నెలకొంటుండటం గమనార్హం.

వందలాది మంది ఐటీ ఉద్యోగులు, యువతీ, యువకులు విధులకు వెళ్లే సమయంలో రోడ్డుపక్కనే తక్కువ ధరలకు విక్రయిస్తున్న వస్తువులను, ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రముఖ బ్రాండ్ల అనుకరణలతో కూడిన గడియారాలు, బూట్లు, దుస్తువులు, కళ్లజోడ్లు కొనుగోలు చేసేందుకు యువత కూడా క్రేజ్ కనబర్చడంతో గంటల వ్యవధిలోనే వేలల్లో వ్యాపారం సాగిస్తున్నారు.

చేతి గడియారాలకు యమ క్రేజ్..

ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్‌లు ఉన్నా అందులో సమయం చూసుకునే వెసులుబాటు ఉన్నా.. చేతి గడియారాలకు మాత్రం క్రేజ్ తగ్గలేదని చెప్పవచ్చు. కూకట్‌పల్లి నుంచి హైటెక్‌సిటీకి వెళ్లే దారిలో గురువారం ఉదయం వరుసగా రోడ్డుపక్కనే ఎలాంటి హంగు, ఆర్భాటం లేకుండా గంటల వ్యవధిలో వేల రూపాయల విలువ చేసే చేతి గడియారాలను విక్రయించడం అక్కడున్న వారిని విస్మయానికి గురిచేసింది. చేతిగడియారాల తయారీలో పేరుగాంచిన సంస్థల ఉత్పత్తుల మాదిరిగానే (అనుకరణ) ఉన్న వాచ్‌లను బెల్ట్‌తో ఉంటే రూ.200లకు, చైన్‌తో ఉంటే రూ.300లకు విక్రయిస్తున్నారు. దీంతో యువతీ, యువకులు రోడ్డుపక్కనే తమ వాహనాలను నిలుపుకొని వాచ్‌లను ఎగబడి మరీ కొనుగోలు చేస్తున్నారు. మన్నిక విషయంలో పట్టింపులేదంటూ ముక్తాయిస్తుండటం ఇక్కడ విశేషం. యూజ్ అండ్ త్రో మాదిరిగానే చూడాలంటూ సలహాలు సైతం ఇస్తున్నారు. ఇక జర్కిన్‌లు, స్వెట్టర్లు, షూస్ వంటి వాటితో పాటు కళ్లజోళ్లు తదితర వస్తువుల విక్రయాలు సైతం రోడ్డుపక్కనే ఉదయం, సాయంత్రం వేళల్లో ఊపందుకుంటున్నాయి.

న్యూస్ బాక్స్

నేడు జేఎన్‌టీయూహెచ్‌లో రక్తదాన శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ: నేడు జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎన్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాంపస్‌లోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

జన్మదిన శుభాకాంక్షలు



భాగ్యనగర్‌కాలనీ: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వైయస్సార్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బచ్చురాజు

కేపీహెచ్‌బీకాలనీ: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షుడు బచ్చురాజ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం శంబీపూర్‌రాజు నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గోలినాయుడు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. ఆయన తన నివాసంలో గురువారం వివేకానందనగర్, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీలకు చెందిన 50 మంది లబ్ధిదారులు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎం.లక్ష్మీబాయి, వీఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, చంద్రారెడ్డి, చంద్రకాంత్, శ్రీకాంత్, అక్తర్, భాస్కర్, వెంకట్‌రావు, కార్తీక్ రావు, కాశీనాథ్, రాజేందర్, భద్రయ్య, వెంకటస్వామి, సాగర్ రాము, శంకర్, క్రాంతి, లక్ష్మీ, అనురాధ, విజయలక్ష్మి, అంజలి పాల్గొన్నారు.


బాలానగర్ సీఐ బదిలీ

బాలానగర్: బాలానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల భిక్షపతిరావు బదిలీ అయ్యారు. భిక్షపతిరావును బాలానగర్ నుంచి సైబరాబాద్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సైబరాబాద్ పీసీఆర్‌లో పనిచేస్తున్న బి.కిషన్ కుమార్‌ను బాలానగర్ సీఐగా బదిలీపై వచ్చారు.

యోగా కేంద్రం నిర్మాణంపై హైకోర్టు స్టే

కేపీహెచ్‌బీకాలనీ: ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం కేటాయించిన భూమిలో యోగా కేంద్రం నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరుతూ కేపీహెచ్‌బీకాలనీకి చెందిన యు.శివప్రసాద్ హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు స్టే విధించింది. గురువారం శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర గృహనిర్మాణ మండలి కేపీహెచ్‌బీకాలనీలో మూడో ఫేజ్‌లోని రమ్యా గ్రౌండ్ వద్ద 2.39 ఎకరాల స్థలాన్ని ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం కేటాయించారని, గతంలో అధికారులు సదరు స్థలాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని యత్నిస్తే కోర్టు ద్వారానే అడ్డుకోవడం జరిగిందన్నారు. యోగా కేంద్రాన్ని నిర్మించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు టెండర్లు పిలిచి పనులను అప్పగించడంతో తిరిగి హైకోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం దాఖలు చేయగా దర్మాసనం జీహెచ్‌ఎంసీ చర్యలను తప్పుపడుతూ స్టే ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

నాలా ఆక్రమణల కూల్చివేత


నాలాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

భాగ్యనగర్‌కాలనీ: అంబీర్ చెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు వెళ్లే నాలా విస్తరణలో భాగంగా జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేతలను చేపట్టారు. నాలాపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ఇళ్లను నేలమట్టం చేశారు. బుధ, గురువారాలు రెండు రోజుల్లో ఏడు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ మంగతాయారు మాట్లాడుతూ.. నాలాలపై అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగిస్తున్నామన్నారు. నాలా విస్తరణలో భాగంగానే ఈ పక్రియను చేపట్టడం జరిగిందన్నారు. అయితే కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన వారికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించేది లేదని ఆమె పేర్కొన్నారు. నాలాకు అడ్డుగా ఉన్న పట్టా దారులకు నష్టపరిహారం ఇవ్వటం జరుగుతుందన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి మనురాజ్, మశ్చేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కూలిపోయిన స్లాబ్


కూలిన భవనం సెంట్రింగ్, స్లాబ్


వివరాలు తెలుసుకుంటున్న ఉప కమిషనర్ మంగతాయారు

కేపీహెచ్‌బీకాలనీ: నిర్మాణంలో ఉన్న ఓ భవనం స్లాబ్, సెంట్రింగ్ అకస్మాత్తుగా కూలి పక్కింట్లో పడడంతో కూకట్‌పల్లిలో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. గురువారం మధ్యాహ్నం మూడో అంతస్తులో స్లాబ్ సెంట్రింగ్ బాక్స్‌ల సపోర్టు ఊడి స్లాబ్, కాంక్రీట్ ఒక్కసారిగా పక్కింట్లో పడటంతో చుట్టుపక్కల వారు భవనం కూలిందేమోనని భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఉప కమిషనర్ మంగతాయారు అధికారులతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. యజమాని జీ ప్లస్ త్రీ అనుమతులు ఉన్నాయని బదులివ్వడంతో పత్రాలను తీసుకురావాలని చెప్పి సామగ్రిని సీజ్ చేశారు.

యజమాని నిర్లక్ష్యం, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంచార్జ్ ఏసీపీ మల్లిఖార్జున్, మనోరాజ్, దీపిక, వికాస్ ఉన్నారు.

ట్రాఫిక్ అడ్డంకుల తొలగింపు


షాపులను తొలగిస్తున్న పోలీసులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ రోడ్డులో ట్రాఫిక్ సాఫీగా సాగేందు కువీలుగా రోడ్లపై ఉన్న విక్రయ కేంద్రాలను పోలీసులు తొలగించారు. గురువారం మలేషియా సర్కిల్ సమీపంలోని ఎంఐజీ గృహాల వద్ద రోడ్డును ఆనుకొని ఏర్పాటు చేసిన టీ స్టాల్, వ్యాపార, వాణిజ్య కేంద్రాల బోర్డులను తొలగించాలని ఆయా షాపుల నిర్వాహకులకు సూచించారు. హైటెక్‌సిటీకి వాహనాలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో జేఎన్‌టీయూహెచ్ రోడ్డు ఎక్కువ రద్దీగా మారుతోంది. దీంతో రోడ్లకు ఇరువైపుల నిర్వహిస్తున్న వ్యాపారాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'సైన్స్ ఒలింపియాడ్'లో భాష్యం విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆల్విన్‌కాలనీ: జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పోటీ పరీక్షల్లో వివేకానందనగర్ కాలనీలోని భాష్యం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఆరు నుంచి పదో తరగతికి చెందిన డి.అనిష్, ఎం.సంజయ్, మేఘన, దిలీప్, అజయ్ బంగారు పతకాలు, శ్రీధర్, మాన్విక్, సాత్విక్, లోకేష్ వెండిపతకాలు రాజీవ్, రీతూ, దేవిశ్రీప్రకాష్, సాయిహేమంత్ కాంస్య పథకాలను సాధించారు. పాఠశాల సీఇఓ చైతన్య, జెడ్‌ఈఓ శిరీష, ఐఐటీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

7న చాత్తాద శ్రీవైష్ణవ సంఘం బంధు సమ్మేళనం

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్‌కాలనీ తులసినగర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాస బంధు సమ్మేళనం ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు సంఘం నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివారికి ఉదయం హోమం, సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఆటలు, పాటల పోటీలు, మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అతిథులకు సన్మాన కార్యక్రమం, వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు శ్రీ వైష్ణవ సంఘం ప్రతినిధులు తెలిపారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



మియాపూర్: జీహెచ్‌ఎంసీ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. జేపీనగర్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఫుట్‌పాత్‌లను గురువారం టౌన్ ప్లానింగ్ అధికారి ఆధ్వర్యంలో తొలగించారు. రోడ్డును ఆక్రమించి ఫుట్‌పాత్‌లు నిర్మించడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు చెప్పారు. రోడ్డు పక్కన ఏలాంటి ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయకూడదని హెచ్చరించారు.

మహారాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చందానగర్: దళితులపై దాడులకు నిరసనగా చందానగర్ గాంధీ విగ్రహం వద్ద టీమాస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మహారాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. టీమాస్ జిల్లా నాయకుడు సి.శోభన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం దాడులను అరికట్టడంలో విఫలమైందని,
కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీమాస్ నాయకులు సాంబశివ, కె.కృష్ణ, శంకర్, శ్రీనివాస్, దళిత సంఘ నాయకులు నాగరాజు, సంతోష్, హన్మంత్‌రావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం


ఎన్టీఆర్ విగ్రహం ముందు నాయకులు

భాగ్యనగర్‌కాలనీ: నిజాంపేటలోని సాయి గణేష్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సీసాలు వదిలి వెళ్లటంతో టీడీపీ నాయకులు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా నాయలకులు హెచ్చరించారు. నాయకులు కె.శివ, కృష్ణమూర్తి, భాస్కర్‌రావు, రమేశ్, శ్రీనివాస్, ప్రసాద్, బ్రహ్మయ్య, ఎస్.వి.రావు, మస్తాన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తాగునీటి కలుషితాన్ని అరికట్టండి

కూకట్‌పల్లి: తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుడడంతో నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 2లోని ఎల్‌ఐజీ 184 నుంచి 190 వరకు గల లైన్లలోని తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుందని స్థానికులు కార్పొరేటర్‌కు విన్నవించగా ఆమె గురువారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులను కోరారు. వార్డు కమిటీ సభ్యులు పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి, తులసిరెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు సాంబయ్య, రాజిరెడ్డి, నాయకులు శ్రీమన్నారాయణ, జె.నారాయణ, కోటేశ్వరరావు, తోట రమేష్, సురేందర్‌రెడ్డి, గోపాల్, ఉపేం దర్, తుల్జారాం, సుబ్బారెడ్డి, నరసింహారావు, టి.సాంబయ్య పాల్గొన్నారు.

పార్కు చుట్టూ ఫెన్సింగ్ వేయండి.. కేపీహెచ్‌బీకాలనీ రోడ్డు నంబర్ 2, 3లో పన్నాల కావ్యరెడ్డి పర్యటించారు. పార్కు చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ స్థలాన్ని పరిశీలించి ప్రజలకు ప్రమాదం కలుగకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోట ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.


స్థానికుల నుంచి సమస్యలను తెలుసుకున్న పన్నాల కావ్యరెడ్డి



శాశ్వత మరమ్మతులు చేపట్టండి





వివేకానందనగర్‌కాలనీ వివేకానంద విగ్రహం ఎదుట హైవేపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మురుగు నీరు నిత్యం ఏరులై పారుతోంది. తూతూ మంత్రంగా పనులు చేయడంతో ఆ సమస్య తిరిగి పునరావృతం అవుతోంది. శాశ్వత మరమ్మతులు చేయాలి.

– పుల్లారెడ్డి, వివేకానందనగర్ కాలనీ
(వివేకానందనగర్ కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్)

కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు



టమాటా 11, వంకాయ 23, బెండకాయ 31, పచ్చిమిరపకాయ 31, బజ్జీమిర్చి 25, కాకర కాయ 31, బీరకాయ 31, క్యాబేజి 14, ఫ్రెంచిబీన్స్ 28, క్యారెట్ 46, క్యాలీఫ్లవర్ 31, దొండకాయ 25, ఎఫ్.బీన్స్ 38, సీ.బీన్స్ 31, బీట్‌రూట్ 19, క్యాప్సికమ్ 44, బంగాళదుంప 16, కీరా 19, దోస 20, సొర కాయ 15, పొట్ల కాయ 13, కందగడ్డ 25, ఉల్లి పొరక 31, ఉల్లిగడ్డ 40, అరటి 8–9, చామ 41, ర్యాడిష్ 3–4, ఎస్. పొటాటో 19, గుమ్మడికాయ 13, నిమ్మ 12–16, మునగ 10–14, జీ.పీస్ 44.

శంభీపూర్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినోత్సవం సందర్భంగా మూసాపేట డివిజన్ వార్డు కమిటీ సభ్యులు, స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి తన మిత్రుడు పి.జగన్‌తో కలిసి ఆయన నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

– ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, స్నేహపురికాలనీ (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

క్యాలెండర్ ఆవిష్కరణ



బీజేపీ ఫతేనగర్ డివిజన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆవిష్కరించారు.

– బూరుగుపల్లి రామ్మోహన్, ప్రభాకర్‌రెడ్డి నగర్
(ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

‘హ్యాపిడేస్’లో సంక్రాంతి సంబురాలు



నిజాంపేట రోడ్డు బృందావన కాలనీలోని హ్యాపీడేస్ పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో పండుగ సంబురాలు చేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ రాణి చిన్నారులకు సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు మణి, స్వాతి, రమ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం



చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు ఎం.భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకుడు చిరుమర్తి రాజు మాదిగ పాల్గొన్నారు.

– చిరుమర్తి రాజు, రామకృష్ణానగర్
(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి కూకట్‌పల్లి డివిజన్‌లోని హనుమాన్ నగర్ కమ్యూనిటీ హాలులో ఈ నెల 5న సందయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా కో–ఆర్డినేటర్ రాజు యాదవ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శేరి లింగంపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. కళ్లజోళ్లు, మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

బస్ షెల్టరా.. పార్కింగ్ జోనా..?





మూసాపేట డివిజన్ కబీర్‌నగర్ బస్ షెల్టర్‌లో కొన్ని రోజుల నుంచి ప్రయాణికులు నిలబడేందుకు వీలు లేకుండా ప్రైవేటు బస్సులు, ఆటోలను నిలుపుతున్నారు. దాంతో ప్రయాణికులు దుకాణాల ముందు, చెట్ల కింద, రోడ్లపై నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

– గొట్టె జనార్దన్, అవంతినగర్
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

ప్రమాదకరంగా రోడ్డు


ఎస్‌పీనగర్‌లో రోడ్డు పనులు పూర్తి చేసినా రాళ్లు, మట్టిని రోడ్డుపై కుప్పలుగా వేశారు. రోడ్డుకు అడ్డంగా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు.

– రఘుపతి, ఎస్‌పినగర్
(ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)





మట్టిని తరలించి రోడ్డు నిర్మించండి





బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులు చేపట్టి నెల రోజులు అవుతోంది. పనులు నిర్వహించక ముందు చక్కగా ఉన్న రోడ్డు కాస్తా తవ్వి మట్టి పోయడంతో ఆ రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడ మట్టి కుప్పలు, ఇసుక పేరుకుపోయింది. అధికారులు స్పందించి మట్టిని తొలగించి రోడ్డును నిర్మించాలి.

– రాము, శ్రీశ్రీనగర్ కాలనీ
(బాలానగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

అల్వాల్: 95539 55674
మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674
మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713



తడి, పొడి చెత్తపై అవగాహన సదస్సు

యాప్రాల్: స్వచ్ఛ నగరం సాధన దిశగా శుభ్రత పాటించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని కౌకూర్‌లో మహిళా సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు తడి, పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల శుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్ జితేందర్‌నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేరు చేసి రిక్షా వారికి ఇవ్వాలని అన్నారు. నగరాన్ని స్వచ్ఛ హైదరాబాద్‌గా ప్రథమస్థానంలో నిలవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం కౌకూర్, భరత్‌నగర్, రాజీవ్ గృహకల్పలో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో డీపీఓ రత్నరాణి, ఏఎంహెచ్‌ఓ హెలెన్ నిర్మల ,టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు వెంకటేష్‌గౌడ్, మహిళా సంఘాల నాయకులు సబిత, స్థానికులు పాల్గొన్నారు.


తడి, పొడి చెత్తపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

స్వయం ఉపాధి... ఆర్థికాభివృద్ధి..

- ఉపాధి కల్పన దిశగా మహిళలకు శిక్షణ
- సేవా కార్యక్రమాల్లో సాయిసమాజ్ చారిటబుల్ ట్రస్ట్

గౌతంనగర్: మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగే దిశగా అడుగులు వేస్తున్నారు. వీరికి సాయినగర్‌లోని సాయి సమాజ్ శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తోంది.

టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టాయ్స్, జ్యూట్ బ్యాగ్స్, మగ్గం, పెయింటింగ్ తదితరాల్లో ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు. వీరికి ఉచితంగా మెటీరియల్ సైతం అందించి ప్రోత్సహిస్తున్నారు. సాయిసమాజ్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో శిక్షణ కేంద్రం

శిక్షణ తరగతులు

ఏర్పాటు చేశారు. వీరికి మల్కాజిగిరికి చెందిన సీహెచ్ అనూష కుట్టు మిషన్‌లో, సుధ మగ్గం, ఎంబ్రాయిడరీ, శ్వేత పూసలు మైక్రాన్ థ్రెడ్ వర్కుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా నిర్వహిస్తున్నారు. 3 నెలల అనంతరం సర్టిఫికెట్‌లను అందజేస్తామని తెలిపారు.


మగ్గం వర్క్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు


పెయింటింగ్‌లో..


తయారు చేసిన వివిధ రకాల బ్యాగులు, పర్సులు

సాయిసమాజ్ ట్రస్ట్ భవనంలో...

ప్రతి గురువారం ట్రస్ట్ అధ్వర్యంలో సుమారు రెండు వేల మందికి ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు, వైద్య పరీక్షల కోసం ల్యాబ్‌ను సైతం ఏర్పాటు చేశారు. టూడీ ఎకో, ఈసీజీ, ఎండోస్కోపి, కంటి, తదితర పరీక్షల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తక్కువ రేటుకు లభించేలా జనరిక్ మందుల షాపును అందుబాటులో ఉంచారు. ఇలా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సాయినాథపురం కాలనీలో శుక్రవారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రుల్లో శుక్రవారం హోమియో వైద్యం, జనరల్ చికిత్సలు నిర్వహిస్తారు.

వైభవంగా తిరుప్పావడ సేవ

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం తిరుప్పావడ సేవ ఘనంగా జరిగింది.ఉదయం మూల విరాట్‌కు పంచామృతాభిషేకం,తిరుప్పావై సేవ, అనంతరం తిరుప్పావడ సేవ(పులిహోరతో స్వామి వారి రూపం), తీర్థగోష్ఠి జరిగింది. భక్తులు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. ఈనెల 6వ తేదీ పుబ్బ నక్షత్రం సందర్భంగా గోదాదేవికి, మహాలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజ, గాజుల అలంకరణ, 8వ తేదీ దీపోత్సవం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు తెలిపారు.


పులిహోరతో ఏర్పాటు చేసిన వేంకటేశ్వరస్వామి రూపం

ఘనంగా లూయీ బ్రెయిలీ జయంతి

మల్కాజిగిరి: లూయీ బ్రెయిలీ జయంతిని పట్టణ వికలాంగ సమాఖ్య ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అధ్యక్షుడు సుల్తాన్ రమేష్ మాట్లాడుతూ అంధులు చదువుకోవడానికి, వ్రాయడానికి సులభమైన లిపిని అందించి ఎంతో మందికి జీవితాన్ని ఇచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. కార్యక్రమంలో గణేష్, శ్రీనివాస్, పాండు, అలి, మోసెస్, నాగరాజు, రాజరమణ, ఈశ్వరయ్య,రేవతిలు పాల్గొన్నారు.


బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న వికలాంగ సమితి నాయకులు

కాలనీల్లో సీపీఐ సభ్యత్వ నమోదు


గౌతంనగర్ డివిజన్‌లో సభ్యత్వ నమోదు చేయిస్తున్న నాయకులు

గౌతంనగర్: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ మల్కాజిగిరి శాఖ కార్యదర్శి యాదయ్యగౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మల్లికార్జునగర్, హిల్‌టాప్ కాలనీ, ఇందిర నెహ్రూనగర్ తదితర కాలనీల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, రమణ, లింగం, భూమయ్య, వెంకటేశ్, దేవయ్య, మహిళ సమాఖ్య మండల నాయకురాలు లక్ష్మి, మల్లమ్మ తదితరులు ఉన్నారు.

ఉచిత శిక్షణ

మారేడుపల్లి: టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో క్యాడర్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నాలుగు నెలల పాటు కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్‌లలో ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మోండాడివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుని 18–25 ఏళ్ల లోపు ఉన్న వారు ఉచిత శిక్షణకు అర్హులన్నారు. ఈనెల 6వ తేదీ వరకు సికింద్రాబాద్ స్మార్ట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

టీపీసీసీ కార్యదర్శి సురేష్ యాదవ్



మల్కాజిగిరి: తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని టీపీసీసీ కార్యదర్శి సురేష్‌యాదవ్ అన్నారు.గురువారం గీతానగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో తెలంగాణకు ప్రాజెక్టులు వచ్చాయని వాటిని రీడిజైన్ చేసి ప్రాజెక్టులు తీసుకొచ్చామని ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తామని చెప్పారని మూడు సంవత్సరాలైనా గ్రేటర్‌లో మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని సమస్యలపై టీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందన్నారు.రాబోయే ఎన్నికల్లో ఉత్తంకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

కాంట్రాక్టర్ హల్‌చల్

చిరు వ్యాపారులపై ప్రతాపం

- అధికారులకు వ్యాపారుల ఫిర్యాదు
- మద్దతు పలికిన టీఆర్ఎస్, బీజేపీ నాయకులు

మల్కాజిగిరి: ఓ వ్యక్తి ప్రవర్తించిన తీరు మల్కాజిగిరి సర్కిల్‌లో స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. వివరాలిలా.. మల్కాజిగిరిలోని ఓ థియేటర్ యజమాని ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, సమీప దుకాణాల వద్ద ఇష్టారాజ్యంగా వాహనాలు నిలుపుతున్నారని తగిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆక్రమణలు తొలగించడానికి వెళ్లిన సమయంలో ఓ కాంట్రాక్టర్ కూడా వారితో పాటు వెళ్లి వ్యాపారులపై జులుం ప్రదర్శించాడు. అంతే కాకుండా ఒక స్వీట్ హౌజ్ వద్ద ఉన్న దేవుడి విగ్రహం పెట్టిన దిమ్మెను పాక్షికంగా కూల్చివేశారు.దీనిపై వ్యాపారులు స్థానిక టీఆర్ఎస్, బీజేపీ నాయకుల దృష్టికి తీసుకు



ఏసీపీకి ఫిర్యాదు చేస్తున్న వ్యాపారులు, టీఆర్ఎస్ నాయకులు

వచ్చారు. దీంతో గురువారం సర్కిల్ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున వ్యాపారులు, టీఆర్ఎస్ నాయకులు చేరుకొని సర్కిల్ ఏసీపీ నర్సింగరావు వద్ద నిరసన వ్యక్తం చేశారు. కింది స్థాయి అధికారుల వత్తాసుతోనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ నిర్వహిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై విచారణ జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు.నాయకులు బద్దం పరశురామిరెడ్డి, వెంకన్న, కృష్ణమాదిగ, నయూమ్‌లు మాట్లాడుతూ కాంట్రాక్టర్ పై గతంలో మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. కేవలం కొంతమంది అధికారుల అండ చూసుకొనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. స్వీట్ హౌస్ వద్దకు చేరుకున్న భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సంఘటనపై స్వీట్ హౌజ్ వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రైవేటుకు దీటుగా బోధన చేయాలి

కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి

లాలాపేట: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి అన్నారు. ఈ మేరకు గురువారం లాలాపేట ప్రభుత్వ పాఠశాల (గడి స్కూల్)లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం జరిగింది. పాఠశాల హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి పాఠశాల ప్రగతిని వివరించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎంఎస్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, వార్డు కమిటీ సభ్యులు వంజరి వెంకటేష్, ప్రమీలారాణి, నాగేశ్వర్, సునీల్‌ముదిరాజ్, ఉపాధ్యాయులు ప్రసన్న, కవిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



మౌలాలి: డివిజన్‌లోని ఉల్ఫత్‌నగర్ రోడ్డులోని మ్యాన్‌హోల్ ప్రమాదాలకు నిలయంగా మారింది. మ్యాన్‌హోల్‌పై మూతలేకుండా ఉండడంతో రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట ఈ ప్రాంతంలో పలువురు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌ను మరమ్మతులు చేపట్టాలని కాలనీప్రజలు కోరారు.

మల్కాజిగిరి ఏసీపీ అవినీతి,అక్రమార్జనపై కరపత్రాలు

- పీపుల్స్ ఫర్ వాయిస్ పేరిట విడుదల
- విచారణకు సిద్ధం: ఏసీపీ

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ గురువారం మల్కాజిగిరి పీపుల్ వాయిస్ పేరిట కరపత్రాలు ప్రత్యక్షమయ్యాయి మల్కాజిగిరి సర్కిల్‌లో టీపీఎస్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న నర్సింగరావు సుమారు 4 నెలల క్రితం పదోన్నతిపై అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా మల్కాజిగిరిలో బాధ్యతలు చేపట్టారు. ఇంటి, బహుళ అంతస్తుల నిర్మాణాల ప్లాన్ మంజూరులో వేధిస్తుంటాడనే ఆరోపణలూ ఉన్నాయి. తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో అక్రమార్జనకు సైతం వెనుకాడడం లేదని ఆయన పై తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి, పురపాలక శాఖామంత్రి తోపాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ మల్కాజిగిరి పీపుల్ వాయిస్ పేరిట కరపత్రాలు విడుదల చేశారు. కరపత్రంలో ఆయన అక్రమ కట్టడాలకు డిమాండ్ చేసే మొత్తం వివరాలు, ఆర్జించిన సంపాదనల జాబితా సైతం ముద్రించారు. ఈ కరపత్రాలపై ఏసీపీ నర్సింగరావును సాక్షి వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన ఓ వ్యక్తికి నోటీసులు జారీచేశామని ఆ వ్యక్తే కరపత్రాలు తయారుచేసి పంచినట్లుగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. కరపత్రంలో పేర్కొన్న ఆస్తులపై ఎలాంటి దర్యాప్తు కైనా సిద్ధంగా ఉన్నానన్నారు. ఆన్‌లైన్ విధానం ద్వారా నిర్మాణ అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండదని, ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం ఉన్న దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు.

వ్యాయామ విద్యార్థుల ఆందోళన



వీసీ నివాసం ఎదుట ధర్నా చేస్తున్న వ్యాయామ విద్య విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) విద్యార్థులు క్యాంపస్‌లోని వీసీ నివాసం ప్రవేశ ద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. గురువారం ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య డిగ్రీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి క్యాంపస్‌కు చేరుకున్నారు. క్యాంపస్‌లోని పాలనా భవనంలో వీసీ ప్రొ.రాంచంద్రం లేకపోవడంతో నివాసం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. సకాలంలో తరగతులు, పరీక్షలు జరగడం లేదని, దీంతో ఫలితాల్లో జాప్యం జరిగి ఉద్యోగాలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నిర్ణీత సమయంలో ప్రవేశాలు కల్పించి తరగతుల నిర్వహణ, పరీక్షలు, ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఏబీవీపీ ఓయూ అధ్యక్షుడు శ్రీశైలంగౌడ్ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఇంద్రానగర్ ముంపు సమస్యకు పరిష్కారం



నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ ఇంద్రానగర్‌లో ప్రతి వర్షాకాలంలో ఎదురవుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. గురువారం ఇంద్రానగర్‌లో రూ.1.10 కోట్లతో జరుగుతున్న నాలా విస్తరణ పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేగవంతంగా నాలా నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. పనులు పూర్తయితే మురుగు నీటి పారుదల సాఫీగా సాగి ముంపు సమస్య పునరావృతం కాదన్నారు. మంత్రి కార్యాలయ అధికారి రాయబాగి గోపాలకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జలంధర్‌రెడ్డి, రవీంద్ర సాగర్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

ఇటలీలో ఉద్యోగాల పేరుతో కుచ్చుటోపీ!

మధురానగర్‌లో బాధితుల ఆందోళన

నేరేడ్‌మెట్: ఇటలీలో ఉద్యోగాల పేరుతో లక్షల రూపాయలు దండుకొని నిరుద్యోగ యువతకు కుచ్చుటోపీ పెట్టిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం నేరేడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలోని మధురానగర్‌లో నిర్వాహకులు ఉంటున్నట్లు భావిస్తున్న ఇంటి ఎదుట పలువురు బాధితులు, కుటుంబసభ్యులతో కలిసి ఆందోళనకు దిగారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు సాయికృష్ణ, జంగయ్య, అభిషేక్, అనురూప్, శ్రీనివాస్ తదితరులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...అపర్ణ అనే మహిళ సుమారు ఏడాదిన్నర క్రితం స్థానికంగా మై స్కూల్ ఆఫ్ ఇటలీ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇటలీ భాషపై శిక్షణ ఇవ్వడంతోపాటు ఆ దేశంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికింది. ఇందుకు ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.2లక్షల వరకు దాదాపు పది మంది నుంచి డబ్బులు దండుకుంటున్నట్లు బాధితులు ఆరోపించారు.4 నెలలు తరువాత వీసా తదితర ఏర్పాట్లు చేస్తానని నిర్వాహకురాలు ఇటలీకి వెళ్లిపోయింది. గురువారం మధురానగర్‌లోని ఆమె ఇంటికి వచ్చారనే సమాచారం అందుకున్న బాధి



బాధితుల ఆందోళన

తులు అక్కడికి చేరుకొని ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సమాచారం తెలుసుకున్న నేరేడ్‌మెట్ ఎస్ఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. బాధితులు విషయాన్ని ఎస్ఐ దృష్టికి తీసుకుచ్చారు.ఇంటికి తాళం వేసి ఉండటంతో తనిఖీకి కోర్టు అనుమతి తీసుకుంటామని ఎస్ఐ చెప్పారు. దీంతో బాధితులు శాంతించి వెళ్లిపోయారు. ఈ విషయమై నేరేడ్‌మెట్ సీఐ జగదీష్‌చందర్‌ను సాక్షి వివరణ కోరగా ఇందుకు సంబంధించి ఏడు నెలల క్రితమే బాధితులు ఫిర్యాదు మేరకు నిర్వాహకులపై కేసు నమోదైందని, విచారణ కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు.

ఆర్ఎంపీకి ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ: రామాంతపూర్‌లో 14 సంవత్సరాలుగా ఆర్ఎంపీగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చింతెట్టి యాదగిరికి ఓయూ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రొ.సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో ఆచార్య రవ్వా శ్రీహరి 'తెలుగు రచనలు-సమగ్ర పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.



సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన

కీసర: మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన రైతులను ప్రధాన మంత్రి కృషి వికాస్ యోజన పథకం (పీఎంకేవీవై) క్రింద మేడ్చల్ మండలంలోని గిర్మాపూర్ గ్రామానికి గురువారం తీసుకెళ్లామని మండల వ్యవసాయాధికారి కవిత తెలిపారు. గిర్మాపూర్ గ్రామంలో సేంద్రియ పద్ధతిలో (ఆర్గానిక్) చేస్తున్న పంటల సాగుపై రైతలకు అవగహన కల్పించామన్నారు. జీవామృతం, పంచగవ్య తయారి విధానాన్ని చూపించామని తెలిపారు.



గిర్మాపూర్‌లో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తున్న యాద్గార్‌పల్లి గ్రామ రైతులు

నిఘా నేత్రాలు

- నిందుతులను పట్టుకోవడంలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలు
- సీసీ కెమెరాల ఏర్పాటుతో తగ్గుమఖం పడుతున్న నేరాలు
- ఎన్‌హెచ్ 44, రాజీవ్ రహదారి, రద్దీ ప్రాంతాల్లో వందకు పైగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన పోలీసు శాఖ



మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

మేడ్చల్‌రూరల్: చోరీలకు పాల్పడిన, ప్రమాదాలు చేసిన వ్యక్తులను గుర్తించి పట్టుకోవడానికి సీసీ కెమెరాలు పోలీసులకు వజ్రాయుధంగా మారాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వివిధ సంఘటనల్లో నిందుతులను గుర్తించి కేసు త్వరితగతిన పరిష్కరించడానికి పోలీసుశాఖ సత్ఫలితాలను సాధిస్తోంది. మేడ్చల్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై పోలీస్‌స్టేషన్ సమీపంలో, వివేకానంద విగ్రహం, బస్ డిపోల సమీపంలో, మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇటీవల మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ చౌరస్తా, పూడూర్ చౌరస్తా లతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాలు, నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను పోలీసుశాఖ ఏర్పాటు చేస్తోంది.



మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల ఫుటేజీ దృశ్యం

ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేసుకుని నిత్యం పోలీసులు ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అంతే కాకుండా మేడ్చల్ పోలీసులు పట్టణంలోని కాలనీ వాసులకు సీసీ కెమెరాలపై పోలీసులు అవగాహన కల్పించి ఆయా కాలనీల అసోసియేషన్ల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

కేసులు ఛేదించడంలో కీలకం...

మేడ్చల్ పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో డబ్బు జమ చేసేందుకు వచ్చిన ఓ ఖాతాదారుడు నుంచి దుండగుడు డబ్బులను దోచుకెళ్లాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు బ్యాంక్‌లో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు. శామీర్‌పేట్ మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్ధినిలు మృతి చెందారు. అర్ధరాత్రి సమయంలో జరిగి ఈ ప్రమాదంలో విద్యార్థుల వాహనాన్ని వెనుక ఉన్న లారీయే ప్రమాదానికి కారణమని అందరూ భావించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా బొలేరో వాహనం వారిని ఢీకొట్టిందని అతను తెలిపాడు. దీంతో శామీర్‌పేట్ పోలీసులు సంఘటన స్థలం దగ్గరలో ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించిగా ప్రమాదానికి కారణమైంది బొలేరో వాహనమేనని నిర్ధారించారు. వాహన నంబర్‌ను గుర్తించి పట్టుకున్నారు. ఇలా గతంలో పలు సంఘటనల్లో నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్డాయి. అదే విధంగా నేరాలు కూడా తగ్గుముఖం పట్టాయి.

ప్రతీ ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



వ్యాపారులు, పెట్రోల్ బంకుల్లో, బ్యాంకుల్లో, కాలనీల్లో, అపార్ట్‌మెంట్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, నిందుతులను వెంటనే పట్టుకునేందుకు ఎంతో ఉపయోగపడుతాయి. రద్దీ ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక నాయకులు ముందుకు రావాలి.

– అందె శ్రీనివాస్, పేట్ బషీరాబాద్ ఏసీపీ

మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం



పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన ప్రాంతాల్లో, గ్రామాల్లో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. వారి నుంచి అనుమతులు రాగానే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్నాం. అపార్ట్‌మెంట్‌లలో, కాలనీలలో స్థానికుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

– వెంకట్‌రెడ్డి, మేడ్చల్ సీఐ

నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

శామీర్‌పేట్: ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉద్దమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థ మండలంలోని తూంకుంట గ్రామ పరిధిలోని హనీ ఫ్రూట్స్ సంస్థ సహకారంతో 40 బెంచీలు (కుర్చీలు) గురువారం పాఠశాలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎన్నో పథకాలు, కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడొద్దని హనీఫ్రూట్స్ సంస్థ వారు బెంచీలు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణుగౌడ్, ఎంఈఓ వసంతకుమారి, హనీఫ్రూట్స్ ప్రతినిధులు హన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌లు అశోక్, కిశోర్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు బెంచీలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

స్వచ్ఛ మేడ్చల్‌కు కృషి చేయాలి

మేడ్చల్: మేడ్చల్ పట్టణాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రగామి నిలిపేందుకు అందరూ కృషి చేయాలని కమిషనర్ రాంరెడ్డి అన్నారు. గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో వివిధ స్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన కేంద్ర బృందం ఈనెల 8వ తేదిన పట్టణంలో పర్యటిస్తుందని తెలిపారు. ప్రతి కాలనీలో, పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కలిపిస్తున్నామని చెప్పారు. స్వచ్ఛ మేడ్చల్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈ రాకేష్‌రెడ్డి, మేనేజర్ వెంకట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ రాంరెడ్డి

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని కాచివానిసింగారం, ప్రతాపుసింగారం గ్రామాల్లో శుక్రవారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్ రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

పింఛన్ లబ్ధిదారులు తమ వివరాలను సరి చేసుకోవాలి

మేడ్చల్: ఆసరా పింఛన్ లబ్ధిదారులు తమ ధ్రువపత్రాలను నగర పంచాయతీ కార్యాలయంలో పునః పరిశీలించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి కోరారు. లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు నంబర్, బ్యాంకు ఖాతాలను నగరపంచాయతీ కార్యాలయంలో సరి చూసుకోవాలని సూచించారు.

నియామకం



రవీంద్ర ప్రసాద్ తివారీ

కీసర: పర్యావరణ పరిరక్షణ సమితి నాగారం గ్రామ కన్వీనర్‌గా రవీంద్రప్రసాద్ తివారీ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ కొంపల్లి మోహన్‌రెడ్డి గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి తరలించే వరకు ప్రజల పక్షాన పోరాడతామని రవీంద్ర ప్రసాద్ అన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

కీసర: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి జేవ్యా కోరారు. గురువారం గోధుమకుంట గ్రామంలో గాలికుంటు టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోగారం పశువైద్యుడు డా.ప్రవీణ్, ఉపసర్పంచ్ రాజలింగం, ఎంపీటీసీ సభ్యుడు మంచాల పెంటయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం ఇవ్వలేదని దాడి

కుత్బుల్లాపూర్: మద్యం బాటిల్ ఇవ్వలేదని దుకాణ క్యాషియర్‌పై భౌతిక దాడికి దిగిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సుచిత్ర నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఉజ్వల వైన్స్ దుకాణానికి ఈ నెల 3న శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి మద్యం కోసం కారులో వచ్చాడు. మీ యాజమాని నాకు తెలుసునని అప్పు ఇవ్వాలని కోరాడు. దుకాణంలో ఉన్న క్యాషియర్ సంతోష్ ఇవ్వలేమని చెప్పాడు. అనంతరం కారులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి క్రెడిట్ కార్డులతో మద్యం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనను దుర్భాషలాడి, భౌతికదాడికి యత్నించినట్లు బాధితుడు సంతోష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

'దళితులపై దాడులను అరికట్టేంత వరకు ఉద్యమిస్తాం

చింతల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నాయని టీమాస్ మేడ్చల్ జిల్లా కమిటీ కన్వీనర్ చింతల యాదయ్య ఆరోపించారు. గురువారం టీమాస్ చింతల్ డివిజన్ కమిటీని భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య, మేడ్చల్ కమిటీ సభ్యులు జేమ్స్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దళితులపై బహిరంగ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. తెలంగాణాలో రేషన్ బియ్యం నిలిపి వేయడం దారుణమన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకం పెద్ద స్కామ్ అని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డివిజన్ కమిటీ అధ్యక్షుడు అంజన్న, లింగస్వామి, లక్ష్మి, అశోక్, చంద్రమౌళి, ఏసు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం


అరుణ్ కుమార్ (ఫైల్)

జీడిమెట్ల: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. చింతల్ డివిజన్ చంద్రగిరి నగర్‌కు చెందిన నాగభూషణం కుమారుడు అరుణ్ కుమార్ (30) ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నెల 3న రాత్రి 8 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో గురువారం తండ్రి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అశ్రు నయనాల మధ్య శ్రీనివాస్ అంత్యక్రియలు


శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


నివాళులర్పిస్తున్న సాక్షి సిటీ బ్యూరో చీఫ్ విజయ్‌కుమార్

ఘట్‌కేసర్‌టౌన్: సీనియర్ జర్నలిస్టు ఘట్‌కేసర్ మండలం సాక్షి విలేకరి కాంటేకర్ శ్రీనివాస్ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లో గురువారం జరిగాయి. ఆయన కుటుంబ సభ్యులను సాక్షి ప్రతినిధులు, పలువురు యూనియన్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాక్షి సిటీ బ్యూరో చీఫ్ విజయ్‌కుమార్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బ్యూరోచీఫ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ బ్యూరో చీఫ్, మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు రంగు వెంకటేష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే రంగారెడ్డి అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తరుపున పౌరసరఫరాల శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి, సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్‌గౌడ్, టీడీపీ అధ్యక్షుడు వెంకటేష్‌ముదిరాజ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఆర్థిక సహాయం...

విలేకరి అంత్యక్రియలకు సాక్షి యాజమన్యం రూ.5 వేలు, రంగు రాజమ్మ సేవా సమితి నిర్వాహకుడు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు రంగు వెంకటేష్‌గౌడ్ రూ.5 వేలు, టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూ.5 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

సమస్యలను ఏకరవు పెట్టిన గ్రామస్తులు

కీసర: కీసర అనుబంధ గ్రామమైన వన్నిగూడా గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ చినింగని గణేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని శ్మశానవాటిక వద్ద బోరు, ప్రహరీ నిర్మాణం చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని డ్వాక్రా సంఘం మహిళల కోసం కమ్యూనిటీహాల్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు, అవసరమైన వారికి కొత్త రేషన్‌కార్డులు, గ్రామంలో కొత్తగా రేషన్‌షాపును ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్, గ్రామకార్యదర్శి సుదీర్, వీఆర్ఓ నరేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట్: మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్, దేవరయాంజాల్ గ్రామాలలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. సభలో గ్రామస్తులు సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు. పాలకులు వాటిపై చర్చించి సమస్యలను పరిష్కరించి గ్రామంలో దశలవారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ సర్పంచ్‌లు వెంకటేశ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


వన్నిగూడా జరిగిన గ్రామసభలో పాల్గొన్న నేతలు, గ్రామస్తులు

వృథాగా తాగునీరు


ఉద్దమర్రి పాఠశాల ఆవరణలో ఉన్న సంపు నుంచి వృథాగా పోతున్న తాగునీరు



శామీర్‌పేట్: ఉద్దమర్రి గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోవైపు అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా తాగునీరు వృథాగా పోతున్నాయి. మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి గోదావరి జలాలు చేరుకోవడంతో ఆ నీటిని గ్రామంలోని ప్రధాన సంపులలో నిల్వ చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిత్యం పైపులు లీక్ అవుతూ తాగునీరు వృథాగా పోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజ్‌లను అరికట్టి ఇంటింటికీ తాగునీరు అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు


ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలుతున్న మేడ్చల్ టీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజును మండల టీఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శైలజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య


అనుష(ఫైల్)

మేడ్చల్‌రూరల్: ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై నాయుడు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని హనుమాన్‌కాలనీలో నివాసం ఉండే డొల్క భాగ్యలక్ష్మి మూడో కూతురు డొల్క అనుష(17) మేడ్చల్ పట్టణంలోని స్కాలర్స్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. అనుష గత 15 రోజులుగా కళాశాలకు వెళ్లకుండా ఇంట్లో ఉంటోంది. కాగా గురువారం సాయంత్రం ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకుని మృతురాలి తల్లి వెంటనే అనుషను మెడిసిటీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అనుష మరణించట్లు వైద్యులు వెల్లడించారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాయీబ్రాహ్మణులకు కుర్చీలు పంపిణీ


కుర్చీలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ దంపతులు

శామీర్‌పేట్: దేవరయాంజాల్ గ్రామంలోని నాయీ బ్రాహ్మణులకు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ కుర్చీలను పంపిణీ చేశారు. తన తండ్రి యాదగిరిముదిరాజ్ జ్ఞాపకార్థం రూ.1.4 లక్షల విలువ గల 10 కుర్చీలను అందజేశానని తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్న వారిపై కేసు నమోదు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ కుమ్మరి బస్తీకి చెందిన కవిత మాసాయిపేట్‌కు చెందిన వెంకట రామకృష్ణతో 2012లో వివాహం జరిగింది. విహహం సమయంలో రూ.50 వేల నగదు, 10 తులాల బంగారం, ఇతర గృహోపకరణాలు కట్నం రూపంలో ఇచ్చారు. సంవత్సరం తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని కవితను హింసించడం మొదలు పెట్టారు. దీంతో కవిత తల్లిదండ్రుల ఇంట్లోనే రెండేళ్లుగా ఉంటోంది. కవిత ఫిర్యాదు మేరకు ఆడపడుచులు రామేశ్వరీ, రమాదేవి, రామలక్ష్మి, నాగలక్ష్మి, కవితి భర్త సోదరులు రామగౌడ్, రామగోపాల్‌పై గృహహింస, అదనపు కట్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6

కుత్బుల్లాపూర్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కుత్బుల్లాపూర్: 97053 47192
జగద్గిరిగుట్ట: 95530 22224
సుభాష్‌నగర్: 79893 83158
దుండిగల్: 93908 40390
సూరారం: 98493 50144
గాజులరామారం: 99516 16081
చింతల్: 98666 59286
జీడిమెట్ల: 99085 05819



రంగారెడ్డినగర్: 98666 59286
నిజాంపేట్: 97053 48167

రెండు సంవత్సరాలుగా ఇలా..

సుభాష్‌నగర్: మందుబాబులకు కోర్టు బూచి పట్టుకుంది. కోర్టుకు హాజరు కావాలని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నుంచి సమాచారం వస్తున్నా.. తమ వాహనాలు పోయినా సరే కోర్టుకు వెళ్లేందుకు కొంత మంది మందుబాబులు వెనుకంజ వేస్తున్నారు. ఇలా రెండు సంవత్సరాల నుంచి సుమారు 180 ద్విచక్ర వాహనాలు పీఎస్‌లో వృథాగా పడి తుప్పు పడుతున్నాయి. వివరాలు.. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2015 నుంచి 200 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఇందులో డ్రైవింగ్ లైసెన్స్, సరైన ధ్రువ పత్రాలు లేనివి 20 వాహనాలు ఉండగా, మద్యం సేవించి పోలీసులకు చిక్కినవి 180 వాహనాలు. కానీ వీరికి వారం రోజులకు ఒకసారి మెసేజ్ పెట్టినా ఒక్క మందుబాబు కూడా ముందుకు రావడం లేదు. కోర్టుకు వెళితే శిక్ష పడుతుందని, ఇంట్లో పెద్ద వారికి తెలుస్తుందనే భయంతో వారు హాజరు కావడం లేదని పోలీసులు పేర్కొంటున్నారు.

డీసీపీకి లేఖ రాశాం...

పట్టుబడిన వాహనాలు ఎవరూ తీసుకోకపోవడంతో ఆరు నెలల క్రితమే డీసీపీకి లేఖ రాశామని పోలీసులు తెలిపారు. పై నుంచి ఆదేశాలు వచ్చిన తరువాత వాహనాలను తరలిస్తామని లేదా వేలం వేస్తామని పేర్కొన్నారు.



జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్‌లో పేరుకుపోయిన వాహనాలు

క్రికెట్‌లో రాణిస్తున్న అక్కాచెల్లెళ్లు

అండర్-16 జట్టుకు చంద్రస్మిత ఎంపిక

కుత్బుల్లాపూర్: ఈ అక్కాచెల్లెళ్లు క్రీడల్లో రాణిస్తున్నారు. బాలురికి ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల పైపులైన్ రోడ్డులో ఉండే గురుప్రసాద్, సత్యవతిల కుమార్తెలు చంద్రస్మిత (13) తొమ్మిదవ తరగతి, హన్సిక (10) 5వ తరగతి చదువుతున్నారు. చిన్నప్పటి నుంచి క్రికెట్‌పై మక్కువ ఉన్న చంద్రస్మిత మొదట వెంకటపతిరాజు క్రికెట్ అకాడమీలో 2011లో చేరింది. నాటి నుంచి ప్రాక్టీస్ మొదలు పెట్టిగా 2017-18 సం.లో ప్రకటించిన అండర్-16 హైదరాబాద్ టీమ్‌లో సభ్యురాలిగా ఎంపికైంది. కేరళలో జరిగిన మ్యాచ్‌లలో తనదైన శైలిలో రాణించింది. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో ఆలౌండర్ ప్రతిభను కనబరుస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం వెన్నెలగడ్డ రావూస్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న చంద్రస్మిత తన సోదరి హన్సికను సైతం ప్రాక్టీస్‌కు తీసుకు వచ్చి కోచ్ నర్సింగ్ రావు (నర్సింగ్) వద్ద మెలకువలు నేర్పిస్తోంది. ఉదయం 5 గంటల నుంచే క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తున్నారు. క్రికెట్‌తో పాటు రన్నింగ్ చేస్తున్న ఈ అక్కాచెల్లెళ్లు ఔరా అనిపిస్తున్నారు.

జిల్లా స్థాయిలో కూడా రాణిస్తున్న వైనం

ఆరేళ్లుగా క్రికెట్టే సర్వస్వం అనుకుంటూ చంద్రస్మిత జిల్లా స్థాయిలో జరిగే ఏ క్రికెట్ టోర్నీలోనైనా పాల్గొంటూ రాణిస్తోంది. గడిచిన నాలుగేళ్లలో ప్రతి సంవత్సరం 300 పైచిలుకు పరుగులు సాధించి అత్యధిక స్కోరర్‌గా రికార్డు తిరగరాస్తోంది. ఇటీవల జరిగిన పలు క్రికెట్ టోర్నమెంట్లలో రాణించగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొని అండర్-16కు ఎంపికైంది. అంతే కాకుండా సౌత్ ఇండియా చాంపియన్ షిప్ సాధించిన తెలంగాణ జట్టులో సభ్యురాలు కావడం విశేషం. రానున్న రోజుల్లో మరిన్ని మ్యాచ్‌లలో రాణించి జాతీయ జట్టులో స్థానం సాధిస్తానని చంద్రస్మిత ధీమా వ్యక్తం చేస్తోంది.



హన్సిక, చంద్ర స్మిత



గెలుపొందిన బహుమతులతో చంద్రస్మిత

న్యూస్ బాక్స్

టీఎస్ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ప్రసాద్‌గౌడ్

కుత్బుల్లాపూర్: తెలంగాణ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన నల్ల ప్రసాద్‌గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ప్రసాద్‌కు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లపై త్వరలోనే కార్యచరణ రూపొందించి ఆందోళన చేపడతామని, స్కూల్ యాజమాన్యాలు కూడా సహకరించాలని పేర్కొన్నారు.



నల్ల ప్రసాద్‌గౌడ్

'పొగ' బెడుతున్నారు..!



వ్యర్థాలకు నిప్పు పెట్టిన దృశ్యం

సుభాష్‌నగర్: సూరారం డివిజన్ శ్రీకృష్ణనగర్ చెరువు వద్ద గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు వ్యర్థాలను తగులబెట్టారు. దీంతో ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగలు వ్యాపించాయి. మంటల నుంచి వెలువడుతున్న ఘాటైన వాసనలతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. సుమారు గంటసేపు పెద్ద ఎత్తున పొగలు ఆ పరిసర ప్రాంతాల ప్రజలను ఇబ్బందుల పాల్జేశాయి. అనంతరం తగ్గుముఖం పట్టడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

7న ముత్యాలమ్మ జాతర

సుభాష్‌నగర్: గాజులరామారం గ్రామంలో ఈ నెల 7న (ఆదివారం) ముత్యాలమ్మ దేవి జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ డి.రాజయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఒగ్గుకథ, బోనాల సమర్పణ, సాయంత్రం ఫలహారం బండి ఊరేగింపు, పోతరాజుల విన్యాసం తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఎక్సైజ్ సిబ్బందికి అవార్డులు

కుత్బుల్లాపూర్: గుడుంబాను అరికట్టడంలో సఫలీకృతం అయిన పలువురు అధికారులకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేశారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ ఎస్‌ఐ సంజీవరెడ్డి తో పాటు బాలానగర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ శివలకు అకున్ సబర్వాల్ అవార్డులను అందజేశారు. మేడ్చల్ డివిజన్ దుండిగల్ తండా, సారెగూడెం, గాగిల్లాపూర్ తండా ప్రాంతాల్లో గతంలో గుడుంబా విచ్చల విడిగా తయారు చేస్తు విక్రయించేవారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ గణేశ్‌గౌడ్ నేతృత్వంలో సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో తండావాసులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎస్‌ఐ సంజీవరెడ్డి ఇందుకు ప్రత్యేకంగా టీమ్‌ను తయారు చేసి వారిలో మార్పును తీసుకు వచ్చారు. దీంతో అధికారులు ఎస్‌ఐ సంజీవరెడ్డిని అవార్డుకు ఎంపిక చేశారు.



అకున్ సబర్వాల్ నుంచి అవార్డును అందుకుంటున్న ఎస్‌ఐ సంజీవరెడ్డి

రోగులకు అల్పాహారం పంపిణీ

చింతల్: లార్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గాంధీ ఆస్పత్రి వద్ద రోగులకు అందిస్తున్న అల్పాహారం 21వ రోజుకు చేరింది. గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సూర్యరాజ్, సభ్యుడు శ్యామ్‌కుమార్‌లు హాజరై అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా లార్డ్ వెల్ఫేర్ వ్యవస్థాపకుడు సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ అల్పాహార పంపిణీ వచ్చే నెల 21వ తేది వరకు కొనసాగుతుందని, ప్రతినెలా నాలుగు రోజుల పాటు అందజేస్తామన్నారు.



గాంధీ ఆస్పత్రి వద్ద అల్పాహారం అందజేస్తున్న దృశ్యం

వైజ్ఞానిక ప్రదర్శన అదుర్స్...

సూరారం: షాపూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జన్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమానికి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయిబాబా ముఖ్య అతిథిగా హాజరై నమూనాలను పరిశీలించారు. మొత్తం 14 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా మల్లంపేట పాఠశాల ప్రథమ స్థానం, భగత్‌సింగ్‌నగర్ పాఠశాల రెండవ స్థానం, షాపూర్‌నగర్ మూడవ స్థానాల్లో నిలిచాయి. విర్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వెంకట్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం బాల బుచ్చమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన నమూనాలు

అక్రమ పార్కింగ్‌లతో పరేషాన్

చింతల్: ఐడీపీఎల్-జగద్గిరిగుట్ట ప్రధాన రోడ్డు అక్రమ పార్కింగ్‌లతో కుంచించుకుపోతున్నది. డీసీఎంలు, కార్లు, ఇసుక డంపింగ్‌లకు అడ్డాగా మారడంతో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. అలాగే రంగారెడ్డినగర్ బస్టాపు వద్ద ఓ వ్యక్తి రోడ్డుపై షెడ్డు ఏర్పాటు చేశాడు. దానిముందు కూడా పలువురు వాహనాలు నిలపడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన రోడ్లను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన ఐలా, జీహెచ్‌ఎంసీ, ఆర్ అండ్ బీ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ పార్కింగ్‌లను, రోడ్డు కబ్జాలను అరికట్టాలని కోరుతున్నారు.



రంగారెడ్డినగర్ బస్టాప్‌లో నిలిపిన వాహనాలు

ఘనంగా ఎమ్మెల్సీ రాజు జన్మదిన వేడుకలు


శంభీపూర్ రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ మైనంపల్లి, ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ సన్న కవిత


మంత్రి కేటీఆర్‌కు బొకే అందజేస్తున్న ఎమ్మెల్సీ రాజు


రాజును శాలువతో సత్కరిస్తున్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్ గౌడ్


ఎమ్మెల్సీకి బొకే అందజేస్తున్న దొంతిరి నర్సింహారెడ్డి


శుభాకాంక్షలు తెలుపుతున్న జెమ్మి దేవేందర్


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శంభీపూర్ రాజు

దుండిగల్: ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శంభీపూర్ గ్రామానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బొకెలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంత్‌రావు, ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ సన్న కవిత, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, విజయ్‌శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు అనంతస్వామి, చింతల లక్ష్మి, కావలి గణేష్, జెమ్మి నాగమణి దేవేందర్, నేతలు సురేష్‌రెడ్డి, మిద్దెల బాల్‌రెడ్డి, పి.వి రాజు, ఎన్.నర్సింగ రావు, శంకర్ చౌహాన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. అంతక ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులను శంభీపూర్ రాజు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

వృథాగా పోతున్న గోదావరి జలాలు!


సుభాష్‌నగర్‌కు వెళ్లే రోడ్డులో...

సుభాష్‌నగర్: జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సుభాష్‌నగర్‌కు వెళ్లే దారిలో బీర్ ఫ్యాక్టరీ సమీపంలో ప్రతి నిత్యం రోడ్డు చిత్తడిగా మారుతోంది.. వాటర్ వర్క్స్ అధికారులు టెస్టింగ్ పేరిట విలువైన జలాలను రోజుల తరపడి వదులుగా వృథా చేస్తున్నారు. ఆ దారి గుండా రాక పోకలు సాగించే వాహనదారులు దీంతో ఇబ్బందులకు గురవుకున్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

యువకుడి అదృశ్యం


అరుణ్ కుమార్ (ఫైల్)

జీడిమెట్ల: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. చింతల్ డివిజన్ చంద్రగిరి నగర్‌కు చెందిన నాగభూషణం కుమారుడు అరుణ్ కుమార్ (30) ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నెల 3న రాత్రి 8 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో గురువారం తండ్రి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

‘దళితులపై దాడులను అరికట్టేంత వరకు ఉద్యమిస్తాం ’

చింతల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నాయని టీమాస్ మేడ్చల్ జిల్లా కమిటీ కన్వీనర్ చింతల యాదయ్య ఆరోపించారు. గురువారం టీమాస్ చింతల్ డివిజన్ కమిటీని భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య, మేడ్చల్ కమిటీ సభ్యులు జేమ్స్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దళితులపై బహిరంగ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. తెలంగాణాలో రేషన్ బియ్యం నిలిపి వేయడం దారుణమన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకం పెద్ద స్కామ్ అని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డివిజన్ కమిటీ అధ్యక్షుడు అంజన్న, లింగస్వామి, లక్ష్మి, అశోక్, చంద్రమౌళి, ఏసు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు


డీజీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

జగద్గిరిగుట్ట: తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డికి టీఎంజేఏసీ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కమ్మెట భూపాల్ ముఖ్య నాయకులతో డీజీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తెలంగాణ పోలీసులు చేస్తున్న కృషిని కొనియాడారు. మైసన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జోరుగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లు



నియామక పత్రం అందుకుంటున్న విద్యార్థిని

జగద్గిరిగుట్ట: బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లు ఊపందుకున్నాయి. టీసీఎస్, క్యాప్ జెమిని వంటి దిగ్గజ సంస్థలు పెద్ద సంఖ్యలో రిక్రూట్‌మెంట్ చేస్తున్నాయి. టీసీఎస్‌లో 228 మంది విద్యార్థులు, క్యాప్ జెమినిలో 92 మంది ఉద్యోగాలు సంపాదించారు. ఇప్పటి వరకు 43 కార్పొరేట్ సంస్థలు 648 మంది విద్యార్థులను తమ తమ సంస్థల్లో చేర్చుకున్నారు. గరిష్టంగా రూ.14 లక్షలు వార్షికాదాయాన్ని అందజేస్తున్నట్లు నియామక అధికారి తెలిపారు.

మద్యం ఇవ్వలేదని దాడి

కుత్బుల్లాపూర్: మద్యం బాటిల్ ఇవ్వలేదని దుకాణ క్యాషియర్‌పై భౌతిక దాడికి దిగిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సుచిత్ర నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఉజ్వల వైన్స్ దుకాణానికి ఈ నెల 3న శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి మద్యం కోసం కారులో వచ్చాడు. మీ యాజమాని నాకు తెలుసునని అప్పు ఇవ్వాలని కోరాడు. దుకాణంలో ఉన్న క్యాషియర్ సంతోష్ ఇవ్వలేమని చెప్పాడు. అనంతరం కారులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి క్రెడిట్ కార్డులతో మద్యం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనను దుర్భాషలాడి, భౌతికదాడికి యత్నించినట్లు బాధితుడు సంతోష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

రోగికి పునర్జన్మ ప్రసాదించిన వైద్యులు

మల్లారెడ్డి- నారాయణ ఆస్పత్రి ఘనత


సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ కమల్‌కుమార్

సుభాష్‌నగర్: ప్రాణాలు పోయాయనుకున్న ఓ వ్యక్తికి మల్లారెడ్డి– నారాయణ ఆస్పత్రి వైద్యులు ప్రాణాలు పోసి కొత్త జీవితాన్ని అందించారు. సూరారం మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ కమల్‌కుమార్ చావల్ వివరాలు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన రైతు శ్రీనివాస్‌రెడ్డి డిసెంబర్ 30న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో గుండె నొప్పితో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చాడని, రాగానే డాక్టర్లు సంప్రదించే సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని తెలిపారు. సిబ్బంది వైద్యుల దృష్టికి తీసుకువెళ్లే సమయానికి ఆయనలో కదలిక లేదని, అప్పటికే అతను మృతి చెంది ఉంటాడని నిర్ధారణ వచ్చినట్లు తెలిపారు. అతని ఛాతీపై గట్టిగా ఒత్తడంతో పది నిముషాల తరువాత గుండె కొట్టుకోవడం, ఆయనలో కదలిక వచ్చిందన్నారు. అనంతరం వెంటనే శ్రీనివాస్‌రెడ్డిని ఐసీయూలో ఉంచి డాక్టర్ కీర్తిక, చావల్‌లు యాంజియోగ్రామ్, ప్రైమరీ అంజియోప్లాస్టి చేసి అతని ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్ చేశారని, తన ప్రాణాలు కాపాడిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ కిషోర్‌సింగ్, డాక్టర్లు ప్రకాష్, గురు చైతన్య, రాజ్‌బహదూర్‌గౌడ్ ఉన్నారు.

బస్ డిపో ఏర్పాటు.. సీపీఐతోనే సాధ్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు సీపీఐతోనే సాధ్యమని ఆ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలయ్య అన్నారు. గురువారం మగ్దుమ్‌నగర్‌లో కార్యకర్తల సమావేశం కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో డిపో ఏర్పాటుపై చేసిన వాగ్దానం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. డిపో ఏర్పాటు కేసం సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6
ఉప్పల్



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఉప్పల్:	97053 48172	నాచారం:	97054 44097
ఏఎస్‌రావునగర్:	99511 36595	కుషాయిగూడ:	98482 67088
కాప్రా:	99487 88266	మల్లాపూర్:	90100 15503
బోడుప్పల్:	97053 47203	హబ్సిగూడ:	9849460939
రామంతాపూర్:	90102 00203	మేడిపల్లి:	90100 15963

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

కుషాయిగూడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య సూచించారు. గురువారం టీఆర్ఎస్ మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కార్యకర్తల సమావేశం వార్డు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, బోదాస్ రవి, రఘు, రతన్ సూర్యప్రకాశ్, భాగ్యమ్మ, కృష్ణవేణి, అలివేలు, భారతి, శోభా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

కల్వర్టు నిర్మాణం కలేనా?

- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని నాచారం కల్వర్టు పనులు
- ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం శూన్యం
- ముచ్చటగా మూడుసార్లు టెండర్లు

మల్లాపూర్: చిన్న వర్షం వచ్చి నాచారం పటేల్ కుంట చెరువులో నీటి మట్టం పెరిగితే చాలు లోతట్టు ప్రాంతవాసులు జాగారం చేయాల్సిందే. చిన్నపాటి వర్షం కురిసినా దిగువ ప్రాంతాలనైన ఇందిరానగర్, రాఘవేంద్రనగర్, శ్రీరామ్‌నగర్, ఎర్రకుంట కాలనీ, వీరారెడ్డినగర్, కార్తికేయనగర్ కాలనీలోని ఇళ్లలోకి చేరి సర్వస్వం కోల్పోవాల్సి వస్తోంది. గత 10 ఏళ్లుగా ఈ సమస్య నాచారం వాసులను పట్టి పీడిస్తోంది. ప్రణాళికాబద్ధం లేని ఆర్అండ్‌బీ, జీహెచ్‌ఎంసీ అధికారుల పనితీరుతో సమస్య పరిష్కారం కాలేకపోతుంది. ఇంజనీరింగ్ అధికారులు సరైన ప్రణాళిక పాటించని కారణంగా ఇప్పటికీ కల్వర్టు ఎత్తు పెంచలేదు.

చిన్నపాటి వర్షం కురిస్తే అంతే..

నాచారం కల్వర్టు నిర్మించకుంటే వచ్చే వర్షాకాలనికైనా నాచారం వాసులకు తిప్పలు తప్పటం లేదు. చిన్నపాటి వర్షం పడితే చాలు నాలుగు నుంచి ఐదు అడుగుల వరకు వర్షం చేరి ప్రధాన రహదారి జలమయమై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. దీనితో హబ్సిగూడ నుంచి ఈసీఐఎల్ వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు.


నాలా కల్వర్టు వద్ద జలమయమైన నాచారం ప్రధాన రహదారి (ఫైల్)

అక్కడి నుంచి ఇలా వర్షపు నీరు చేరుతుంది..

మల్కాజ్‌గిరి చెరువు, సఫిల్‌గూడ చెరువు, బండ చెరువు, తార్నాక, లాలాపేట్, మౌలాలి పారిశ్రామిక వాడ నుంచి నాచారం పటేల్ కుంట చెరువులోకి వచ్చి చేరుతుంది, భారీగా వరద నీరు ఒక్కసారిగా చేరడంలో నీరు అంతా దిగువ ప్రాంతాలైన రాఘవేంద్రనగర్, ఇందిరానగర్, ఎగువ ప్రాంతాలైనా అంబేడ్కర్‌నగర్, శ్రీరాంనగర్ కాలనీలోకి చేరుతుంది.

ఎన్నో వినతులు..

నాచారం కల్వర్టు ఎత్తు పెంచాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ డిప్యూటీ కమిషనర్ నుంచి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌కు ఎన్నో సార్లు వినతి పత్రాలను అందజేశారు. జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో పలుమార్లు కల్వర్టుపై కార్పొరేటర్ తమ గళాన్ని వినిపించింది.


ధర్నా చేస్తున్న కార్పొరేటర్ శాంతి (ఫైల్)

ధర్నాతో దిగివచ్చిన అధికారులు..

నాచారం లోతట్టు ప్రాంతాలు జలమయమవ్వడంతో 2016లో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ వరదనీటి వద్ద ధర్నాకు దిగారు. అర్ధరాత్రి 12 గంటలకు దీంతో నగర మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, చీఫ్ ఇంజనీరు సురేష్, ఆర్అండ్‌బీ చీఫ్ రవీందర్‌లు నాచారం కల్వర్టు పనులకు లైన్ క్లియర్ చేశారు.

మూడుసార్లు టెండర్లు..

నాచారం కల్వర్టు నూతనంగా నిర్మించేందుకు ఇప్పటివరకు ఆర్అండ్‌బీ, జీహెచ్‌ఎంసీ అధికారులు మూడుసార్లు టెండర్లను పిలిచారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయింది. అయినప్పటికీ కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో నిధులు అలానే ఉండి మూడు టెండర్లు వృథా అయిపోయాయి. మళ్లీ త్వరలో టెండర్‌ను పిలిచే అవకాశం ఉంది.

కల్వర్టు ఎత్తు పెంచే వరకు పోరాటం..



నాచారం నాలా కల్వర్టు ఎత్తు పెంచే వరకు పోరాటం ఆగదు. కౌన్సిల్‌లో, మంత్రులకు, కమిషనర్‌కు ఎన్నో విన్నతులు చేశాం. ఏడాదిన్నర నుంచి నాచారం డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. ప్రధాన సమస్యలు కల్వర్టు, దోమల బెడదను తీరుస్తాం. నాచారం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తాం. – శాంతి సాయిజెన్ శేఖర్, కార్పొరేటర్, నాచారం

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడిపల్లి: ప్రతాప్ సింగారం విద్యుత్ ఉపకేంద్రం మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతాప్‌సింగారం, కాచివాణిసింగారం, ముత్వెల్లిగూడ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండని ఫీర్జాదిగూడ ఏఈ రాజన్న గురువారం పేర్కొన్నారు. ఉపకేంద్రంలో ఫీడర్ల మరమ్మతులు నిర్వహిస్తున్న దృష్ట్యా ఈ అంతరాయం ఉంటుందన్నారు. డొమాస్టిక్, అగ్రికల్చర్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

విద్యా సంస్థల్లో సమస్యల పరిష్కారానికి కృషి



బోడుప్పల్: విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ కాకతీయ టెక్నో స్కూల్‌లో జరిగిన మేడిపల్లి, ఘట్‌కేసర్ మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని, వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, సభ్యులు సాయిబాబు, అంజన్‌రెడ్డి, నాగరాజు, పీఎల్ఎన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, రవీందర్‌రావు గంగరాజు, జైపాల్‌రెడ్డి, పల్లవి పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

మల్లాపూర్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను టీఆర్‌ఎస్‌కేవీ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శంకర్, లాల్ రమావత్, గిరికిషోర్ పాల్గొన్నారు.

గ్రామీణ, గిరిజన మహిళా పూజారులను ఆదుకోవాలి


సమావేశంలో పాల్గొన్న మహిళా పూజారులు

రామంతాపూర్: గ్రామ దేవతలు ఆవహించే గిరిజన మహిళా పూజారులను ప్రభుత్వం ఆదుకొని బ్రాహ్మణ పూజారులతో సమానంగా సౌకర్యాలు కల్పించాలని జేఎంబీ గిరిజన సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, కార్యదర్శి శీలం హరిత డిమాండ్ చేశారు. గురువారం రామంతాపూర్ కామాక్షిపురంలో గిరిజన తెగకు చెందిన పురుష పూజారులు, మహిళా పూజారుల మండల స్థాయి సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో హిందూ సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగు కాకుండా కృషి చేస్తున్న గ్రామీణ, గిరిజన పూజారులకు ప్రభుత్వం గుర్తింపు పత్రాలను ఇచ్చి, నెలకు రూ.6 వేల జీవనభృతి అందిస్తూ దూప దీప నైవేద్యాలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో మహిళా పూజారులు రాధిక, లక్ష్మి, వెన్నెల, పూజా, రేణుకా, రంగమ్మ, దేవమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

ప్రతి రోజు రూ. 30 నుంచి 40 లక్షలు వసూలు చేయాలి

ఏఎస్‌రావునగర్: సర్కిల్ పరిధిలోని టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ప్రతి రోజు 30 ప్రాపర్టీస్‌ను సందర్శించి రూ. 30 నుంచి 40 లక్షలు వసూలు చేయాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ యాదగిరిరావు ఆదేశించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో రెవెన్యూ, పారిశుధ్య విభాగం ఉద్యోగులు సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆస్తిపన్ను వసూలు కోసం టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లతో పాటు ఆయా ఏరియాలకు సంబంధించిన ఎస్ఎఫ్ఎ, జవాన్లతో కలిపి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సమావేశంలో యాదగిరిరావు మాట్లాడుతూ.. బాకాయిదారులు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి రోజు మార్చి 31వ తేదీలాగే భావిస్తూ పన్నుల వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో వాల్యువేషన్ అధికారులు సురేందర్‌గౌడ్, రవీందర్, సహాయ వైద్య, ఆరోగ్య అధికారిణి డాక్టర్ మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీసీ యాదగిరిరావు

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

మల్లాపూర్: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం నాచారానికి చెందిన ఆరుగురికి ఎమ్మెల్యే ప్రభాకర్, తహసీల్దార్ రమేష్‌కుమార్‌లు అందజేశారు. నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోతగాని గోపాల్‌గౌడ్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ. అన్వర్, హన్మంత్, బిరిధర్, చంద్రమౌళి, రాజిరెడ్డి, క్రాంతి పాల్గొన్నారు.



వీధి దీపాలను ప్రారంభించిన కార్పొరేటర్



హబ్సిగూడ: డివిజన్ పరిధిలోని లక్ష్మీకాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్ల ఆటోమెటిక్ సిస్టంను కార్పొరేటర్ భేతి స్వప్నారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..డివిజన్‌లోని అన్ని కాలనీల్లో వీధి లైట్లకు త్వరలో ఆటోమెటిక్ సిస్టంను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, ఈఈ దామోదర్‌రెడ్డి, ఏఈ వేణు, టీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శివ, ప్రదీప్‌రెడ్డి, మురళి, విఠల్ పాల్గొన్నారు.

మసీహాకు ఘనస్వాగతం



మసీహాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గ్రేస్ విమలమ్మ

కుషాయిగూడ: నెల్లూరు జిల్లా, కృష్ణపట్నంలో జరిగిన అంతర్జాతీయ రెగట్టా క్రీడా పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి గురువారం తిరిగి వచ్చిన మసీహాకు ఉప్పల్ నియోజకవర్గ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మసీహా గత నెలలో జరిగిన అంతర్జాతీయ రెగట్టా పోటీల్లో టీంరీస్ తరఫున ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆమె సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గ్రేస్ విమలమ్మతో పాటుగా సిబ్బంది మసీహా, పీఈటీలను ఘనంగా సత్కరించి అభినందించారు.

ప్లాట్ వివాదంలో నలుగురిపై కేసు నమోదు

బోడుప్పల్: ఒకే ప్లాట్‌ను ఒక వ్యక్తికి అగ్రిమెంట్, మరో వ్యక్తికి జీపీఏ, అలాగే మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తితోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదు అయిన సంఘటన గురువారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..పీర్జాదిగూడ పురపాలక సంఘం పరిధిలోని శంకర్‌నగర్ కాలనీలో నివసించే బండి జంగయ్య కుమారుడు యాదగిరిగౌడ్(54)కు స్థానికంగా సర్వే నంబరు 72,73,74, 74 పార్టులో, 56/అ లో 285 గజాల స్థలం ఉంది. యాదగిరి గౌడ్ 2016 సంవత్సరంలో స్థానికంగా ఉండే ఎస్. నాగరాజు(51)కు అగ్రిమెంట్ చేశాడు. నాగరాజు మరలా కోట్ల శంకర్ అనే వ్యక్తికి విక్రయించాడు. తొలుత అగ్రిమెంట్ చేసిన యాదగిరి గౌడ్ ఉప్పల్ భరత్‌నగర్‌కు చెందిన దేవిలాల్ జితేందర్ శర్మకు జీపీఏ ఇచ్చాడు. అదే ప్లాట్‌ను మరలా అరుణ్ శర్మకు రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ విషయం తెలుసుకున్న కోట్ల శంకర్ మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు విచారణలో ఒకే ప్లాట్‌ను ఒక వ్యక్తికి అగ్రిమెంట్, మరో వ్యక్తికి జీపీఏ, మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలింది. దీంతో ప్లాట్ యజమాని బండి యాదగిరి, క్రయ విక్రయాలు చేసిన నాగరాజు, దేవిలాల్ జితేందర్ శర్మ, అరుణ్‌శర్మపై కేసు నమోదు అయ్యింది. నాగరాజును గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా బండి యాదగిరి, జితేందర్‌శర్మ, అరుణ్‌శర్మ ప్రస్తుతం పరారీలో ఉన్నారు.

ఆర్‌ఎంపీకి ఓయూ డాక్టరేట్



చించెట్టి యాదగిరి

ఉస్మానియా యూనివర్సిటీ: రామాంతపూర్‌లో 14 సంవత్సరాలుగా ఆర్‌ఎంపీగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చించెట్టి యాదగిరికి ఓయూ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రొ.సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో ఆచార్య రవ్వా శ్రీహరి 'తెలుగు రచనలు–సమగ్ర పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభిం చింది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లపూర్ మం డలం సింగొట్టం గ్రామానికి చెందిన యాదగిరి గతంలో ఐదు పీజీ కోర్సులు పూర్తి చేశారు. ప్రభుత్వ ఉద్యో గం రాకపోవడంతో ఆర్‌ఎంపీగా రామంతపూర్‌లో స్థిరపడ్డారు. పీహెచ్‌డీ పూర్తి చేసినా విద్యాదాహం తీరక ఆయన ప్రస్తుతం తెలుగు వర్సిటీలో ఎం ఏ సంస్కృతం చదవుతున్నారు. యాదగిరిని పలువురు అభినందించారు.

డివిజన్‌లో స్వచ్ఛతకు ప్రాధాన్యం



మాట్లాడుతున్న కార్పొరేటర్ జ్యోత్స్న

రామంతాపూర్: డివిజన్ పరిధిలో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కార్పొరేటర్ గంధం జ్యోత్స్న అన్నారు. గురువారం వార్డు కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్ డీసీ డాక్టర్ యాదగిరిరావు, ఏఎంహెచ్‌ఓ ఉమాగౌరి, వార్డు మెంబర్లతో స్వచ్ఛతపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..డివిజన్ పరిధిలో పాత భూగర్భ డ్రైనేజీ పైపులైన్లతో తరచూ మ్యాన్‌హోల్‌లు, మురుగు పొంగి పొర్లుతున్నాయని, పదేళ్ల క్రితం జనాభాకు అనుగుణంగా నిర్మించిన ఈ భూగర్భ డ్రైనేజీలను ఆధునీకరణ చేసే వరకు సమస్య ఇలాగే ఉంటుందన్నారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చొరవ తీసుకొని రామంతాపూర్‌లో భూగర్భ డ్రైనేజీల ఆధునీకరణకు సహకరించాలని ఆమె డీసీని కోరారు. ఉప్పల్ డీసీ డాక్టర్ యాదగిరిరావు మాట్లాడుతూ.. సర్కిల్‌లో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు, ఎవరైనా స్వచ్ఛతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. టీఆర్‌ఎస్ నేత గంధం నాగేశ్వర్‌రావు, వార్డు మెంబర్లు విజయ, జానకి తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు



ఆందోళన చేస్తున్న స్థానికులు

రామంతాపూర్: రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్ యాదయ్య హోటల్ చౌరస్తా వివేక్‌నగర్‌లో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను పెట్టవద్దంటూ టీఆర్‌ఎస్ నేతలు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓ వైపు అనుమతులు లేకుండా నిర్మించిన మూడంతస్తుల భవనంపై సెల్‌టవర్‌ను ఏర్పాటు చేయడానికి యజమాని చర్యలు తీసుకుంటున్నారని ఈ విషయం జీహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం అందించినా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. సెల్ టవర్ ఏర్పాటుచేస్తే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి జీహెచ్‌ఎంసీ ఉప్పల్ సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వార్డు మెంబర్ జానకితో పాటు టీఆర్‌ఎస్ నేతలు సుధాకర్‌రెడ్డి, స్వప్న పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం స్థల పరిశీలన



పరిశీలిస్తున్న కార్పొరేటర్, టౌన్‌ప్లానింగ్ అధికారులు

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ హెచ్‌పీ గ్యాస్ ఎదురుగా నిర్మించనున్న ఇండోర్ స్టేడియం స్థలాన్ని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ నిధుల నుంచి డివిజన్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మేయర్ సుముఖత తెలిపినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా టైన్ ప్లానింగ్ సేకరించిన అంశాలను జీహెచ్‌ఎంసీ అధికారులకు నివేదించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మైఖేల్, టీపీఎస్ యమున, టీఆర్‌ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, రఘు, కృష్ణవేణి, అలివేలు పాల్గొన్నారు.

ముగ్గురికి జైలు, జరిమానా

ఉప్పల్: గత నెల 31వ తేదీన మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన వారిలో ముగ్గురికి జైలు శిక్షతో పాటు జరిమానాను 6వ స్పెషల్ ఎంఎం కోర్టు తీర్పును ఇచ్చినట్లు ట్రాఫిక్ సీఐ జంగయ్య తెలిపారు. ఈ.శంకర్ (43)కు ఒక రోజు జైలు, రూ.2000 జరిమానా, ఎం.మహిపాల్ (28)కు ఒకరోజు జైలు, రూ.2000 జరిమానా, బీ.శ్రీనివాస్ (48)కు రెండు రోజుల జైలు, రూ.3000లు జరిమానాను విధించినట్లు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 52 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీటిలో 9 కార్లు, 42 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

47వ రోజుకు చేరిన సంగీత దీక్షలు



బోడుప్పల్: అత్తమామలు, భర్త నుంచి న్యాయం చేయాలని కోరుతూ 47 రోజులుగా దీక్షలు చేపట్టిన సంగీతకు గురువారం రాత్రి బీజేపీ రాష్ట్ర నాయకులు నానావత్ బిక్కు నాయక్, మహిళా మండలి నాయకురాళ్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగీతకు న్యాయం జరిగే వరకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఆశ్రిత మహిళా మండలి అధ్యక్షురాలు సుజాత, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నన్నపనేని సృజన, బీజేపీ మహిళా ప్రధాన కార్యదర్శి కె.వి జయలక్ష్మి, రాధిక, సంధ్యారాణి, సువర్ణలు ఉన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అంజి



అంజికి నియామకపత్రం అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నెహ్రూనగర్‌కు చెందిన కల్వాల్ అంజి నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి, చైర్మన్ ఇంద్రయ్య, గ్యార కిరణ్‌లు అంజికి నియామకపత్రం అందజేశారు. పదవీ రావడానికి సహకరించిన కటార్ల భాస్కర్‌కు అంజి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి, పత్తి కుమార్, రాజేష్, శ్రీశైలం, నరేష్, లాలూనాయక్ ఉన్నారు.

అభినందనలు



మల్లేష్ ముదిరాజ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య

ఉప్పల్: మహాత్మ జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డును ఇటీవల ఢిల్లీలో అందుకున్న చిలుకానగర్‌కు చెందిన డీఎస్‌ఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ ముదిరాజ్‌ను బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య గురువారం ఆయనను అభినందించారు. అదే విధంగా ఈ నెల 21న మల్లేష్ ముదిరాజ్ అభినందన సభకు రావాలని ఆయనను కోరారు. ఆయనను కలిసిన వారిలో డీఎస్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్, పీజీ.సుదర్శన్, కృష్ణ, పద్మారావు ఉన్నారు.

ఇద్దరు వ్యక్తుల రిమాండ్

బోడుప్పల్: తమది కాని స్థలంలోకి ప్రవేశించి సదరు స్థల యజమానిని రాకుండా అడ్డుకుంటున్న వ్యక్తులను గురువారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం..బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని చెంగిచర్లలో సర్వే నంబరు 51లో కృష్ణారెడ్డికి స్థలం ఉంది. సదరు స్థలంలోకి కొంత మంది అక్రమంగా చొరబడి స్థల యజమానిని రాకుండా అడ్డుకుంటున్నారు. దీంతో కృష్ణారెడ్డి మేడిపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు సంతోష్, అతని భార్య పావని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో 10 మందిపై కేసు నమోదు కాగా వారు ప్రస్తుతం పరారీలో ఉన్నారు.



దోమల నివారణకు స్ప్రే



అశోక్‌నగర్ మర్రిగూడలో దోమలను నివారించేందుకు ఎంటమాలజీ సిబ్బంది దోమల స్ప్రేను పిచికారీ చేశారు. కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎంటమాలజీ సూపర్ వైజర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

– మెరుగు విష్ణు (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

రామలింగేశ్వర స్వామి సన్నిధిలో...



మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి సన్నిధిలో మల్లాపూర్‌కు చెందిన అయ్యప్ప స్వాములు గూడూరు శైలేష్‌రెడ్డి, సీతాల విజయ్, జగదీష్‌రెడ్డి, రవీందర్, వీరేష్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

– గూడూరు శైలేష్‌రెడ్డి (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



మల్లాపూర్ న్యూభవానీనగర్ కాలనీలోని రోడ్డు మధ్యలో మ్యాన్‌హోల్ పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. దీంతో రాత్రి వేళలో అటువైపు వెళ్లేవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. జీహెచ్ఎంసీ అధికారులు మరమ్మతులు చేపట్టి మూతను ఏర్పాటు చేయాలి.

– అనిల్ జైన్ (మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

లూయీ బ్రెయిలీ జయంతి



కమలానగర్‌లోని ఎంవీ భవన్‌లో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లూయీ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. నాయకులు సత్యం, కె.వెంకట్, రంగారెడ్డి, నాగలక్ష్మి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

(ఎస్‌రావునగర్ వాట్సప్ గ్రూప్)

సాయిబాబా ఆలయంలో అన్నదానం



మల్లాపూర్ గ్రీన్‌హిల్స్ కాలనీలో సాయిదత్త మందిరంలో గురువారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్, నెమలి రవి, వీరస్వామియాదవ్, గోవర్ధన్ రెడ్డి, ఎస్.వీరస్వామి, ప్రభాకర్‌రెడ్డి, అనిల్ జైన్, శ్రీనివాస్, పీఆర్.నాగరాజు, శ్రావణ్, అనిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

క్యాలెండర్ ఆవిష్కరణ



ఉప్పల్ పూసల సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పులి శ్రీనివాస్, వెంకటేశం, గుంటుపల్లి శ్రీనివాస్, భిక్షపతి, వీరేశం తదితరులు పాల్గొన్నారు. *(ఉప్పల్ వాట్సప్ గ్రూప్)*

స్వైర విహారం చేస్తున్న పందులు



బ్రహ్మపురి కాలనీలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. స్థానిక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీవాసులు రోగాలబారిన పడే అవకాశం ఉంది. మున్సిపల్ సిబ్బంది స్వైరవిహారం చేస్తున్న పందులను పట్టుకెళ్లాలి.

– భేతాల మల్లేష్ (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

డెంగీని అరికడదాం

ప్రజల ఆరోగ్యానికి దోమలు ప్రధాన శత్రువు, దోమల నియంత్రణ మన అందరి బాధ్యత, దోమలను లార్వా దశలోనే చంపేయాలి. వారానికి ఒక్కరోజు ఫ్రైడేను డ్రైడేగా తప్పక పాటించాలి. ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వకుండా జాగ్రత్త పడాలి. దోమల నియంత్రణలో అందరూ భాగస్వాములు అవుదాం అంటూ పోస్టర్‌ను ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్నారు.

శుభాకాంక్షలు

చర్లపల్లి మహాంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులంతా గురువారం గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందర్‌గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు తూళ్ల వీరేందర్‌గౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాం. వెంకట్‌రెడ్డి, వెంకటస్వామి, నర్సింగరావు, నాదం, నరసింహ, రమేశ్ ఉన్నారు.

– రాంచందర్‌గౌడ్ (చర్లపల్లి డివిజన్ వాట్సప్ గ్రూప్)

కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు



వెంకటాద్రి టౌన్‌షిప్‌లోని గ్రీన్‌ఫీల్డ్స్ స్కూల్ విద్యార్థులు పఠాన్ చెరువులో జరిగిన ఓపెన్ ఆల్ స్టైల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ట్రోఫీని గెలుపొందినట్లు కరాటే మాస్టర్ నంద ప్రసాద్ యాదవ్ వెల్లడించారు. పోటీల్లో హర్షితారెడ్డి గోల్డ్ మెడల్, ట్రోఫీ అందుకోగా.. నవ్యశ్రీ మెడల్, అభిజిత్‌రెడ్డి సిల్వర్ మెడల్, తేజస్విని బ్రాస్ మెడల్ గెలుపొందగా, వారిని పాఠశాల నిర్వాహకులు పీవీఎల్ఎన్‌రెడ్డి గురువారం అభినందించారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

కృతజ్ఞతలు

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీకి చెందిన రఘునాథ్‌రెడ్డిని ఏరియా కమిటీ సభ్యుడిగా నియమించిన కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారిలో టీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్, రఘు, రాజు పెరిక, శ్రీవాణి తదితరులు ఉన్నారు.

– రాజు పెరిక (మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ వాట్సప్ గ్రూప్)

కలెక్టర్ ఎంవీరెడ్డి శుభాకాంక్షలు



మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డిని కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి కలిశారు. డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నాయకులు పజ్జూరి మణిపాల్‌రెడ్డి ఉన్నారు. *(ఎస్‌రావునగర్ వాట్సప్ గ్రూప్)*

శబరిమలకు స్వాములు



చెంగిచర్లకు చెందిన అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు బయలుదేరారు. వారిలో శేఖర్‌గుప్తా, రవి, దుర్గాప్రసాద్, కుమార్, రాజు తదితరులున్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

శుభాకాంక్షలు



మల్లాపూర్‌కు చెందిన కాప్రా సర్కిల్ మున్సిపల్ కార్మిక విభాగం అధ్యక్షుడు జి.కుర్మన్న సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి. వివరాలకు 97053 48172 నంబర్‌లో సంప్రదించండి.